RNI.No. APTEL/2014/57702

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# ఉదయం




Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal

సంపుటి : 12 || సంచిక :22 || గుంటూరు || సోమవారం, మే 26, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 1.00 || పేజీలు : 12

# లపీలో కొత్తగా మరో క్రికెట్ స్టేడియం.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అత్యుత్తమ స్థాయిలో నిలిపేందుకు ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోంది. పారిశ్రామికంగానే కాకుండా పర్యాటకం, క్రీడలు ఇలా అన్ని రంగాల్లోనూ ఏపీని అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతోంది. రాజధాని అమరావతి నిర్మాణంపై ఫోకస్ పెట్టిన ప్రభుత్వం.. సకల సదుపాయాలతో అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేలా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే అమరావతిలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ సిటీ నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కూడా ఇటీవల స్పోర్ట్స్ సిటీ నిర్మాణం గురించి చర్చించారు. 2 వేల ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీ నిర్మిస్తామన్న నారాయణ.. కృష్ణా నదీ తీరంలో స్పోర్ట్స్ సిటీ నిర్మించే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. అలాగే మైలవరం నియోజకవర్గంలోని కృష్ణ లంక భూములను ఆయన ఇటీవల పరిశీలించారు. తాజాగా స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఎక్కడ నిర్మిస్తారనే దానిపై విజయవాడ ఎంపీ, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్ (కేశినేని చిన్ని) కీలక విషయాలు వెల్లడించారు. ఆంధ్రాను క్రీడాంధ్రగా మార్చే లక్ష్యంతో పనిచేస్తున్నామన్న ఆయన.. అమరావతిని దేశ క్రీడా రాజధానిగా మార్చేలా ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. మూలపాడు ఏసీఏ అంతర్జాతీయ క్రికెట్ కాంప్లెక్స్‌లో జర్నలిస్టు క్రికెట్ లీగ్‌ను శుక్రవారం కేశినేని చిన్ని ప్రారంభించారు. ఈ పోటీలు మూడు రోజుల పాటు జరగనున్నాయి. జర్నలిస్టు క్రికెట్ లీగ్ ప్రారంభోత్సవం సందర్భంగా మాట్లాడిన కేశినేని చిన్ని.. ఏపీలోని 175 నియోజకవర్గాల్లో గ్రౌండ్స్ ఉండేలా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. గ్రామీణ యువతలోని క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు గ్రామస్థాయిలో క్రిస్మస్, సంక్రాంతి సెలవుల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తామని కేశినేని చిన్ని తెలిపారు. ఐపీఎల్‌లో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా ఓ జట్టు ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏపీ ప్రభుత్వం నిర్మించాలని భావిస్తున్న స్పోర్ట్స్ సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం మూలపాడులో నెలకొల్పేందుకు చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నట్లు కేశినేని చిన్ని వివరించారు.






# మానవత్వం చాటుకున్న మంత్రి సీతక్క

హైదరాబాద్ : సరస్వతీ పుష్కరాల్లో పాల్గొనేందుకు పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి , మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి సీతక్క, భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని చెన్నపురం గ్రామంలో రోడ్ ప్రమాదం జరగ్గా వెంటనే తన వాహనాన్ని ఆపి తన సిబ్బందిని అప్రమత్తమం చేసి అంబులెన్స్ లో బాధితులను ఆస్పత్రికి పంపించారు. ఆటో, బైక్ డికొన్న ఘటనలో పలువురు గాయాల పాలు కాగ, చిన్నారులు షాక్ కు గురయ్యారు. వారిని ఓదార్చడంతో పాటు, ధైర్యం చెప్పి ఆసుపత్రికి తరలించారు మంత్రి సీతక్క. దీంతో మంత్రి సీతక్క మానవ సేవయే మాధవ సేవ అన్న నానుడిని ఆచరించి చూపారనీ అక్కడి ప్రజలు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

# హైదరాబాద్లో ఘనంగా కోటి బీసీ కార్యకర్తల సభ్యత్వ నమోదు కార్యక్రమం..

- బీసీలు సంఘటితమైతే సాధించలేనిది ఏమీ లేదు
- బీసీల హక్కులు , అవకాశాలు హరిస్తే సహించేది లేదు
- పార్టీలు, సంఘాలు వేరైనా రాజ్యాధికారం కోసం బీసీలంతా ఒక్కతాటిపైనే..
- బీసీల సంఘటిత శక్తితో రాష్ట్రంలో సమానత్వాన్ని సాధిస్తాం..
- దాసు సురేశ్ ,వ్యవస్థాపక అధ్యక్షులు
- బీసీ రాజ్యాధికార సమితి





హైదరాబాద్ : తెలంగాణాలో బీసీల సమైక్యతను, సంఘటిత శక్తిని పెంపొందించే దిశగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ప్రతిష్టాత్మకంగా బీసీల కోటి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి , విశ్రాంత ఐఏఎస్ చిరంజీవులు, మాజీ బీసీ కమీషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ ల చేతుల మీదుగాబీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ లాంఛనంగా ప్రారంభించారు..

కార్యక్రమ ప్రాధాన్యతను వివరిస్తూ దాసు సురేశ్ ప్రారంభోపన్యాసం గావించారు.. తెలంగాణాలో బీసీల సమైక్యతను, సంఘటిత శక్తిని పెంపొందించే దిశగా ప్రతిష్టాత్మకంగా "బీసీల కోటి సభ్యత్వ నమోదు" కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించామన్నారు..బీసీ రాజ్యాధికార సాధన కోసం మొదటి విడతగా పది లక్షల మంది కార్యకర్తల సభ్యత్వ నమోదును జూన్ నెల చివరి వరకు పూర్తి చేస్తామన్నారు. గ్రామ,వార్డు,మండల,బస్తీ పట్టణ ,నియోజకవర్గ, జిల్లాలా వారీగా సభ్యత్వాల నమోదు కొనసాగుతున్నదనీ తదనంతరం ఎన్నికలు జరిగే గ్రామ పంచాయితీలు , మండేలాలు , నియోజకవర్గాల వారీగా వటిష్ట కమిటీల నిర్మాణం చేపట్టనున్నామని తెలియాచేసారు. 15 సంవత్సరాలు పైబడిన ప్రతీ బీసీ బిడ్డకు సభ్యత్వ నమోదు అందుబాటులో ఉండనున్నదనీ, ఆన్లైన్లో కూడా సభ్యత్వ నమోదు ఫ్రీ గా చేసుకునే వెసులుబాటు కల్పించామని దాసు సురేశ్ పేర్కొన్నారు..క్రియాశీలక నాయకులకు ఇన్సూరెన్స్ సదుపాయాన్ని కల్పించనున్నామనీ.. బీసీలకు నాయకత్వం చేపట్టాలనే ఆసక్తి కలిగిన యువ నాయకులకు,మహిళలకు అన్ని కమిటీలలో అధిక ప్రాధాన్యత కల్పించామన్నారు..కోటి సభ్యత్వాల నమోదు కార్యక్రమానికి బీసీ నాయకులు , ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన మాజీ స్పీకర్, శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో బీసీలు ఎక్కువ మొత్తంలో ప్రజాప్రతినిధులు కావడానికి ఈ సభ్యత్వ కార్యక్రమము చాలా ఉపయోగపడుతుందని అన్నారు. బీసీ ఇంటెలెక్టువల్ ఫోరమ్ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు మాట్లాడుతూ ఒకప్పటిలా కాకుండా నేడు బీసీలు చాలా చైతన్యవంతంగా ముందుకు వెళ్తున్నారని తెలియజేశారు. క్షేత్రస్థాయిలో బీసీ నాయకులు కోటి బీసీ నాయకుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన విజయవంతం చేయడానికి ప్రతి బీసీ బిడ్డ కార్యోన్ముఖులుగా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు..మాజీ బీసీ కమీషన్ చైర్మన్ వకుళభరణం కృష్ణమోహన్ మాట్లాడుతూ ప్రతి బీసీ బిడ్డ నేను బీసీ రాజ్యాధికార సమితిలో ఒక సభ్యత్వం పొందిన వ్యక్తినని సగర్వంగా చెప్పుకునే విధంగా కోటి బీసీల సభ్యత్వాలను నిర్ణీత కాలంలో పూర్తిచేసి బీసీ నాయకులకు శిక్షణా తరగతులను ఏర్పాటు చేయాలన్నారు.బీజేపీ బీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ బీసీ రాజ్యాధికారం మరియు కోటి బీసీ సభ్యత్వ కార్యక్రమాలను ప్రారంభించడం నూతన అధ్యాయానికి నాంది అని తెలిపారు..దాసు సురేశ్ బృందం చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎం బి సీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, జాతీయ బీసీ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ,ఎర్ర సత్యనారాయణ , నందగోపాల్ , అడ్వకేట్లు శ్రీనివాస్ యాదవ్ , వంశీ కృష్ణ , రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకురాలు అరుణశ్రీ ,ప్రోగ్రామ్ కన్వీనర్ వైద్య రాజగోపాల్ , స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గండి వీరేందర్ గౌడ్, వంగ రవి, చిలువేరు రవీందర్, జిహెచ్ఎంసి మహిళా నాయకురాలు బండారు పద్మావతి, బొమ్మ నరేందర్, మంద వెంకటస్వామి,భాగ్యలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు

# రోహిణి కార్తెలో భారీ వర్షాలుం!

## ముందుగానే ఆరంభమైన వర్షాకాలం..!

## వ్యవసాయానికి సన్నద్ధమవుతున్న రైతులు



హైదరాబాద్: ప్రస్తుతం రాష్ట్రంలో పరిస్థితులు చూస్తుంటే ఈ ఏడాది రోహిణి కార్తెలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. రోహిణి కార్తె లో రోళ్లు పగులుతాయని నానుడి ఉంది. తీవ్రమైన ఎండలకు మారు పేరుగా రోహిణి కార్తెను భావిస్తారు. ప్రతి సంవత్సరం 15 రోజులు పాటు రోహిణి కార్తెలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తాడు. ఈ ఏడాది రోహిణి కార్తె మే 25వ తేదీతో ప్రారంభమై జూన్ 8వ తేదీతో ముగియనుంది. ఎనిమిది రోజుల ముందుగానే నైరుతి రుతుపవనాలు కేరళను తాకడంతో మరో రెండు, మూడు రోజుల్లో రాష్ట్రానికి విస్తరిస్తాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో రోహిణి కార్తె ఎండలు లేనట్లేనని నిపుణులు భావిస్తున్నారు. ఈ ఏడాది వేసవికాలం తన సంప్రదాయాన్ని వదిలేసినట్టు కనిపిస్తుంది. వేసవి కాలంలో అడపాదడపా వర్షాలు కురవడం, రోహిణి కార్తెలో ఎండ వేడికి బదులు చల్లటి వాతావరణమే ఇందుకు నిదర్శనంగా ఉంది. కేరళను(ఈ నెల 24వ తేదీ) ఇప్పటికే నైరుతి రుతుపవనాలు తాకాయని వాతావరణ కేంద్రం ప్రకటించింది. వీటి ప్రభావంతో వేడి తగ్గిపోయి వర్షాలు కురవడంతో రైతులు వ్యవసాయ పనులకు శ్రీకారం చుడుతున్నారు. ఇటువంటి అకాల వర్షాల కారణంగా భూసారంలో తేడా వచ్చే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు గమనిస్తే సాధారణం కంటే ముందుగా వర్షాకాలం ప్రారంభమైంది. ఈ పరిస్థితుల్లో ముందుగా వర్షాలు పడి సరైన సమయంలో వర్షాలు పడకపోతే పరిస్థితి ఏ విధంగా ఉంటుందోనని రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. ఖరీఫ్ పంటను సాగు చేసేవారు వాతావరణంలో మార్పులు ఎలా ఉన్నా వారి జాగ్రత్తల్లో వారు ఉండటం మంచిదని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు. మరి రోహిణి కార్తెలో వర్షాలు రైతులకు ఎంత వరకు మేలు చేస్తుందో వేచి చూడాలి.

# సంగారెడ్డి మహిళలు 'స్కై వారియర్స్'


- ♦ డ్రోన్ల సాయంతో వ్యవసాయం అద్భుతం
- ♦ దేశంలోనే నారీ శక్తికి ఉదాహరణగా నిలిచారు
- ♦ మన్ కీ బాత్‌లో ప్రధాని మోడీ ప్రశంసలు



హైదరాబాద్: గ్రామీణ భారతంలో అద్భుతమైన మహిళా సాధికారతకు తెలంగాణలోని సంగారెడ్డి మహిళలు ఉదాహరణగా నిలిచారని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రశంసించారు. దేశంలో నారీ శక్తికి ఉదాహరణగా తెలంగాణ మహిళలు నిలిచారని కొనియాడారు. ఇప్పుడు గ్రామీణ మహిళలు డ్రోన్ దీదీలుగా మారి డ్రోన్ ఎగురవేస్తున్నారని, వ్యవసాయంలో కొత్త విప్లవాన్ని తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి నెల చివరి ఆదివారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జాతిని ఉద్దేశించి మాట్లాడే మన్ కీ బాత్ కార్యక్రమంలో తెలంగాణ మహిళా శక్తిని ప్రశంసలతో ముంచెత్తారు. ఒకప్పుడు వ్యవసాయ పనులకు ఇతరులపై ఆధార పడిన మహిళలు ఇప్పుడు సొంతంగా డ్రోన్ల ద్వారా సాగు చేస్తూ 'స్కై వారియర్స్'గా మారారని ప్రధాని మోడీ అభినందనలతో ముంచెత్తారు. సంగారెడ్డిలోని మహిళలు 50 ఎకరాలకు పైగా సాగు చేస్తున్న పంట పొలాల్లో పురుగు మందులను పిచికారి చేయడానికి డ్రోన్లను ఉపయోగించే స్థాయికి ఎదిగారని పేర్కొన్నారు. ఇలా డ్రోన్ల సహాయంతో ఉదయం మూడు గంటలు, సాయంత్రం రెండు గంటలు వ్యవసాయ పనులు చేపట్టడం వల్ల రైతులు తీవ్రమైన ఎండ, విషపూరిత రసాయనాల బారిన పడే ప్రమాదం తగ్గడంతో పాటు పని సమర్థత పెరుగుతుందని ప్రధాని పేర్కొన్నారు. తెలంగాణ మహిళలను చూసి గర్విస్తున్నానని ప్రధాని తెలిపారు. ఇప్పుడు ఈ మహిళలు 'డ్రోన్ ఆపరేటర్లు'గా కాదు, 'స్కై వారియర్స్'గా గుర్తింపు పొందారని ప్రధాని అన్నారు. సాంకేతికత, సంకల్పం కలిసి నడిచినప్పుడు మార్పు వస్తుందని మహిళలు నిరూపిస్తున్నారని తెలిపారు. కాగా, ఈ మార్పు నూతన సాంకేతికత, ఆవిష్కరణల ద్వారా నారీ శక్తిని శక్తివంతం చేయడంలో మోడీ ప్రభుత్వం చూపిస్తున్న అంకితభావానికి నిదర్శనంగా నిలిచిందని ప్రధాని మాట్లాడిన వీడియోను కిషన్‌రెడ్డి సోషల్ మీడియాలో విడుదల చేశారు. పాక్ మరోసారి దాడికి యత్నిస్తే వందరెట్ల ప్రతిదాడి తప్పదుభారత్‌పై పాక్ మరోసారి దాడికి ప్రయత్నిస్తే వందరెట్ల ప్రతిదాడి తప్పదని పాకిస్తాన్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి భారత్ సత్తా ఏంటో చూపించారని తెలిపారు. తాము తాముగా ఎవరి జోలికి వెళ్లబోము, తమ జోలికి వస్తే మాత్రం ఇక నుంచి పరిణామాలు తీవ్రంగా ఉంటాయని తెలిపారు. ప్రధానమంత్రి 122వ ఎపిసోడ్ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని ఆయన సనత్‌నగర్‌లో కిషన్‌రెడ్డి ప్రజలతో కలిసి ఆదివారం వీక్షించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ సిందూరం గన్ పౌడర్‌గా మారితే పర్యవసానం ఎలా ఉంటుందో ప్రపంచంతో సహా శత్రువులకు అర్థమయిందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారని తెలిపారు. తన రక్తనాళాల్లో ప్రవహిస్తున్నది రుధిరం కాదు, సిందూరమని' భావోద్వేగంగా ప్రధాని తెలిపారని అన్నారు. పాకిస్తాన్‌ను మోకాళ్లపై నిలబెట్టారంటూ భద్రతా దళాలపై ప్రశంసలు కురిపించారు. ఇకపై పాక్ పాల్పడే ప్రతి ఉగ్రదాడికి ఆ దేశానికి భారీ మూల్యం తప్పదని హెచ్చరించారు. పహల్గాం ముష్కరదాడికి ప్రతిగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ద్వారా 22 నిమిషాల్లో తొమ్మిది భారీ ఉగ్రస్థావరాలను నేలమట్టం చేశామని వెల్లడించారు. ఆ చర్య ద్వారా మన మహిళల సిందూరాన్ని చెరిపేసిన వాళ్లను మట్టిలో కలిపేసినట్లు చెప్పారు. మోడీ చెప్పిన విధంగా స్వచ్ఛత, యోగా, డయాబెటీస్ లాంటి విషయాలను ఆచరణలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ మన్ కీ బాత్ ప్రజలను జాగృతం చేస్తుందని ఐక్యంగా నిలబెడుతుందని, ఆరోగ్యవంతమైన సమాజాన్ని రూపొందిస్తుందని కిషన్‌రెడ్డి చెప్పారు. ఇందులోని ప్రధాని చేసిన సూచనలు, సలహాలు ప్రతీ ఒక్కరూ తప్పకుండా ఆచరించాలని కోరారు.

# జర్నలిస్ట్ మునీర్ మృతి కలిచివేసింది

## సామాజిక స్పృహ కలిగిన వ్యక్తి మునీర్



హైదరాబాద్ : సింగరేణి జే.ఏ.సీ. చైర్మన్ గా క్రియాశీలక పాత్ర పోషించిన మునీర్ మాజీ ఎం.పీ. బోయినపల్లి వినోద్ కుమార్ సామాజిక స్పృహ కలిగిన వ్యక్తి, తెలంగాణ ఉద్యమ కాలంలో సింగరేణి జే.ఏ.సీ. చైర్మన్ గా క్రియాశీలక పాత్ర పోషించిన జర్నలిస్ట్ మునీర్ మృతి కలిచి వేసిందని బీ.ఆర్.ఎస్ నాయకులు, మాజీ ఎం.పీ. బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. విద్యార్థి దశ నుంచి మునీర్ తనకు పరిచయం ఉందని అన్నారు. మునీర్ మృతి బాధాకరం అని, ఆయన మృతి సమాజానికి తీరని లోటు అని వినోద్ కుమార్ పేర్కొన్నారు. మునీర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు.

# సంపాదకీయం

## అమెరికా ప్రతిష్ఠకే తీరని నష్టం

ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్శిటీలో విద్యార్థుల ప్రవేశాన్ని ట్రంప్ ప్రభుత్వం నిషేధించడం అక్కడ ప్రస్తుతం చదువుతున్న వేలాది మంది విదేశీ విద్యార్థుల భవిష్యత్తు గందరగోళంలో పడింది. హార్వర్డ్ విశ్వవిద్యాలయం కేంబ్రిడ్జ్, మసాచుసెట్స్ నగరాల్లో ఉన్న క్యాంపస్‌ల్లో 6800 మంది విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తోంది. దాదాపు 100కు పైగా దేశాల నుంచి విద్యార్థులు ఇక్కడ ఏటా ప్రవేశం పొందుతున్నారు. ప్రస్తుతం హార్వర్డ్ యూనివర్శిటీలో (%ఝుతీఝుతీస ఖఅఅజవతీ-ంణ్ఎ%) ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన మొత్తం 10,158 మంది విదేశీ విద్యార్థులు చదువుతున్నారు. 202425 విద్యా సంవత్సరంలో ఈ విశ్వవిద్యాలయం పరిధిలోని అన్ని విద్యాసంస్థల్లో కలిపి 788 మంది భారతీయ విద్యార్థులు నమోదయ్యారు. ప్రస్తుతం ఇక్కడ చదువుతున్న విద్యార్థులు ఈ విద్యాసంవత్సరం తరువాత ఇతర విశ్వవిద్యాలయాలకు బదిలీ కావలసిన గందరగోళ పరిస్థితి ఏర్పడింది.లేకుంటే వారు చట్టబద్ధతను కోల్పోయే ప్రమాదం తప్పదు. అయితే తాము విధించిన ఆరు షరతులకు యూనివర్శిటీ అంగీకరిస్తే విదేశీ విద్యార్థుల ప్రవేశాన్ని యథాతథంగా కొనసాగించవచ్చని ట్రంప్ సర్కారు మెలిక పెట్టింది. ట్రంప్ ఆదేశాలను సవాలు చేస్తూ హార్వర్డ్ యూనివర్శిటీ ఫెడరల్ కోర్టులో దావా వేసింది. ఈ పిటిషన్‌ను విచారించిన బోస్టన్‌లోని యుఎస్ డిస్ట్రిక్ట్ కోర్టు జడ్జి అల్లిసన్ బుర్రోగ్స్ శుక్రవారం ట్రంప్ యంత్రాంగం జారీ చేసిన నిషేధాజ్ఞలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఏదెలాగైనా హార్వర్డ్ యూనివర్శిటీలో విదేశీ విద్యార్థుల ప్రవేశానికి ఇక వీలు లేనట్టే. ప్రస్తుతం అక్కడ చదువుతున్న విదేశీ విద్యార్థులు వేరే యూనివర్శిటీకి బదిలీ కావాలి. లేకుంటే వారిని అక్రమ ప్రవాసులుగా పరిగిణించాల్సి వస్తుందని అమెరికా అంతర్గత భద్రతా విభాగం హెచ్చరిస్తోంది. ట్రంప్ సర్కారు ఉత్తర్వుల ప్రకారం స్టూడెంట్ అండ్ ఎక్సేంజ్ విజిటర్ ప్రోగ్రామ్ (ఎస్ఇవిపి) సర్టిఫికేషన్ రద్దు చేయడంతో ఎఫ్1 లేదా జే1 వీసా కింద విదేశీ విద్యార్థులకు ఈ యూనివర్శిటీలో ప్రవేశార్హత ఉండదు. ట్రంప్ సర్కారు తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. 140 పైచిలుకు దేశాలనుంచి వచ్చే విద్యార్థులు, మేధావులకు, బోధకులకు ఆతిథ్యమిచ్చే సామర్థం హార్వర్డ్ యూనివర్శిటీకి ఉందని, దీన్ని సజావుగా కొనసాగించడానికి తాము కట్టుబడి ఉన్నామని హార్వర్డ్ ప్రతినిధ జాసన్‌న్యూటన్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ విదేశీ ప్రతిభావంతులు యూనివర్శిటీని, దేశాన్ని సుసంపన్నం చేస్తున్నారని ఉదహరించారు. భారత విద్యార్థుల వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఏటా ఏకంగా 900 కోట్ల డాలర్ల మేరకు ఆదాయం సమకూరుతోందని మాజీ అధ్యక్షుడు జో బైడెన్ విద్యా సలహాదారు అజయ్ భుటోరియా గుర్తు చేశారు. ఇన్నోవేషన్, టెక్నాలజీ, వైద్య తదితర రంగాల్లో అమెరికా అగ్రస్థానంలో ఉండటం వెనుక భారత విద్యార్థుల కృషి ఎనలేనిదన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు రెడ్‌కార్పెట్ పరిచేందుకు బ్రిటన్, కెనడా దేశాలు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో హాంగ్‌కాంగ్‌లోని ఒక విశ్వవిద్యాలయం.. హార్వర్డ్‌లో తదుపరి విద్యాసంవత్సరం కొనసాగించలేని విద్యార్థుల కోసం హాంగ్‌కాంగ్ యూనివర్శిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సహాయం చేస్తామని తెలియజేసింది. హార్వర్డ్ వర్శిటీ విదేశీ విద్యార్థులపై ట్రంప్ ప్రభుత్వం నిషేధం ప్రకటించడంపై చైనా తీవ్రంగా విమర్శలు చేసిన వెంటనే హాంకాంగ్ యూనివర్శిటీ ఈ అవకాశాన్ని ప్రకటించడం గమనార్హం. ప్రస్తుతం హార్వర్డ్‌లోని మొత్తం విదేశీ విద్యార్థుల్లో 1000 కంటే ఎక్కువ సంఖ్యలో చైనా విద్యార్థులు చదువుతున్నారు. హార్వర్డ్ క్యాంపస్‌లో గత సంవత్సరం చైనీస్ పారామిలిటరీ గ్రూప్ సభ్యులకు శిక్షణ ఇచ్చారని అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఆరోపించడంఈ సందర్భంగా ప్రస్తావించవలసి ఉంది. అలాగే అమెరికా వ్యతిరేక, ఉగ్రవాద సమర్థకులు యూదు విద్యార్థులను వేధించడం, దాడి చేయడానికి హార్వర్డ్ క్యాంపస్‌లో అనుమతించడం జరిగాయని అమెరికా ప్రభుత్వం ఆరోపించింది. మొత్తం మీద అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రాచీన ప్రఖ్యాత విద్యాసంస్థ హార్వర్డ్‌ను చిక్కుల్లో పెడుతున్నారు. యూనివర్శిటీకి మంజూరయ్యే కొన్ని మిలియన్ల డాలర్ల నిధులను గ్రాంట్లను స్తంభింప చేశారు. ప్రపంచం మొత్తం మీద అత్యంత ప్రతిభావంతులను హార్వర్డ్ యూనివర్శిటీ ఆకర్షిస్తోంది. వారు నచ్చి ఎంచుకున్న ఆయా రంగాల్లో ఆరితేరేలా శిక్షణ కల్పిస్తోంది. ఉదార వాదానికి, విజ్ఞాన సృష్టికి, ప్రపంచీకరణను ముందుకు తీసుకు వెళ్లడానికి దోహదం చేస్తోంది. కానీ ఈ యూనివర్శిటీలో మైనారిటీలకు, ముఖ్యంగా ఆఫ్రికన్ అమెరికన్లకు ప్రవేశం లేకుండా నిరోధించే పోకడలు కనిపిస్తున్నాయి. హార్వర్డ్ యూనివర్శిటీ విదేశీ విద్యార్థుల విరాళాలు, ఫీజుల పైనే ఎక్కువగా ఆధారపడుతోందని, వారికి విశేషాధికారాల వీసాలను కల్పిస్తోందని ట్రంప్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. ట్రంప్ ఉత్తర్వులకు కోర్టులు తాత్కాలికంగా బ్రేకు వేసినప్పటికీ, ఇప్పుడు జరిగిన నష్టం కేవలం హార్వర్డ్ వర్శిటీకే కాదు, అమెరికా ఉన్నత విద్యాసంస్థల ప్రతిష్టకు, ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు తీరని నష్టం ఏర్పడింది.

# భవిష్యత్తు అంతరిక్ష యాత్రలకు దీపస్తంభం

## అపోలో 10 ప్రయోగం

1969 మే 26 కేవలం ఒక తేదీ కాదు, అది మానవ చరిత్రలో ఒక సువర్ణ క్షణం. మానవ చరిత్రకు కొత్త ఊపిరి పోసిన అపోలో 10 వ్యోమనౌక, ఆకాశాన్ని దాటి చంద్రుని సన్నివేశానికి చేరి, భూమిని తిరిగి చేరిన గొప్ప సన్నివేశం. అది కేవలం ఒక అంతరిక్ష యాత్ర కాదు అది ఒక కల, ఒక ఆశ, ఒక సాహసగాథ. మే 18న అమెరికా ఫ్లోరిడాలోని కెనడీ స్పేస్ సెంటర్ నుంచి ఆకాశాన్ని చీల్చుకుంటూ సాటర్న్ %ఎ% రాకెట్ ప్రయాణం మొదలు పెట్టింది. ఆ రాకెట్‌లోని కమాండ్ మాడ్యూల్‌కి "చార్లి బ్రౌన్" అని, లూనార్ మాడ్యూల్‌కి "స్నూపీ" అని పేర్లు పెట్టారు ఇవి చిలిపి శబ్దాల వెనుక ఒక అపారమైన సాంకేతిక విజ్ఞానం దాగుంది.

థామస్ స్టాఫర్డ్, జాన్ యంగ్, యూజీన్ సెర్నన్ అనే ముగ్గురు వ్యోమగాములు ఆకాశంలో కొత్త చరిత్ర రాసేందుకు బయలుదేరారు. చంద్రుని చుట్టూ వలయమై తిరిగే కక్ష్యలోకి చేరాక, స్నూపీ కమాండ్ మాడ్యూల్ నుండి విడిపోయి చంద్రుని ఉపరితలానికి కేవలం 15.6 కిలోమీటర్ల దూరంలోకి దిగి వచ్చింది. ఆ దృశ్యం తెల్లటి ధూళితో ముదురిన చంద్ర ఉపరితలం కింద వింతల సౌందర్యం, ఆపై నీలాకాశపు కిరణాల మధ్య తిరుగుతున్న



స్నూపీ అది కేవలం ఒక సాంకేతిక ప్రక్రియ కాదు, అది మానవ స్వప్నాలకు దారిచెప్పిన క్షణం.స్నూపీ ద్వారా చంద్రుని భూభాగాలను పరిశీలించడం, భవిష్యత్తులో మనిషి అడుగును నిలిపే స్థలాన్ని అంచనా వేయడం మాత్రమే కాక, అంతరిక్షంలో మనిషి ఆత్మ విశ్వాసానికి ప్రతీకగా నిలిచింది. జాన్ యంగ్ చార్లి బ్రౌన్‌లో ఉండి ఈ ప్రయాణాన్ని పర్యవేక్షిస్తూ సాంకేతిక క్రమాన్ని పటిష్ఠంగా నిర్వహించాడు. ఆత్మనిర్వహణలో, సాంకేతిక నియంత్రణలో ఈ మిషన్ ఒక అద్భుత ఘట్టం.అపోలో 10 తన యాత్రను విజయ వంతంగా ముగించుకొని మే 26, 1969న భూమి మీద పసిఫిక్ మహా సముద్రంలో సురక్షితంగా ల్యాండింగ్ చేసింది. వ్యోమగాములు భూమికి తిరిగి వచ్చారు ఆకాశాన్ని తాకి మళ్లీ మన ధరణిపై అడుగు పెట్టారు. అపోలో 10 ద్వారా చంద్రుని తలుపులు తెరచ బడ్డాయిబీ ఆ తరువాతి అపోలో 11 మిషన్‌లో నీల ఆర్మ్‌స్ట్రాంగ్, బజ్ ఆల్డ్రిన్ చంద్రునిపై అడుగు పెట్టడానికి దారి వేసింది. ఇది కేవలం సాంకేతిక ప్రయోగం మాత్రమే కాదు అది మానవ కర్తవ్యానికి, ఊహలకు, సాహసానికి నిలిచిన జ్ఞాపకం.అపోలో 10 మిషన్ అంతరిక్ష చరిత్రలో ఒక గొప్ప కవిత, ఒక స్ఫూర్తిదాయక గాథ. అది మనిషి ఆత్మ విశ్వాసానికి ప్రతిబింబం. 1969 మే 26 కేవలం ఒక తేదీ కాదు, అది మానవ చరిత్రలో ఒక సువర్ణ క్షణం. ఆకాశాన్ని దాటి చంద్రుని చేరువలో ఒక అడుగు వేసిన ఈ మిషన్, భవిష్యత్తు అంతరిక్ష యాత్రలకు దీపస్తంభంలా నిలిచింది.

# తెలుగు కవిత్వంలో నిశ్శబ్ద స్వరం..



తెలుగు సాహిత్యంలో నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించిన కవి ఇస్మాయిల్. ఆయనది ఒక అద్భుతమైన వ్యక్తిత్వం. మహ్మద్ ఇస్మాయిల్ పూర్తి పేరుతో 1928 మే 26న నెల్లూరు జిల్లా కావలిలో జన్మించిన ఆయన, 2003 నవంబర్ 25న అనంతమైన నిశ్శబ్దంలోకి లీనమయ్యారు. కాకినాడ పి.ఆర్. కళాశాలలో తత్వశాస్త్రం లెక్చరర్‌గా, ఆ తర్వాత ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహించి 1988లో పదవీ విరమణ చేశారు. ప్రభుత్వ అధికార భాషా సంఘంలో సభ్యునిగా కూడా కొంతకాలం పనిచేశారు.ఇస్మాయిల్ వందలాది కవితా సంపుటాలను రాయలేదు గాని, తన రచనలతో తెలుగు సాహిత్యంలో చెరగని ముద్ర వేసారు. ఆయన కవిత్వం పదాల కోసం పదాలు పెట్టడం కాదుబీ జీవితం, ప్రకృతి, మానవత్వం పట్ల లోతైన తాత్విక చింతన, సానుకూల దృక్పథం ప్రతిబింబించే విధంగా ఉంటుంది. సాధారణ విషయాలను, చిన్న చిన్న దృశ్యాలను, దైనందిన జీవితంలోని అనుభవాలను అద్భుతమైన పద చిత్రాలుగా మలిచే శక్తి ఇస్మాయిల్ కు మాత్రమే చెల్లింది.ఆయన కవిత్వంలో ప్రత్యేకత ఏమిటంటే, అది నిశ్శబ్దంలోనూ విన్న వేదన, ఆనందం, కరుణ, సౌందర్యం. కవిత్వంలో వాదాలు, సుదీర్ఘ వాక్యాలు, క్లిష్టమైన పదజాలం ఉండవు. కేవలం ఒక చిన్న అనుభూతిని సున్నితమైన పద చిత్రాలుగా రేఖీకరించడం ద్వారా పాఠకుని మనసుకు అందిస్తారు. ఆయన కవితలు చదివిన పాఠకుడు ఒక్కసారిగా ఆ దృశ్యాన్ని తన కళ్లతో చూసినట్లు అనుభూతి చెందుతాడు. ఇస్మాయిల్ జపాన్ హైకూ కవిత్వాన్ని తెలుగు పాఠకులకు పరిచయం చేసిన వారిలో ప్రధానులు. ఈ పరిచయం ఆయన కవితల్లో చిన్నచిన్న చిత్రాలను సృష్టించ గలిగే సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసింది.ఇస్మాయిల్ కవిత్వం ఒక విప్లవం.

కానీ అది శబ్దాల విప్లవం కాదు. లోపల నిశ్శబ్దంగా కొనసాగే ఒక అనుభూతి విప్లవం. ఆయన కవితల్లో పదాలు కంటే వాటి వెనుక ఉన్న భావం, చింతన, ప్రకృతి, జీవితం పట్ల తాత్విక దృక్పథం ముఖ్యమైనవి. ఆయన "చెట్టు నా ఆదర్శం" అంటూ ప్రకృతి పట్ల తనకున్న ప్రేమను వ్యక్తం చేశారు. "పిల్లలంత ఆనందంగా ఎందుకుంటారంటే వాళ్లు నిజమైన కవులు కాబట్టి. మనందరం పుట్టడం కవులుగానే పుడతాం" అన్న ఆయన మాటలు కవిత్వం పట్ల ఆయన వైఖరిని అద్భుతంగా వ్యక్తం చేస్తాయి. ఇస్మాయిల్ ముఖ్య రచనలు... మృత్యువృక్షం, చెట్టు నా ఆదర్శం, రాత్రి వచ్చిన రహస్య వాన, కప్పల నిశ్శబ్దం, చిలుకలు వాలిన చెట్టు, పల్లెలో మా పాత ఇల్లు. ఆయన విమర్శా వ్యాసాలు కవిత్వంలో నిశ్శబ్దం, కరుణ ముఖ్యం ప్రత్యేక గుర్తింపును పొందాయి. మృత్యు వృక్షంకు ఫ్రీవర్స్ ఫ్రంట్ అవార్డు, కవిత్వంలో నిశ్శబ్దంకు తెలుగు విశ్వవిద్యాలయం అవార్డు లభించాయి.

కళాసాగర్ వారు ఆయనకు జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించారు. ఆయన పేరు మీద "ఇస్మాయిల్ అవార్డు" ప్రదానం చేస్తూ తెలుగు కవిత్వంలోని అతిపెద్ద రత్నానికి గౌరవం చేకూరుస్తున్నారు.

ఇస్మాయిల్ పదవులు, సన్మానాలకు దూరంగా ఉండేవారు. సాహిత్యాన్ని సామాజిక చైతన్యానికి పునాది చేయాలన్న ఆలోచనతో, ప్రకృతి, మానవ సంబంధాలను లోతుగా దర్శించిన తాత్విక కవి. ఆయన కవిత్వం కేవలం పదాల కూర్పు కాదు, అది జీవితాన్ని, మనుషుల అనుభూతులను, ప్రకృతిని ఒక కొత్త కోణంలో చూపించే అంతరాత్మ ఆవిష్కరణ. ఆయన నిశ్శబ్ద స్వరం తెలుగు సాహిత్యంలో ఒక ఎప్పటికీ నిలిచిపోయే ప్రభావాన్ని సృష్టించింది.

# శివ పూజకు ఉద్దిష్టమైన దినం

## సోమావతి అమావాస్య


సోమవారం నాడు అమావాస్య కలిసి వచ్చే దినాన్ని సోమవతి అమావాస్య అంటారు. ఈ అమావాస్యను మౌని అమావాస్య, శని అమావాస్య అని కూడా పిలుస్తారు. రావిచెట్టులో ఎల్లప్పుడు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు కొలువుదీరి ఉంటారు. శివుడికి సోమవారం ప్రీతి, సోమవతి అమావాస్య శివ పూజకు ఉద్దిష్టమైన దినం. సోముడు అంటే చంద్రుడు అన్న అర్థం ఉంది. చంద్రుని ధరిస్తాడు కనుక శివుని సోమేశ్వరుడు అని పిలుస్తారు. ఈ రోజున రావిచెట్టుకు శక్తి కొలది పూజించాలి. అమావాస్య అంటే కారు చీకటి మరుసటి రోజునుండి శుక్లపక్షం ప్రారంభం అంటే మన ప్రయాణం పౌర్ణమి అంటే వెలుగు వైపు ప్రయాణం చేస్తుంది. అందుకే అమావాస్య రోజు దైవభక్తితో సత్కార్యాలు చేస్తూ భగవత్ ఉపాసకులు కావాలని సూచిస్తుంది. దీనికి సంబంధించి పలు కథలు ప్రచారంలో ఉన్నాయి. వాటిల్లో ప్రధానంగా దక్షయజ్ఞం కథ. తన అల్లుడైన శివుని అవమానించేందుకే దక్షుడు ఈ యజ్ఞాన్ని తలపెట్టాడు. అక్కడ తనకి చోటు లేదని శివుడు వారిస్తున్నా వినకుండా శివుని భార్య సతీదేవి ఆ యజ్ఞానికి వెళ్లిం ది. సతీదేవి తన కుమార్తె అన్న ఆలోచన కూడా లేకుండా దక్షుడు ఆమెని కూడా అవమానించాడు. ఆ అవమానాన్ని తట్టుకోలేని సతీదేవి తనని తాను దహించి వేసుకుంది.సతీదేవి మరణం గురించి విన్న శివుడు ఆగ్రహోదగ్రుడయ్యాడు. తన వెంట్రుకతో వీరభద్రుని సృష్టించాడు. ప్రమథగణాలతో పాటుగా ఆ వీరభద్రుడు దక్షుని మీదకు దాడిచేశాడు. అక్కడ యజ్ఞానికి వచ్చిన వారందరినీ చావచితక బాదాడు. శివగణాల చేతిలో చావుదెబ్బలు తిన్నవారిలో చంద్రుడు కూడా ఉన్నాడు. చంద్రుడు సాక్షాత్తు శివునికి తోడల్లుడు. అయినా శివుని అవమానించే కార్యక్రమంలో పాల్గొన్నందుకు తగినశాస్తిని అనుభవించాడు. నిలువెల్లా గాయాలతో నిండిన చంద్రుడు వాటి బాధలకు తాళలేకపోయాడు. తనకు ఉపశమనం కలిగించమంటూ వెళ్లి ఆ పరమేశ్వరుని వేడుకున్నాడు. చంద్రుని బాధను చూసిన భోళాశంకరుని మనసు కరిగిపోయింది. రాబోయే సోమవారంనాడు అమావాస్య తిథి కూడా ఉన్నదనీ ఆ రోజున కనుక తనకు అభిషేకం చేస్తే చంద్రుని ఆరోగ్యవంతుడవుతాడని అభయమిచ్చాడు. శివుని సూచన మేరకు చంద్రుడు సోమవారం, అమావాస్య కలిసిన రోజున శివునికి అభిషేకం చేసి తన బాధల నుంచి విముక్తు డయ్యాడు. అప్పటి నుంచి సోమవారం నాడు వచ్చే అమావాస్యను 'సోమవతి అమావాస్య' పేరుతో పిలవడం జరుగుతోంది. సోమవతి అమావాస్యసోమవారం మరియు అమావాస్య కల్సివచ్చిన రోజున ఆడవారు సౌభాగ్యం కోసం ఈ వ్రతం చేస్తారు. సర్పదోషం ఉన్నవారు, జాతకంలో ఉన్న గ్రహ దోషాలు తొలగి పోవడానికి, అమావాస్య రోజున పెళ్ళి అయిన వారు, పెళ్ళికోసం ఎదిరి చూసేవారు రావిచెట్టుకు పూజా విధానాలతో భక్తి శ్రద్ధలతో 108 సార్లు ప్రదక్షిణలు చేస్తూ పూజించాలి. ఈ రోజున పితృ దేవతలకు పిండ ప్రదానం చేస్తే వారు సంతృప్తి చెంది మేలు చేస్తారని పెద్దలు చెబుతారు.సోమావతి అమావాస్య రోజున శారీరక శక్తి కలిగినవారు ఉపవాసం చేసి శక్తి కొలది పేదలకు, ఆకలితో ఉన్న ఏ జీవరాశులకైన ఆహార పానీయాలు అందిస్తే జాతకంలో ఉండే గ్రహ దోషాలు శాంతిస్తాయని ప్రతీతి. పూజలు ఆర్థిక శక్తి స్థోమత, సామర్థ్యాలను బట్టి చేయాలి తప్ప, అప్పులు చేసి పూజ చేస్తే ఫలితం ఉండదు. ఎదైన ధర్మబద్ధమైన కష్టార్జితంతో చేసే దానికే శుభఫలితాలు ఉంటాయి. ఒక అమావాస్యతో కూడిన సోమవారం నాడు నోమును ప్రారంభించాలి. అశ్వత్థ(రావి) వృక్షానికి నమస్కరించి దిగువ శ్లోకాన్ని చదువుతూ ప్రదక్షిణం చెయ్యాలి. మూలతో బ్రహ్మరూపాయ... మద్యతో విష్ణురూపిణే... అగ్రత



శ్శివరూపాయ... వృక్షరాజాయతే నమ:

అలా ఒక్కొక్క ప్రదక్షిణానికి ఒక్కొక్క పర్యాయం చొప్పున 108 సార్లు శ్లోకం చదువుతూ, నూట ఎనిమిది ప్రదక్షిణలు చెయ్యాలి. చివర్లో ఒక పండో ఫలమో చెట్టు మొదలులో ఉంచి నమస్కరించాలి. అలా 108 అమావాస్య సోమవారాలయ్యాక ఉద్యాపన చేసుకోవాలి.అలా 108 వ అమావాస్యా సోమవారం నాడు రావిచెట్టుకు ప్రదక్షిణలు చేసిన తర్వాత, వృక్షమూలంలో భియ్యంతో మండపం ఏర్పరిచి శ్రీ లక్ష్మీ నారాయణుల విగ్రహాలను ఆ మండపంలో ఉంచి ఆరాధించాలి. ముత్తయిదువలకు ఫలాలను వాయన దానమివ్వాలి.

# 'సారీ' చెప్పడంతో సంబంధాల పునరుద్ధరణ



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

పొరపాట్లు జరగడం మానవ సహజం. నోరు జారడం నాలుక లక్షణం. అనుకోకుండానో, ఉద్దేశపూర్వకంగానో మనం కొన్ని చిన్న చిన్న తప్పులు చేయడం జరుగుతుంది. మనం చేసిన ఒక చర్యవల్ల లేదా మనం మాట్లాడిన మాటల వల్ల మన మిత్రుల లేదా బంధువుల మనస్సు నొచ్చుకోవచ్చు, మానవ సంబంధాలు బలహీనపడవచ్చు. మన వల్ల జరిగిన పొరపాటుకు తక్షణమే క్షమాపణ తెలుపడంతో అపార్థాల మేఘాలు తొలగిపోయి మళ్లీ పూర్వపు సంబంధాలు నెలకొంటాయి. క్షమాపణ చెప్పడం కూడా ఉత్తమ వ్యక్తిత్వంలో ఓ ప్రధాన కళ అవుతుంది. దీనినే 'క్షమాపణ తెలిపే కళ'గా వర్ణిస్తారు. క్షమాపణ తెలుపడం అవమానకరం కాదు, అది ఆత్మన్యూనతకు దారి తీయకూడదు. క్షమాపణ చెప్పడం వల్ల మానసిక గాయాలు మానిపోతాయి. నమ్మకాలు/విశ్వాసాలు పెరుగుతాయి. సంఘర్షణలు సమసిపోతాయి. మన ఆత్మవిశ్వాసాలు పెరుగుతాయి. పారదర్శకత చిక్కబడుతుంది. జవాబుదారీతనం పెరుగుతుంది. అపార్థాలతో అభిప్రాయ భేదాలు మొలిచి వేరైన ఇరు పక్షాలను ఏకం చేసే ఉత్తమ సాధనం 'సారీ' చెప్పడమే.

జాతీయ క్షమాపణ దినం:

1998లో ఆస్ట్రేలియాలో ప్రారంభమైన "జాతీయ క్షమాపణ దినం" వెనుక ఓ చరిత్ర ఉన్నది. ఆస్ట్రేలియన్ ఆదివాసీ, స్వదేశీ గిరిజల తెగలకు జరిగిన అన్యాయాలను గుర్తించి వారికి క్షమాపణలు తెలుపడానికి జాతీయ క్షమాపణ దినం వేదికలు ప్రారంభమైనాయి. నేటి వ్యక్తిత్వ వికాస పాఠాల్లో క్షమాపణ అడగడం, క్షమించే గుణాలను పెంచుకోవడా కూడా ఓ ప్రధాన కళ అని వర్ణించబడుతున్నది. "ఐ ఆమ్ సారీ" అనే మాటకు ఓ మహత్తర శక్తి ఉంటుంది. మనం కూడా అనుకోకుండా లేదా ఉద్దేశపూర్వకంగా మరొకరి మనసును నొప్పించా ఉండవచ్చని గమనించాలి. మాటల తూటాలకు మనసులను విరిచే మహత్తర శక్తి ఉంటుంది. ఒక్క మాట యుద్ధ వాతావరణాన్ని సృష్టించగలదు. దశాబ్దాలుగా ఒకటిగా ఉన్న వ్యక్తులను లేదా కుటుంబాలను ఓ అవాంఛనీయ మాట అడ్డుగోడలను కట్టగలదు. క్షమాపణ చెప్పడం వల్ల మనసు తేలికవుతుంది, ఆరోగ్యం కుదుటపడుతుంది, మానసిక ఒత్తిడి తగ్గుతుంది. క్షమించడం వల్ల తిరిగి బలమైన మానవ సంబంధాలు పునరుద్ధరించబడతాయి.

'సారీ' అనే మాట శక్తివంతం :

క్షమాపణ తెలుపడం తప్పు చేసినట్లు కాదని, చేసిన తప్పును సవరించుకునే ఓ అద్భుత అవకాశమని తెలుసుకోవాలి. క్షమించిన వారి కన్న క్షమాపణ కోరి వారికే ధైర్యం ఎక్కువగా ఉంటుందని గమనించాలి. క్షమాపణ చెప్పడం ఓ భావోద్వేగ సంఘర్షణ. క్షమాపణ చెప్పని యెడల జీవితాంతం తప్పు చేశామనే మానసిక క్షోభ మనల్ని వెధిస్తుంది, మనుషుల్ని/మనసుల్ని దూరం చేస్తుంది. ఒక్క 'సారీ' అనే మాట సకల విభేదాలను తుడిచేసి మళ్లీ ఆనందాల అనుబంధాలను కలుపుతుంది. ఒకరిని అపార్థం చేసుకోవడం, అవమాన పర్చడం, అసంబద్ధంగా మాట్లాడడం, అగౌరవ పర్చడం, మనం మాటపై నిలవకపోవడం, ఏక పక్ష తీర్పులు ఇవ్వడం లాంటివి మానవ సంబంధాలను విచ్ఛిన్నం చేస్తాయి. ఇలాంటి సందర్భాల్లో మన వల్ల పొరపాటు జరిగిందని గమనించి, ఆలస్యం చేయకుండా సారీ చెప్పడం వల్ల ఇరు పక్షాల మనసులు తేలిక పడతాయి, మానవ సంబంధాలు పూర్వపు స్థితికి వస్తాయి. క్షమాపణ చెప్పడానికి బదులుగా కుంటి సాకులు చెప్పడం మంచిది కాదు.

భావోద్వేగ పరిపక్వత, సహానుభూతి, తప్పు చేసామని లేదా జరిగిందని అంగీకరించడం లాంటివి మనకు ఉండవలసిన ఉత్తమ లక్షణాలు. ఒక్క మాట విస్ఫోటనం కాగలదు, విభేదాల మంటలపై నీళ్లు చల్లగలదు. క్షమాపణ చెప్పడం అనేది ఓ నిజమైన కళ. ఇది కేవలం మాలతో కాదు, మనసుతో, సహృదయంతో చెప్పాడే ఒక అద్భుత ప్రక్రియ. తప్పునచేసినపుడు క్షమాపణ చెప్పడం ఒక వ్యక్తి యొక్క సానుకూలతను, సమర్థతనా తెలియజేస్తుంది. సారీ చెప్పడం ద్వారా సంబంధాలు బలోపేతం కావడం, అపార్థాలు తొలగిపోవడం, లోతైన ఆలోచనలకు అవకాశం దొరకడం, వ్యక్తిత్వం ఇనుమడించడం లాంటి ప్రయోజనాలు కలుగుతాయి. సరైన సమయంలో క్షమాపణ తెలుపడం సిగ్గుచేటు కాదు, చిన్నతనం కూడా కాదు. అది మన ఉన్నత వ్యక్తిత్వానికి నిదర్శనం అని భావిస్తూ జీవనయానం కొనసాగిద్దాం, మానవ సంబంధాలను పెంచుకుంటా పోదాం.

# రైతుల పాట శాపంగా మారిన ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు

## అన్ని వసతులు ఉన్నప్పటికీ నియోజకవర్గ రైతులను హరిగోస పెడుతున్న అధికారులు ప్రజాప్రతినిధులు.

## మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్.

నర్సంపేట మే25ప్రుదయం (ప్రతినిధి): నర్సంపేట నియోజకవర్గంలో రైతులను దృష్టిలో పెట్టుకొని గత ప్రభుత్వం అన్ని మండలలలో మండలానికి ఒక్కంటికి 5వేల మెట్రిక్ టన్నుల గోదాములను అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ ని మెప్పించి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీసుకురావడం జరిగింది. వినియోగంలో ఉన్నప్పటికిని ఇప్పటి ప్రభుత్వం మరియు అధికారులు రైతుల పాలిట శాపంగా మారిన పరస్థితి నిన్నటి వరకు గోదాములలో ఒక్క బస్తా దిగలేదు ఒక్క గోదామును కూడా అలాట్ చెయ్యలేదు. నియోజకవర్గంలోప్రైవేటు గోదామాలు 60,000 మెట్రిక్ టన్నులు ఎస్డబ్ల్యుసి 20,000 మెట్రిక్ టన్నులు %ఞ%ప్రభుత్వ గోదాములు 49000 మెట్రిక్ టన్నులు మొత్తం సుమారుగా లక్ష ఇరవై తొమ్మిది వేల మెట్రిక్ టన్నులు నియోజకవర్గంలో ఉన్నాయి వసతులు లేవు కాంటలు కాక మరియు కాంటాలు అయినవి



గోదామాలు అలాట్మెంట్ చేయక రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. రైతుల గోస డిఎం సివిల్ సప్లై, డి సి ఓ, డి ఎస్ సి ఓ, డీఎంవో మార్కెటింగ్ శాఖ, జాయింట్ కలెక్టర్ మరియు ఎంఎల్ఏ కు కనబడుట లేదా సివిల్ సప్లై అధికారుల నిర్లక్ష్యంతో మార్కెట్ కమిటీ గోదాములలో డిస్పోజల్ ఓల్డ్ గన్ని, ఎస్ డబ్ల్యూ సి కి చెందిన బియ్యం మార్కెట్ కమిటీ గోదామలలలో 5000 మెట్రిక్ టన్నులు మరియు 2500 మెట్రిక్ టన్నులు దానిలో బేల్స్ %ఞ% గన్నీసు ఉంచడం జరిగింది. అలానే ఎస్ డబ్ల్యూ సి వాళ్ళు నల్లబెల్లి గోదాంలో మూడు బ్లాక్స్ దుగ్గొండి గోదాంలో రెండు బ్లాక్స్ మరియు నర్సంపేట్ గోదాంలో మూడు బ్లాక్స్ లో ఉన్న బియ్యం నిల్వలు మరియు మార్కెట్లో ఉన్న నిల్వలను వెంటనే ఖాళీ చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేసినారు.

# 122 వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని విక్షించిన కంభంపాటి.

నర్సంపేట మే25ప్రుదయం (ప్రతినిధి): నర్సంపేట బిజెపి కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కంభంపాటి పుల్లారావు మాట్లాడుతూ భారత ప్రధాని 122 వ మన్ కీ బాత్ లో సంకల్పానికి సాంకేతిక తోడైతే ఎలాంటి అద్భుతాలు జరుగుతాయో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిరూపించారని అన్నారు. తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాకు చెందిన మహిళలను 'డ్రోన్ దీదీ'లుగా మార్చిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు వారిని ఆత్మనిర్భర్ గా మార్చివేసిందని దాదాపు 50 ఎకరాల భూమిని స్థానిక మహిళలు డ్రోన్ల సహాయంతో పురుగుమందులు కొట్టడం ద్వారా ఆదాయాన్ని ఆర్జించడంతో పాటు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. మోదీ ప్రభుత్వం చేస్తున్న అసలైన మహిళా సాధికారతకు ఇదే నిదర్శనం ఇదే సజీవ సాక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పృధ్వీరాజ్ మరియు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# గండదీపం కవిత్వ పుస్తకావిష్కరణ సభ లో ఉపాధ్యాయుడు శివకుమార్ కు సన్మానం...

(గద్వాల ,మే25ప్రుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల్ జిల్లా ఆదివారం రోజు హైద్రాబాద్ లో జరిగిన చేతివృత్తులు మరి మనం మార్చిపోతున్న కలలు చిన్న తనంలో ఆడుకున్న ఆటలగురించి తెలిపే ప్రయత్నంలో గ%శీ%డదీపం అను పూస్తకంలో క్రోడీకరించి తెలపటం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మన జోగులాంబ గద్వాల జిల్లా నుంచి ఉపాధ్యాయుడు శివకుమార్ కు సన్మానం చేశారు.



ఈ కార్యక్రమంలో శివకుమార్ పంచకర్మ వృత్తుల గురించి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రజలలో చేతివృత్తులు కనుమెరుగైనవి. ఈ వృత్తులను రాబోయే రోజులలో ఈ చేతిపని చేయు వారును ప్రోత్సహించక పోతే రాబోయే తరం వారు మరిచిపోయే ప్రమాదం ఉందని అన్నారు.చేతి వృత్తులు విశ్వకర్మ నుంచి మొదలైంది. వాళ్ళ లేనట్టు అయితే ఈ రోజు ఇన్ని కళాఖండాలు ఉండేవి కాదు.

ఈ రోజు మనం చూస్తున్న శిల్పకళ ఆ తరం చేతివృత్తులు వారు చేసినవారు. విశ్వకర్మ కులాల వారీనీ అభివృద్ధి చేయాలని,వీరికి సరైన నాయకత్వం ఇచ్చి వారిని అభివృద్ధి చేయాలని, కొన్ని జాతులను అభివృద్ధి కానీవకుండ చాలా ప్రయత్నం జెరుగుతున్నవి. ఈ చేతి వృత్తులు వారు అభివృద్ధి చేయకుండా చాలా శక్తులు అడ్డుకున్నాయి.వీరు వాణిజ్య పరంగా అభివృద్ధి చేందుతే వీరి ఎవ్వరూ ఆపలేరని చేతివృత్తులవారిని అణచి వేస్తున్నారని అన్నారు.

# సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ను కలిసిన ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు



హనుమకొండ, మే 25(వుదయం జిల్లా ప్రతినిధి) : హరిత కాకతీయ హోటల్లో అభినందన సభ వచ్చిన సందర్భంలో ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు సి.పి.ఐ.ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ను కలిసిన జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా... ఉద్యోగులకు సంబంధించిన వినతి పత్రాన్ని నాయకులు అందజేశారు. జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నూర సంపత్ పటేల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ .. ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరికీ క్యాడర్ ఫిక్సేషన్ చేసి బేసిక్ పే అమలు చేయాలి , పి.ఎఫ్. ద్వారా ప్రతి ఎన్ హెచ్ ఎం ఉద్యోగి పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ విధానంలో ప్రతి ఉద్యోగికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి, ప్రస్తుత కాలానికి అనుగుణంగా పెరిగిన నిత్యవసర ధరలు , పిల్లల చదువులకు తగ్గట్టుగా మూల వేతన సవరణ చేయగలరు, పెండింగ్ లో ఉన్న 7 నెలల పి.ఆర్.సీ.బకాయిలు వెంటనే చెల్లించాలి, ఎన్ హెచ్ ఎం ఉద్యోగి వీధి నిర్వహణలో మరణిస్తే వారి ఇంట్లో ఒకరికి ఆరు నెలల లోపు కారుణ్య నియామకం చేపట్టాలి, మహిళ ఉద్యోగస్తులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు మంజూరి చేయాలి, ఉద్యోగులందరికీ సంవత్సరానికి 35 సాధారణ సెలవులు మంజూరు చేయాలి, ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ హెల్త్ కార్డ్స్, హెల్త్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని,సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఎన్.హెచ్. ఎం. ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగినది.

అనంతరం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ను జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాలువాతో ఘనంగా సన్మానించారు. పై విషయమై సి.పి.ఐ. ఎమ్మెల్సీ సత్యం సానుకూలంగా స్పందిస్తూ త్వరలో ఉద్యోగులందరికీ సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇచ్చేటట్టుగా ప్రభుత్వంతో మాట్లాడి ఒప్పిస్తానని ఆయన తెలిపారు.

# సొంత నిధులతో ఇంద్రేశం రోడ్డు మరమ్మతులు చేపట్టిన ఎమ్మెల్యే జిఎంఆర్ త్వరలోనే పూర్తిస్థాయి రహదారి నిర్మాణం





సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలం ఇంద్రేశం మే25ప్రుదయం (ప్రతినిధి): ఇంద్రేశం – దౌల్తాబాద్ రహదారి పూర్తిస్థాయి మరమ్మతుల కోసం త్వరలోనే నిధులు మంజూరు కానున్నాయని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఇంద్రేశం చౌరస్తా వద్ద పూర్తిస్థాయిలో ధ్వంసమైన రహదారిని ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించారు. వర్షాకాలంలో వాహనాలు వెళ్లేందుకు.. ప్రజలు నడిచేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు, ప్రజాప్రతినిధులు ఇటీవల తన దృష్టికి తీసుకొని రావడం జరిగిందని ఆయన తెలిపారు.

వెంటనే సొంత నిధులతో ఇంద్రేశం చౌరస్తా వద్ద రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభించామని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరు పట్టణానికి ఇంద్రేశంతో పాటు. రామేశ్వరం బండ, పెద్దకంజర్ల, చిన్న కంజర్ల, ఐనోలు, బచ్చు గూడెం, పోచారం తో పాటు నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు ఈ రహదారినే వినియోగిస్తారని తెలిపారు. గతంలో ఇంద్రేశం నుండి పెద్దకంచెర్ల వరకు 22 కోట్ల రూపాయలతో రహదారి విస్తరణ పనుల కోసం నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. అనివార్య కారణాల వలన విధుల కేటాయింపు రద్దు కావడం మూలంగా.. తిరిగి రహదారి వరమ్మత్తులు చేపట్టారని. ప్రస్తుత ప్రభుత్వంలోని మంత్రులకు విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలిపారు. తాత్కాలిక మరమ్మత్తుల కోసం ప్రభుత్వం 50 లక్షల రూపాయల నిధులు కేటాయించగా.. కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో పనులు ప్రారంభం కాలేవని తెలిపారు. తక్షణ మరమ్మతుల కోసం సొంత నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే మరో మారు ప్రభుత్వంతో చర్చించి పూర్తిస్థాయిలో రహదారి విస్తరణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు. బీరంగూడ కిష్టారెడ్డిపేట రహదారి విస్తరణ చేపట్టిన విధంగా ఇంద్రేశం నుండి పెద్దకంజర్ల వరకు రహదారి విస్తరణ పనులు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ లాలు నాయక్, మాజీ ప్రజాప్రతినిధులు నర్సింలు, అంతిరెడ్డి, బండి శంకర్, శివారెడ్డి, రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద మహిళ వివాహానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే జిఎంఆర్..

సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు టౌన్మే25ప్రుదయం (ప్రతినిధి): అన్నా అంటే నేనున్నా అంటూ నిరుపేద మహిళ వివాహానికి అండగా నిలిచారు పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. నియోజకవర్గ పరిధిలోని ప్రజల కష్టసుఖాల్లో వెన్నంటి నిలుస్తూ..ఎప్పటికప్పుడు తన దాతృత్వాన్ని చాటుకుంటూ మనసున్న మహారాజుగా ప్రజల గుండెల్లో నిలుస్తున్నారు ఎమ్మెల్యే జిఎంఆర్. రాజాగా.. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు గ్రామానికి చెందిన వాటర్ వర్క్స్ ఉద్యోగి మాణిక్యం ఇటీవల



మృతి చెందారు. ఆయన కుమార్తె వివాహం నిశ్చయం కావడంతో. ఆదివారం వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు పెళ్లి పత్రికను అందించారు. మాణిక్యంతో తనకున్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్.. వివాహానికి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించి గొప్ప మనసు చాటుకున్నారు. భవిష్యత్తులోనూ వారి కుటుంబానికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు మాజీ ఎంపీటీసీ నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితుడు శ్రీనివాస్ కు ఆవోపా జిల్లా అధ్యక్షులు రాజేష్ ని శ్రీనివాస్ ఆర్థిక చేయూత...




కోరుట్ల మే 25 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ అర్బన్ కాలనీకి చెందిన పల్లెర్ల శ్రీనివాస్ ప్రమాదవశాత్తు ఎకిన్ పూర్ లారీ ఢీకొని 4 5 చోట్ల విరిగి ఆసుపత్రిలో చికిత్స ఉంది ప్రస్తుతం ఇంట్లో మంచానికే పరిమితమై తనకు కోలుకోవడానికి ఆర్థిక సాయం అందించాలని తల్లిదండ్రులు వేడుకోగా తాము నిర్వహిస్తున్న వాసవి సేవా జగిత్యాల మూడు గ్రూపుల దాతల ద్వారా సుమారు 47 వేల 44 రూపాయల ఆర్థిక సాయం అందజేయగా వాటిని కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు చేతులమీదుగా బాధితుని తల్లిదండ్రులైన పల్లెర్ల వెంకన్న దంపతులకు ఆదివారం అందజేయడం జరిగింది నిరుపేదలకు తోచిన రీతిలో సహాయం అందించాలని వారి కుటుంబాలను ఆదుకోవాలని స్పెషల్ బ్రాంచ్ జగిత్యాల లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న రాజేషుని శ్రీనివాస్ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు హర్షం వ్యక్తం చేశారు

# తనఖాన్ 2025 11 వార్షికోత్సవం...



జగిత్యాల మే 25 (వుదయం ప్రతినిధి) కరీంనగర్ హోటల్ ప్రతిమ లో నిర్వహిస్తున్న తెలంగాణ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ తనఖాన్ 2025 11వ వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొని అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఐటి పురపాలక శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తనఖాన్ సభ్యులు వైద్యులు తదితరులు పాల్గొన్నారు

# ముదిరాజ్ విద్యార్థిని విద్యార్థులకు ఈనెల 27న ఘన సన్మానం

నారాయణపేట టౌన్ మే 25(వుదయం ప్రతినిధి) విద్యాపరంగ అభివృద్ధి చెందిన ముదిరాజ్ విద్యార్థిని విద్యార్థులకు ఈనెల 27న అభినందన గార్డెన్ నారాయణపేట జిల్లా కేంద్రంలో ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు.ముదిరాజ్ ఎంప్లాయిస్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ వారు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి జిల్లాలోని ముదిరాజ్ బంధువులు పాల్గొనాలని వారు కోరారు. నారాయణపేట జిల్లా నాయకత్వం ముదిరాజ్ విద్యార్థులకు చదవు పై సహకారం , ప్రోత్సహం ఇవ్వాల్సిన అవసరం ఉందని దృష్టిలో ఉంచుకొని నారాయణపేట జిల్లాలో స్వచ్ఛందంగా మోపా నాయకత్వం ముందుకు వచ్చినందుకు నారాయణపేట ముదిరాజ్ జిల్లా అధ్యక్షుడు సరాఫ్ నాగరాజు, పట్టణం అధ్యక్షుడు భాపన్ బాపన్ గేరి వెంకటయ్య లు ఆదివారం సాయి విజయ్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో అభినందించారు . ఈ అవకాశం ప్రతి ముదిరాజ్ వినియోగించుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు.నారాయణపేట జిల్లా లోని 10 వ తరగతి లో 500 కు పై మార్కులు తెచ్చుకున్న ప్రతి ముదిరాజ్ విద్యార్థికి మెమోంటొ, ప్రశంస పత్రం, ఇంటర్ చదివే విద్యార్థులు మొదటి సంవత్సరంలో 400పై మార్కులు సాధించిన ముదిరాజ్ విద్యార్థులకు,ద్వితీయ సంవత్సరంలో 900 పై మార్కులు సాధించిన ముదిరాజ్ విద్యార్థుల వారికి మెమోంటొ , ప్రశంసా పత్రం అందజేయనున్నట్లు వారు



తెలిపారు. నారాయణపేట జిల్లా లో నూతనంగా ప్రభుత్వ ఉద్యోగం పొందిన ముదిరాజ్ సభ్యుల కు , పదోన్నతి పొందిన ముదిరాజ్ సభ్యుల కు, ఇటివలే పదవి విరమణ పొందిన ముదిరాజ్ సభ్యులకు సైతం ఈ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరుకావాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి నారాయణపేట,విశిష్ట అతిథులుగా మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి, రాష్ట్ర ముదిరాజ్ కమీషన్ ఛైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నీలం మధు ముదిరాజ్ , అందే బాబయ్యా ముదిరాజ్, ప్రోపేషర్ పెబ్బేటి మల్లికార్జున్, మోపా ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షుడు రాఘవేందర్ నాయుడు తదితరులు హాజరుకానున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో

ఎ. కాంత్ కుమార్ , మత్స్య సహకార సంఘం నారాయణపేట జిల్లా అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొనంగేరి హన్మంతు, రాము ముదిరాజ్ సంఘం నారాయణపేట పట్టణ యువత అధ్యక్షులు,

సంతోష్ కూమార్, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు,పోషల్ రాజేష్ ఆర్టిఓ డైరెక్టర్ , రిటైర్డ్ టీచర్ గుంపు బాల్ రాజ్, శెషప్ప, గొడుగు నర్సింలు , కొనంగేరి జనార్ధన్,పి.రఘు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయంగా మారిన సారపాక ప్రధాన రహదారి.

- శృతిమించిన వేగంతో వస్తూ అధిపతి ప్రమాదాలకు గురి అవుతున్న వాహనాలు...
- ఈ రహదారిపై ప్రమాదం జరిగితే ప్రాణాలు యమలోకం చేరవలసిందే అడుతున్న...ప్రజలు
- ఇదే ప్రధాన రహదారిపై ప్రతి ఆదివారం సంత దుకాణాలు ఏర్పాట్లు చేస్తున్న వైనం...
- సంత నిర్వహించే సమయంలో ప్రమాదాలు జరిగి, ప్రజల ప్రాణాలు కోల్పోతే బాధ్యత ఎవరిది...?



పినపాక నియోజకవర్గ ,మే25(వుదయం ప్రతినిధి): బూర్గంపాడు మండలం, సారపాక ప్రాంతంలో ఐటీసీ కర్మాగారం ఉండడంతో ప్రతిరోజు ఉద్యోగాల నిమిత్తం ఉద్యోగస్తులు ప్రయాణాలు చేస్తూ ఉంటారు వారితో పాటు, సాటి ప్రయాణికులు కూడా ఏదో వనిమీద ప్రయాణాలు చేస్తూ ఉ ఒడడంతో పారపాక ప్రధాన రహదారి నిత్యం రద్దీగా ఉంటున్న పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే ప్రతిరోజు ఐటిసి కర్మాగారానికి వచ్చే పుల్ల ట్రాక్టర్లు, లారీలు, కంటైనర్లు తోపాటుగా వివిధ వాహనాలు ప్రతిరోజు కూడా ఈ నేషనల్ హైవే ప్రధాన రహదారి మీదకు వచ్చి ఆగి ఉండడం, మరి కొన్ని సందర్భాలలో అతివేగంగా వస్తున్న వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్న సందర్భాలు సారపాక ప్రాంతంలో నెలకొన్నాయి. అయితే ఈ ప్రమాదాలను కట్టడం చేసే విషయంలో, నేషనల్ హైవే అధికారులు గాని, ఐటీసీ యాజమాన్యం గాని, ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని స్థానిక ప్రజలు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు సారపాక గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇటీవల బహిరంగ సంత వేలం నిర్వహించగా, ఈ సంతను ఆరు లక్షల 17 వేల రూపాయలకు పాట పాడి సంతను కైవసం చేసుకున్నారని, అయితే ప్రతి ఆదివారం సారపాక ప్రధాన రహదారి మీద సంత నిర్వహించే సమయంలో చాలా మటుకు దుకాణాలు ఎక్కడైతే ప్రమాదాలు
చోటుచేసుకుంటున్నాయో అదే ప్రాంతంలో పంచాయతీ నిబంధనలను కూడా ప్రక్కన పెట్టి ఏర్పాటు చేయడం జరుగుతుందని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే ప్రధాన రహదారి మీద సంత దుకాణాలు ఏర్పాటు చేయడం వల్ల అసలే రద్దీగా ఉన్న ప్రాంతం, మరోవైపు ప్రమాదాలకు





నిలియంగా మారిన రహదారి కావడంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవించి అమాయక ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతాయో తెలియని
భయాందోళనలలో సారపాక గ్రామ ప్రజలు బ్రతుకుతున్నారు. గత మూడు వారాలుగా సారపాక ప్రాంతంలో నిర్వహిస్తున్న సంత ప్రధాన రహదారి మీదకి వస్తుందని స్థానికులు గ్రామపంచాయతీ అధికారులకు తెలియజేసినప్పటికీ ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల అధికారుల తీరుపై పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్న సారపాక గ్రామ ప్రజలు. జరగరాని జరిగి ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే దీనికి బాధ్యత సంత నిర్వాహకుడు బాధ్యత వహిస్తాడా...?లేక సారపాక గ్రామపంచాయతీ అధికారులు బాధ్యతలు తీసుకుంటారా...? అనేది వేచి చూడాల్సి ఉంది.

## పుష్కర స్నానమాచరించి ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్ డాక్టర్ పరికిపండ్ల అశోక్



జయశంకర్ భూపాలపల్లి మే 25(వుదయం ప్రతినిధి) సరస్వతి పుష్కరాల్లో భాగంగా ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ పుష్కర స్నానమాచరించారు ఆదివారం కాళేశ్వరం లో ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ కుటుంబ సభ్యులుగా కలిసి సరస్వతి ఘాట్ లో పుష్కర స్నానమాచరించి శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్నారు ఆలయ దర్శనం, ప్రత్యేక పూజలు నిర్వహించారు

## గాలివాన బీభత్సం.. గూడు కోల్పోయిన మహిళ కూలి



మహబూబాబాద్ జిల్లా/డోర్నకల్(వుదయం ప్రతినిధి) అల్పపీడనం కారణంగా భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తుంది. శనివారం డోర్నకల్ మండలం వెన్నారం గ్రామన్నికి చెందిన తోడేటి సుభద్ర రేకుల గూడు కూలిపోయింది. సామాన్లు పూర్తిగా నేలమట్టం కావడంతో సుభద్ర కన్నీటి పర్వతమయ్యారు. సుమారు రెండు లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని ఆమె తెలిపారు. చమటోడ్చి కష్టపడి నిర్మించుకున్న ఇల్లు కళ్ళముందే నేలమట్టం కావడంతో కన్నీరు మున్నేరుగా విలపించింది. ప్రకృతి వలయానికి సర్వం కోల్పోయింది దిక్కు తోచని స్థితిలో ఉన్న సుభద్ర ను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన యూపీఎస్సి సివిల్ సర్వీస్ ప్రిలిమ్స్ పరీక్ష



హనుమకొండ, మే 25(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ జిల్లా లోని వివిధ పరీక్షా కేంద్రాలలో నిర్వహించిన యూపీఎస్సి సివిల్ సర్వీస్ ప్రిలిమ్స్ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. 4141మంది అభ్యర్థులు పది పరీక్షా కేంద్రాలను కేటాయించగా ఉదయం 9:30 నుండి 11:30 గంటల వరకూ జరిగిన మొదటి సెషన్ పరీక్షకు 2435 మంది అభ్యర్థుల హాజరై పరీక్ష రాశారు. 1706మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం 2:30 నుండి 4:30 గంటల వరకు జరిగిన రెండో సెషన్ పరీక్షకు 2422 మంది పరీక్ష రాశారు. 1719మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహిస్తున్న పలు పరీక్షా కేంద్రాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సందర్శించారు. వడ్డేపల్లి లోని పింగళి ప్రభుత్వ మహిళా కళాశాల, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్ష తీరును పరిశీలించారు. పరీక్షా కేంద్రాలలోని ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షల నిర్వహణకు తీసుకున్న చర్యల గురించి ఆయా పరీక్షా కేంద్రాలకు సంబంధించిన అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

## మహా రెస్టారెంట్ ను ప్రారంభించిన సీఎం సోదరులు ఎనుముల తిరుపతిరెడ్డి

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



వెల్దండ మే 25 (వు దయం ప్రతినిధి) మండల కేంద్రంలోని హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారిపై మహా రెస్టారెంట్ ను బీసీఎం సోదరులుఏనుముల తిరుపతిరెడ్డి,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా రిబ్బన కట్ చేసి ప్రారంభించారు ఈబి సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో హోటల్ రంగం అభివృద్ధిలో కొనసాగుతుందని రుచి, శుచి, శుభ్రతతో కూడిన బిఆహారాన్ని అందించాలని సూచించారు కార్యక్రమంలోబి వెల్దండ గ్రామ మాజీ సర్పంచు యన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ యాదవ్, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు పార్వత్ రెడ్డి కాంట్రాక్టర్ శిశుపాల్ రెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ జియాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ, ఎండి రషీద్, అల్లి ,పుల్లయ్య నారాయణ నాయక్ ఎర్ర శ్రీను ముదిరాజు ముదిగొండ రమేష్, జర్నలిస్టులు పురుషోత్తం రెడ్డి కర్ణాకర్ గౌడ్ నాగరాజు గౌడ్, బొమ్మిశెట్టి బిశ్రీనివాసులు , తంబాలు గంగాధారి మల్లేష్ తోపాటు తదితరులు ఉన్నారు

# అంతర్వాహిని సరస్వతి నది పుష్కరాలతో కాళేశ్వరం కు సరికొత్త కాంతులు




జయశంకర్ భూపాలపల్లి మే 25(వుదయం ప్రతినిధి) అంతర్వాహిని సరస్వతి నది పుష్కరాలతో కాళేశ్వరం సరికొత్త కాంతులీనుతోంది. కనీవిని ఎరగని స్థాయిలో భక్త జనం కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తోంది. శతాబ్దాలుగా సరస్వతి నదికి పుష్కరాలు జరుపుకునే ఆనవాయితీ కొనసాగుతున్నా అధికారికంగా ఇదే తొలిసారి కావడం విశేషం. ఉత్తరాదిన ఉన్న ప్రయాగరాజ్ వద్ద మాత్రమే పుష్కరాలు నిర్వహించుకునే సాంప్రాదాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది కాళేశ్వరంలో ప్రారంభించింది. దీంతో దేశంలో రెండో చోట సరస్వతి నది పుష్కరాలు నిర్వహించుకునే సాంప్రాదాయానికి శ్రీకారం చుట్టినట్టయింది కాళేశ్వరం సరస్వతి పుష్కరాల్లో పవిత్ర పుష్కర స్నానాలు కోసం దేశం నలుమూలల భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుంటున్నారు. పుష్కరాల గురించి విస్తృతంగా ప్రచారం జరగడంతో రోజు రోజుకు భక్తుల సంఖ్య రెట్టింపు అవుతోంది. దీంతో కాళేశ్వరం త్రివేణి సంగమ తీరం అంతా భక్తులతో కిక్కిరిసిపోతోంది. ప్రతి రోజు వేకువ జాము నుండి మొదలు రాత్రి వరకూ కూడా నదీ తీరం జనమయం అవుతోంది. ఓ వైపున కుటుంబ సభ్యులతో కలిసి పుణ్య స్నానాలు, మరో వైపున త్రివేణి సంగమానికి చీరె సారె సమర్పించడం, నీటి పక్కన సైకత లింగాలకు పూజలు, వేద పండితుల మంత్రోచ్ఛారణలతో సరస్వతి సంగమం అంతా ఆధ్యాత్మికతతో నిండిపోయింది. త్రివేణి సంగమ తీరంలో భక్తులు పూర్వీకులను స్మరించుకుంటూ పిత్రు తర్పణాలు కోసం చాలా మంది మొగ్గు చూపుతున్నారు. సాధారణంగా తమ కుంటుంబ సభ్యులు చనిపోయిన రోజున అమశ్రాద్ధం నిర్వహించే తంతు కొనసాగిస్తారు. కానీ పుష్కర నది తీరంలో తీర్థవిధి నిర్వహించేందుకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం భారతీయ సాంప్రదాయం. ఏటా తమ కుటుంబ సభ్యులకు తిథి కార్యక్రమం చేసినప్పుడు మూడు తరాలను మాత్రమే స్మరించుకునే ఆనవాయితీ కొనసాగుతుంది. కానీ పుష్కర నదీ తీరంలో అయితే తమ గోత్రీకులతో పాటు, చనిపోయిన బంధువులు, స్నేహితులను కూడా స్మరిస్తూ వారి పేరుతో పిండ ప్రధానం చేయడం శ్రేయస్కరంగా ఉంటుంది. ఇలాంటి ప్రతి అంశానికి ప్రాధాన్యత ఇచ్చే సంస్మృతి, సంప్రదాయాలను పాటించేందుకు త్రివేణి సంగమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తుతున్నారు. సోమవారం నాటితో సరస్వతి పుష్కరాల 12 రోజుల కార్యక్రమం ముగియనున్నందున కాళేశ్వరానికి భక్తుల సంఖ్య మరింత తీవ్రంగా పెరిగిపోతోంది. ఇకపోతే సరస్వతి పుష్కరాలకు కాళేశ్వరంలో అత్యంత హైలెట్ గా నిలుస్తోంది త్రివేణి సంగమంలో నిర్వహించే సరస్వతి నవరత్న మాలా హారతి. నది హారతి నిర్వహించేందుకు కాశీ నుండి ప్రత్యేకంగా పండితులను రప్పించారు. కాశీ పూజారులు పుష్కరాలు ప్రారంభం రోజు రోజు రాత్రి నుండి త్రివేణి



సంగమ తీరాన నిర్వహిస్తున్న హారతి తంతు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. అయితే కాశీ గంగలో నీటి ప్రవాహంపై బోట్లలో కూర్చుని తిలకించాల్సిన పరిస్థితి ఉంటుంది. కానీ కాళేశ్వరంలో నది తీరం 3 నుండి 4 కిలో మీటర్ల మేర విస్తరించి ఉండటంతో నీటి ప్రవాహం మినహాయిస్తే మిగిలిన ప్రాంతమంతా కూడా ఇసుక మాత్రమే ఉంటుంది. దీంతో భక్తులు అదనంగా డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేకుండానే త్రివేణి సంగమంలో ఉంటూ హారతిని వీక్షించే అవకాశం ఉంది. ప్రముఖులతో పాటు సాధారణ భక్తులు కూడా హారతిని వీక్షించేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అవసరమైన ఏర్పాట్లు చేశారు. రోజూ రాత్రి గంటకు పైగా నిర్వహించే హారతిని వీక్షించేందుకే పెద్ద ఎత్తున భక్తులు కాళేశ్వరంలో ఉండిపోతున్నారు. హారతి అనంతరం స్వస్థలాలకు తిరుగు ప్రయాణం అవుతున్నారంటే హారతి ఎంతమేర ఆదరణ లభిస్తుందో అర్థం చేసుకోవచ్చు.

## శ్రీశైలంలో ఆర్యవైశ్య సంఘం సత్రం సేవలు అభినందనీయం

సీఎం సోదరులు ఏనుముల తిరుపతిరెడ్డి



వెల్దండ మే 25 (వు దయం ప్రతినిధి) సీఎం సోదరులు ఎనుముల తిరుపతిరెడ్డి శనివారం, కుటుంబ సమేతంగా శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మల్లికార్జున ఆర్యవైశ్య సంఘసత్రాన్ని సందర్శించారు ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు సత్రం డైరెక్టర్ బచ్చు రామకృష్ణ,సత్రం కార్యదర్శి బాల్స శ్రీరాములు, వెల్దండ వంగూరు ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు సత్రం డైరెక్టర్లు మేడిశెట్టి సురేష్ ఉప్పు ఆంజనేయులు తిరుపతి రెడ్డి కుటుంబ సభ్యులకు ఆదివారం ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించి మెమెంటోను అందజేశారు సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన మల్లికార్జున ఆర్యవైశ్య సంఘ%శీ% సత్రం సేవల ను మరింత విస్తృతపరచాలని సూచించి అభినందించారు

## హరిత హోమ్స్ కాలనీ సమస్యల పరిష్కారానికై కృషి చేస్తా...

నిధులు కేటాయిస్తా...
ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల మే 25 (వుదయం ప్రతినిధి) హరిత హోమ్స్ కాలనీ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని నిధుల కేటాయిస్తానని జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అన్నారు తమ కాలనీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తులసి నగర్ (పల్లి గ్రౌండ్) కు చెందిన హరిత హోమ్స్ అసోసియేషన్ కాలనీవాసులు ఆదివారం జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ను క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించిన తదుపరి హరిత హోమ్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ పరిచయం జరిగింది అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలో డ్రైనేజీ సిసి రోడ్లు కరెంట్ పోల్స్ లేక చాలా ఇబ్బందులకు గురవుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని ఈ సమస్యల పరిష్కారం కోసం తప్పక కృషి చేస్తానన్నారు అలాగే కాలనీ అవసరానికై కావాల్సిన నిధులను త్వరలోనే మంజూరు చేయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ను పుష్పగుచ్చం అందజేసి శాలువాతో కాలనీవాసులు సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ ఆరుముళ్ళ పవన్ కాలనీ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్ సమెండ్ల రాజేష్ ఆర్థిక కార్యదర్శి కాసం రాజశేఖర్ ఉపాధ్యక్షులు భీమనాతి లక్ష్మణ్ సహాయ కార్యదర్శి దాత్రిక రాజు గౌరవాధ్యక్షులు నూనె శ్రీనివాస్ నల్లెల మల్లేశం చింత చంద్ర శేఖర్ జైశెట్టి శ్రీనివాస్ ప్రకాశ్ భువనగిరి శ్రీధర్ బల్గూరి సత్యం రావు అన్నమనేని శ్రీనివాస్ రావు మాధవ్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు

## పశువుల సంతకు ప్రత్యేక స్థలం కేటాయిస్తా.. మంత్రులు తుమ్మల,ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి.

కోదాడ టౌన్ మే25(వుదయం ప్రతినిధి): రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా కొత్త టెక్నాలజీ తో కోదాడ వ్యవసాయ మార్కెట్ ను అభివృద్ధి చేస్తామని భారీ నీటిపారుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,కోదాడ నియోజకవర్గ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి అన్నారు. ఆదివారం కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ తో మార్కెట్ అభివృద్ధిపై చైర్ పర్సన్,పాలకవర్గ సభ్యులతో హైదరాబాదులో మంత్రి ఉత్తమ్, తుమ్మల నాగేశ్వరావు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ల సమక్షంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కోదాడ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం ఎన్ని నిధులైన మంజూరు చేస్తానని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. పశువుల సంత ఏర్పాటుకు స్థలం కేటాయిస్తామని మంత్రులు తెలిపారు. మార్కెట్ అభివృద్ధి తో పాటు రైతులకు పొలాలకు వెళ్లే దారులుకు మట్టి రోడ్లు మంజూరు చేయాలని పొలాలకు



రైతులు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. మండలానికి ఒక గోదమ్ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని మంత్రులను ఎమ్మెల్యేను చైర్ పర్సన్ పాలకవర్గ సభ్యులు కోరారు. రైతుల సమస్యల పరిష్కారాన్ని మంత్రులు ఎమ్మెల్యే కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్,వేస్ చైర్మన్ బషీర్,జిల్లా మార్కెటింగ్ అధికారి శర్మ, సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ రాహుల్,సభ్యులు సి హెచ్ సూర్యం,వెంకట్రెడ్డి,వీరబాబు,మణెమ్మ,వెంకటేశ్వర్లు,శ్రీను,వేణు,శ్రీనువాసు తదితరులు ఉన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను గడువులోగా పూర్తి చేయాలి

నిర్మల్, మే (ఎ.ఎం.ఎస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను గడువులోగా పూర్తయ్యేలా చూడాలని ఎంపీఓ గోవర్ధన్ సూచించారు. శనివారం దిలావర్‌పూర్ మండలంలోని సాగ్వి గ్రామపంచాయతీలో చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. సెగ్రికేషన్ షెడ్, నర్సరీని పరిశీలించి నర్సరీ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు.

## పాలిసెట్ ఫలితాల్లో అక్షర విద్యార్థుల ప్రతిభ...



కోరుట్ల మే 25 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన పాలీసెట్ 2025 ప్రవేశ పరీక్ష ఫలితాలలో కోరుట్ల మండలం కల్లూరు గ్రామంలో గల అక్షర పాఠశాలలో 10వ తరగతి చదివిన పాలెపు కార్తికేయ రాష్ట్ర స్థాయిలో 53వ ర్యాంకు సాధించారు అదే పాఠశాలలో చదువుతున్న ఆదిత్య రాహుల్ 2035 కోట శశాంక్ 2100 ర్యాంక్ సాధించారు పాలీసెట్ ప్రవేశ పరీక్షకు మొత్తంగా 1,06,716 మంది దరఖాస్తు చేసుకోగా 98,858 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు ఉత్తమ ఫలితాలు సాధించిన అక్షర పాఠశాల విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ వెంకట సిద్దార్థ డైరెక్టర్ ప్రియాంక ప్రధానోపాధ్యాయులు సతీష్ తల్లిదండ్రులు ఉపాధ్యాయబృందం ప్రశంసించారు

# చావు కాదు రేవు చేరుకో బలవన్మరణాల బలిపీఠం భారత్ కాకూడదు

జయశంకర్ భూపాలపల్లి మే 25(వుదయం ప్రతినిధి) చావు కాదు రేవు చేరుకో బలవన్మరణాల బలిపీఠం భారత్ కాకూడదు అని జీవితం జీవించడానికే అని ఆత్మహత్యలకు పాల్పడవద్దని, కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని, వైఫల్యాలను వెక్కిరించి అఘాయిత్యాల ఆలోచనను మానుకొని ఆత్మస్థైర్యంతో ముందుకు సాగిన మనిషి పరిపూర్ణుడు అవుతాడని, ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ పిలుపునిచ్చారు.




ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆత్మహత్యల నివారణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ ఆఫీసర్ నరేష్ కుమార్ తో కలిసి ఆత్మహత్యలపై రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల, సమాజం స్వాంతన చేకూర్చి మానసిక ధైర్యాన్ని నింపాలని, తనకి ఎవరూ లేరనే అగాధాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలని, కష్టాల్లో ఉన్న వ్యక్తికి తనకు ఉన్న అన్ని దారులు మూసుకుపోయినప్పుడే ఆత్మహత్య ప్రయత్నం అనే దారి తెరుచుకుంటుందని అన్నారు ఆ ప్రమాదకర క్షణంలో మేమున్నామంటూ భరోసానిస్తే బయటపడతారని అన్నారు. పోలీస్ స్టేషన్ ఆఫీసర్ నరేష్ మాట్లాడుతూ ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ గత ఇరవై సంవత్సరాలుగా ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ ఇప్పటివరకు 28 మంది జీవితాలను కాపాడటం అభినందనీయమన్నారు. ఇటీవల పోలీస్ శాఖలో ఆత్మహత్యలు పెరుగుతున్న క్రమంలో గౌరవ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ ఆదేశాల మేరకు త్వరలో భూపాలపల్లి జిల్లాలో ఆత్మహత్యల నివారణ సదస్సు ఏర్పాటు చేయనున్నట్లు డాక్టర్ పరికిపండ్ల అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర ప్రతినిధులు సహజ, శుభ లతో పాటు అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే హసన్ పర్తి లో సిపిఐ బహిరంగ సభ.

ధర్మసాగర్ మే25(వుదయం ప్రతినిధి): హనుమకొండ జిల్లా హసన్ పర్తి గ్రామంలో సమాజంలో దోపిడీ పీడన వివక్షత లేని నవ్య సమాజం కొరకు భారత కమ్యూనిస్టు పార్టీ వర్గ పోరాటాన్ని కొనసాగిస్తుందని, దున్నేవానికి భూమి దక్కాలని, కూడు, గూడు, నీడ,ఉపాధి, ప్రతి ఒక్కరికి దక్కాలని 100 సంవత్సరాలుగా నిర్విరామ క్రియాశీల పోరాటాలను కొనసాగిస్తున్న విప్లవ పోరాటాల చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని నేదునూరి రాజమౌళి తెలిపారు. ఆదివారం రోజున నార్లాపురం వెంకన్న అధ్యక్షతన ముచ్చర్ల క్రాస్ రోడ్ వద్ద జరిగిన సమావేశమునకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో గుండ్ల సింగారం రాంపూర్,పెండ్యాల,శాయంపేట,వరకాల, భీమదేవరపల్లి, ఎలకతుర్తి,ప్రాంతాలలో పది సంవత్సరాలుగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వారికి నివాస స్థల పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేసినారు. నేడు హసన్పర్తి లో డాక్టర్ సోమశేఖర్ హాస్పటల్ నుండి ప్రభుత్వ హైస్కూల్ వరకు ప్రదర్శన నిర్వహించి హైస్కూల్లో సాయంత్రం 6 గంటలకు బహిరంగ సభ కర్రే బిక్షపతి హనుమకొండ జిల్లా సిపిఐ కార్యదర్శి అధ్యక్షతన జరుగుతుంది. ముఖ్య అతిథులుగా చాడ వెంకటరెడ్డి మాజీ ఎమ్మెల్యే జాతీయ కార్యవర్గ సభ్యులు,. తక్కల్లపల్లి శ్రీనివాసరావు రాష్ట్ర సిపిఐ సహాయ కార్యదర్శి హాజరగుచున్నారని తెలిపారు. సమావేశమునకు ముందు జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేయడం జరిగినది.



ఈ సమావేశంలో మైసయ్య, బుర్క రాజు,నర్లాపూర్ వెంకట్, ఎల్లయ్య, శ్రీనివాస్,పోశయ్య, రహీం పాషా తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగానీ విస్మరిస్తున్న కేంద్ర రాష్ట్ర పాలకులు

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ






దమ్మపేట, మే25(వుదయం ప్రతినిధి): మన దేశంలో నేడు వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉన్నదని ఇది అంతర్గతంగా మరియు బాహ్య ద్విముక దాడిని ఎదుర్కొంటుందని వీటిని పట్టించుకోకుండా మోడీ ప్రభుత్వం జాతీయ నూతన వ్యవసాయ మార్కెట్ బిల్లు, రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను తేవడం కోసం తీవ్రమైన ప్రయత్నం చేస్తుందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ అన్నారు. దమ్మపేట , వినాయక్ ఫంక్షన్ హాల్ లో జరిగిన అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏ ఐ యు కె ఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ మహాసభ జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న అధ్యక్షతన జరిగిన మహాసభలు వారు ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ రంగంలోకి విదేశీ పెట్టుబడులను దేశ కార్పొరేట్ల అపరిమిత ప్రవేశం భారతీయ వ్యవసాయాన్ని కార్పొరేటీకరణ చేయడం కోసం చిన్న సన్న కారు మధ్యతరగతి రైతులను మన వ్యవసాయ సార్వభౌమత్వాన్ని నాశనం చేయడం జరుగుతుందని వారు అన్నారు. రైతుల ప్రస్తుత బాధలు వేతలు మరియు ఆత్మహత్యలకు మూల కారణం బహుళ జాతి కంపెనీలు మరియు దేశీయ కార్పొరేట్లు మరియు గ్రామీణ భాగ్యవంతులు ముఖ్యంగా పెట్టుబడిదారీ దళారీల ప్రయోజనం కోసం రూపొందించబడిన మరియు అమలు చేయబడిన మోడీ ప్రభుత్వ విధానమేనని వారు స్పష్టంగా తెలియజేశారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి వి.ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన వాగ్దానాలు మరిచి రైతాంగానికి వెన్నుపోటు పొడిచిందని రాష్ట్రంలో కలిపి విత్తనాలు కల్తీ ఎరువులను ఇస్తున్న వాటిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని, ప్రభుత్వమే రైతాంగానికి ఎరువులు విత్తనాలు అందించాలని, అదేవిధంగా అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, వారు ప్రభుత్వం డిమాండ్ చేశారు. మహాసభ ప్రారంభం ముందు అరుణ పతకాన్ని సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్ర ఎంకన్న ఎగురవేయగా జిల్లా కార్యదర్శి కల్లూరు కిషోర్ అమరవీరుల సంతాపాని ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, కార్యదర్శివర్గ సభ్యులు అమర్లపూడి రాము, గోకినపల్లి ప్రభాకర్, నూపా భాస్కర్,అఖిలభారత ఐక్యరైతు సంఘం జిల్లా నాయకులు ధర్మ, కంగాల కన్నయ్య,ఈసం శంకర్, బానోత్ పంతులు, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు వీరబాబు, నకిరికంటి నాగేశ్వరరావు, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ( పి ఓ డబ్ల్యు ) కార్యదర్శి కెచ్చల కల్పన, తోడం దుర్గమ్మ, సావిత్రి అమర్లపూడి శరత్ , తదితరులు పాల్గొన్నారు....

# రాజీవ్ యువ వికాస ఇంటర్వ్యూ...



కోరుట్ల మే 25 (వుదయం ప్రతినిధి) రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు కార్పొరేషన్ వారిగా ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు ఇందులో భాగంగా ఆదివారం ఎస్సీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ ఏ మారుతి ప్రసాద్ తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ మారుతి ప్రసాద్ తో పాటు వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం



మధిర,మే25 (వుదయం ప్రతినిధి): ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతం అని నిర్వాహకులు తెలిపారు. ఆదివారం మధిర పట్టణంలోని జామియా మసీదు సమీపంలోని షాదీఖానా లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం ను ఖమ్మం నగరంకు చెందిన ఇండోకేర్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం విజయవంతం అయింది. ఈ శిబిరంలో చెస్ట్ ఫిజీషియన్, ఎండి, డాక్టర్ షేక్ ఫయాజ్ ఆస్పత్రి సిబ్బంది దగ్గు, అలర్జీ, ఆస్తమా, క్షయ, గురక, న్యూ మోనియా, ప్లూరల్ ఎఫ్యూలేషన్, సైనాట్టిస్, ఛాతి నొప్పి, షుగర్, నిద్ర సమస్యలు తో పాటు ఊపిరితిత్తుల సామర్థ్య పరీక్ష, గుండె పరీక్ష ఈసీజీ, బిపి తదితర రోగాలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ అధ్యక్షులు మౌలానా షేక్. ముజాహిద్ , ఉపాధ్యక్షులు షేక్. హుస్సేన్ , కార్యదర్శి షేక్ . మహమ్మద్ గౌస్ ఉద్దీన్ , మధిర మండల అధ్యక్ష కార్యదర్శులు షేక్ గాలిబ్, షేక్ సైదులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎండోకేర్ ఆస్పత్రి సిబ్బందికి డాక్టర్ షేక్ ఫయాజ్ లకు ముస్లిం ఐక్య సంఘం నాయకులు కృతజ్ఞతలు ప్రకటించారు.

# మరికల్ ల ప్రధానమంత్రి మన్ కి బాత్ వింటున్న ఎంపీ అరుణమ్మ



మరికల్ మే25(వుదయం ప్రతినిధి): మండలకేంద్రంలో ఆదివారం సీనియర్ బీజేపీ నాయకుడు నర్సింగ్ గౌడ్ ఇంట్లో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి మన్ కి బాత్ లైవ్ ప్రోగ్రాం లో పాల్గొన్న మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణమ్మ బీజేపి రాష్ట్ర నాయకులు నాగరాజు నామాజీ జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ మాజీ జిల్లా అధ్యక్షులు రతంగ్ పాండు రెడ్డి మరికల్ మండల అధ్యక్షుడు వేణుగోపాల్ వద్దే శ్రీరామ్ తో పటు అధిక సంఖ్యలో బీజేపి కార్యకర్తలు పాల్గొన్నారు

# కాళేశ్వరంలో సరస్వతీ పుష్కరాల ఏర్పాట్లు ప్రశంసనీయం

### రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

జయశంకర్ భూపాలపల్లి మే 25(వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం లో సరస్వతి పుష్కరాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఏర్పాట్లు చేయడం ప్రశంసనీయమని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు త్రివేణి సంగమంలో ఆదివారం పుష్కర స్నానం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దంపతులు ఆచరించి సరస్వతి ఘాట్ లో శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం సరస్వతి ఏక శిల విగ్రహాన్ని దర్శించుకున్నారు హైదరాబాద్ నుండి ఉ దయం 11.02 గంటలకు హెలికాప్టర్ ద్వారా కాళేశ్వరం చేరుకున్న గవర్నర్ దంపతులకు రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే పుష్ప గుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. పుష్కర స్నానానంతరం గవర్నర్ దంపతులు శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న గవర్నర్ దంపతులకు దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకట్ రావు స్వాగతం పలికారు. ఆలయ పూజారులు పరివట్టం, పూర్ణ కుంభం, మంగళ వాయిద్యాలతో స్వాగతం తెలిపారు.గవర్నర్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజారులు గవర్నర్ దంపతులకు ఆశీర్వచనం అందించి, శేష వస్త్రం, లడ్డు ప్రసాదం, చిత్రపటం పొంగలి మరియు అమ్మవారి జ్ఞాపికను బహూకరించారు. ఈ సందర్భంగా.రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుప్రతి రోజు సాయంత్రం నిర్వహిస్తున్న సరస్వతి నవరత్న మాల హారతి కార్యక్రమాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పుష్కర ఏర్పాట్లను గవర్నర్ పరిశీలించి అధికారులను అభినందించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేసిన ఏర్పాట్లు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సరస్వతి పుష్కరాలలో వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయడం ప్రశంసనీయమని అన్నారు గత 11 రోజుల నుండి పుష్కరాలు వైభవంగా జరుగుతున్నాయని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలు పుష్కర స్నానాలు ఆచరించాలని ఈ సందర్భంగా గవర్నర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార యంత్రాంగం తో పాటు సరస్వతి పుష్కరాల ఉ త్సవ కమిటీ డైరెక్టర్లు మంచినీళ్ల దుర్గయ్య, అశోక్, సీతయ్య, కాళేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ కోట రాజబాబు, తోపాటు అధికారులు నాయకులు పాల్గొన్నారు.



# తల్లిదండ్రులను పోషించని కొడుకులకు కౌన్సిలింగ్...

జగిత్యాల మే 25 (వుదయం ప్రతినిధి) కన్న తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకు



లకు వారి కోడళ్లకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ అధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ బాగోగులు చుసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు ఆదివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రం కు జిల్లాలోని జగిత్యాల పట్టణ మేడిపల్లి కథలపూర్ గొల్లపల్లి వెల్గటూర్ వెల్గటూర్ మండలాలకు చెందిన ఆ కొడుకులను కోడళ్లను ఆ వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్థన పై పిలిపించి వయోవృద్ధుల చట్టం పై హరి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు ఈకౌన్సిలింగ్ లో జగిత్యాల పట్టణానికి చెంది వరంగల్ లో పని చేస్తున్న కారుణ్య నియామక ఉద్యోగి గోనెల ప్రకాష్ నిజామాబాద్ లో ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న కుంటమల్ల సురేష్ లకు కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన జగిత్యాల పట్టణంలో వృత్తి పనులు చేసుకుంటూ జీవిస్తున్న కంటే ప్రభాకర్ మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన జగిత్యాల్ లో నివసిస్తున్న లక్కుమల్ల వెంకటేష్ వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన అరిగళ్ల మురళి లు ఉన్నారు కన్న కొడుకులు తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురి చేస్తే రెవెన్యూ డివిజనల్ అధికారి అయిన వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ 6 మాసాలకు పైగా జైలు శిక్ష జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని మాయ మాటలతో బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉందని కారుణ్య నియామక ఉద్యోగులు తమ తల్లిని కుటుంబ సభ్యులను నిరాదరిస్తే వారు చేసే ఉద్యోగం నుంచి నియామక ఉత్తర్వులు అధికారి వారిని ఉద్యోగం నుంచి సస్పెన్షన్ ఆ తర్వాత ఉద్యోగం నుండి తొలగించే అధికారం ఉందని కౌన్సిలింగ్ చేయడంతో ఆ కొడుకులు కోడళ్లు సమ్మతించి ఒప్పంద పత్రాలు రాసిచ్చారు ఈ కౌన్సిలింగ్ అనంతరం ఆ కొడుకులు కోడళ్లకు సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ తరుపున భోజన సౌకర్యం కల్పించారు ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ తో పాటు ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం వెల్గుల ప్రకాష్ రావు బైరి రాధ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ నాయకుడు ధారా బాలరాజు గుండెపోటుతో మృతి

### దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కమల్లు నందిని



మధిర,మే25 (వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మధిర మండల %ఎస్సీ సెల్ అధ్యక్షులు ధారా బాలరాజు(52) ఆదివారం ఉదయం గుండెపోటుతో తుది శ్వాస విడిచారు. ఆదివారం ఉదయం ద్విచక్ర వాహనంపై ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో బండిమీద నుండి కింద పడినట్లు సమాచారం. దీనిని గమనించి హుటాహుటిన కుటుంబ సభ్యులు స్థానికులు మధిరలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు తెలిసింది.మృతి చెందిన విషయం తెలుసుకున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని హుటాహుటిన హైదరాబాద్ నుంచి ఆతుకూరు గ్రామం చేరుకొని బాలరాజు పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబాన్ని అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. పలువురు ఆయన రాజకీయ జీవితం గురించి మాట్లాడుతూ ఆత్కూరు గ్రామంలో ఆర్.ఎం.పి వైద్యునిగా జీవన ప్రస్థానాన్ని ప్రారంభించి కొనసాగించిన దారా బాలరాజు సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. తొలుత మాజీ కేంద్రమంత్రి ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి అనుచరునిగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఈయన, ఆ తర్వాత 2009 నుండి మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు ముఖ్య అనుచరులుగా కొనసాగుతున్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీలో పదవి చేపట్టిన ఎస్సీ సెల్ మండల బాధ్యతలు నేటి వరకు ఆయనే కొనసాగిస్తుండడం విశేషం. డిప్యూటీ సీఎం అనుచరునిగా కోట్ల రూపాయల నిధులతో ఆత్కూరు గ్రామ అభివృద్ధిలో, పార్టీ విస్తరణలో ప్రజా సంక్షేమ పథకాల అమల్లో నాయకునిగా ప్రజల మధ్య ప్రతినిధిగా తనకంటూ ప్రత్యేకతను సాధించుకున్నారు. మధిర మండలంలో జరిగే పార్టీ కార్యకలాపాలలో తాను పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులలో ఒకనిగా తన స్థానాన్ని పదిల పరుచుకున్నారు. దారా బాలరాజు మృతి చెందడన్న వార్త కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఆత్కూరు గ్రామంలో ఆయన కుటుంబంలో విషాద ఛాయలు నింపాయి. ఈయనకు భార్య ఇరువురు కుమారులు ఉ న్నారు.దారా బాలరాజు ఆకస్మిక మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు. మండల పట్టణ పార్టీ కమిటీ బాధ్యులు సూరంశెట్టి కిషోర్ రమణ గుప్తా, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నిడమానూరు వంశీ, మాజీ జెడ్పిటిసి సూరం శెట్టి నాగభూషణం, కర్నాటి రామారావు,పాటిబండ్లసత్యంబాబు, అద్దంకి రవి, మల్లాది వాసు, రంగా హనుమంతరావు లతో పాటు పలువురు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. పార్టీకి సంబంధించి నాయకులుకోనా ధని కుమార్, శీలం వెంకటరెడ్డి, మిరియాల కాశి విశ్వేశ్వర రావు, తలుపుల వెంకటేశ్వర్లు, చైతన్యవర్ధ చక్రి,మునుగోటి వెంకటేశ్వర్లు, అనిల్ కుమార్ నెహ్రూ,కటివేద సుధాకర్ తో పాటు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు గ్రామస్తులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించిన వారిలో ఉన్నారు. ఆత్కూరు గ్రామంలో ఆయన నివాసం వద్ద విషాద ఛాయలు నెలకొన్నాయి.

# దిశ దిన కార్యక్రమం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

### మెచ్చా నాగేశ్వరరావు

అన్నపురెడ్డిపల్లి మే 25 :(వుదయం ప్రతినిధి) అన్నపురెడ్డిపల్లి మండలంలోని కట్టుగూడెం గ్రామంలో మాయర అంజమ్మ. దశ దిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు. వారి వెంట వగ్గెల పూజ,భార రాంబాబు,రామకృష్ణ,హనుమంత్,యాకుబ్ పాషా,బాదుషా,సైదా తదితరులు ఉన్నారు...



# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన అధికారులు

చెన్నూరు, మే (ఎ.ఎం.ఎస్): కుంటల మండలంలోని పెంచికల్పాడ్ గ్రామంలోని అర్ధాంతరంగా నిలిచిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను తాహాశీల్దార్ కమాన్ సింగ్, ఎంపీడీవో లింబాద్రి శనివారం పరిశీలించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్లీట్ చేసి ఇవ్వాలని లేదా వాటి స్థానంలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి ఇవ్వాలని లబ్దిదారులు గ్రీవెన్స్ లో కలెక్టర్ దరఖాస్తు చేసుకోగా కలెక్టర్ ఆదేశాల మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించడం జరిగిందన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే ఉక్కుపాదం మోపుతాం

భద్రాచలం, మే (ఎ.ఎం.ఎస్): బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలో ఇసుక అక్రమ రవాణా జరిగితే వారి పై ఉక్కుపాదం మోపుతామని రెవెన్యూ అధికారులు తెలియజేశారు. సారపాక గ్రామంలో రాత్రులు ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న విషయం తెలుసుకొని శనివారం రెవెన్యూ సిబ్బందితో బ్రిడ్జి కిందకు వెళ్లే దారిలో జేసీబీని తీసుకువెళ్ళి ట్రాక్టర్లు తిరగకుండా గాడి కొట్టించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఎలాంటి పర్మిషన్ లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నవారు పట్టుబడితే వారిపై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని తెలియజేశారు.

# ఉపాధి శిక్షణ అధికారిగా జితేందర్!



హనుమకొండ, మే 25(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో ఉపాధి, శిక్షణ కేంద్రం( ప్లేస్మెంట్ సెల్) అధికారిగా డాక్టర్ లాదెల్ల జితేందర్ ను నియమిస్తూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుంకరి జ్యోతి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జ్యోతి మాట్లాడుతూ కళాశాలలో నిర్వహిస్తున్న ఉపాధి కల్పన, శిక్షణ కేంద్రం ద్వారా వివిధ పోటీ పరీక్షలకు శిక్షణ ఇప్పించడం, వివిధ కంపెనీలలో ఉ ద్యోగ కల్పన చేపట్టుటకు ఈ కేంద్రం ఎంతగానో దోహదపడుతుందని కళాశాల విద్యార్థులు వివిధ కంపెనీలలో జరుగు ఇంటర్వ్యూలకు వెళ్లే ముందు శిక్షణ ఇప్పించడం ప్రధాన ఉద్దేశంతో కేంద్రం ఏర్పాటు చేశామని ప్రిన్సిపల్ జ్యోతి తెలిపారు. ఉపాధి కల్పన అధికారిగా నియమించబడిన జితేందర్ ను కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, అధ్యాపకులు, విద్యార్థులు సిబ్బంది అభినందించారు.

## సీఎం సహాయ నిధి కింద ఎల్ఓసిఅందజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే







దేవరకద్ర నియోజకవర్గమే25వుదయం ప్రతినిధి): కొత్తకోట మండల కేంద్ర పరిధిలోని సందేపల్లి గ్రామానికి చెందిన తెలుగు రేణుక కు ఆదివారం సీఎం సహాయ నిధి కింద రెండు లక్షల 50 వేల రూపాయలు ఎల్ఓసి నిమ్స్ హాస్పిటల్లో న్యూరో ఆపరేషన్ గురించి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ క్యాంపు



మరికల్ మండల కేంద్రంలోని ఇబ్రహీంపట్నం గ్రామంలో చత్రపతి శివాజీ సేవా అద్వర్యంలో సమ్మరీ ఇంగ్లీష్ క్యాంపు కార్యక్రమాన్ని ప్రారంభించారు కార్యక్రమాన్ని అనిల్ కుమార్ సమావేశంలో మాట్లాడుతూ వేసే కాలంలో విద్యార్థులకు ఇంగ్లీషులో ధారాళంగా మాట్లాడాలని మరియు ఇతర దేశాలు వెళ్లేటప్పుడు విద్యార్థులు ఇంగ్లీషు మాట్లాడడానికి ఇబ్బందులకు గురవుతారని అందుకోసం పేద విద్యార్థుల కోసం ఉచిత క్యాంపు కార్యాలయం నిర్వహించామని ఆయన అన్నారు ఈ కార్యక్రమానికి కోయిలకొండ రఘు డి శివ నాగరాజు కృష్ణ అశోక్ శ్రీకాంత్ ఎస్ శివ తో పాటు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు

## అండర్ పాసింగ్ ఏర్పాటు కోసం కిషన్ రెడ్డిని కలిసిన బిజెపి నాయకులు



చిట్యాల మే 25(వుదయం ప్రతినిధి)బీ నల్గొండ జిల్లా, చిట్యాల పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ నిర్మాణంలో భాగంగా బస్టాండ్ సమీపంలో, వనిపాకల రోడ్డులో అండర్ పాస్ నిర్మించాలని కోరుతూ కేంద్రం బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఆయన సానుకూలంగా స్పందించి మెనూ వెంటనే జీఎం నాగేశ్వరావుతో చరవాణిలో మాట్లాడి ప్రజల సౌకర్యార్థం అండర్ పాసింగ్ ఏర్పాటు చేయాలని అప్పటివరకు ఫ్లైఓవర్ నిర్మాణ పనులు తాత్కాలికంగా నిలుపుదల చేసి సమస్యను పరిష్కరించాలని ఆయునకు వివరించడం జరిగింది. సమస్య పరిష్కరించేందుకు తప్పక కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర నాయకులు రుద్రవరం లింగస్వామి, బిజెపి నాయకులు కందాటి చంద్రారెడ్డి, ముక్కామల పరమేష్, ఘటోజు నరేంద్ర చారి, అఖిలపక్ష నాయకులు ప్రజలు ఆగు అశోక్, గంజి శ్రీరామ్, కే వెంకన్న, గద్దం గోవర్ధన్, జిల్లా విజయ్, తదితరులు పాల్గొన్నారు

# జాతర మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా





ములకలపల్లి, మే25వుదయం ప్రతినిధి ): అశ్వారావుపేట నియోజకవర్గం,ములకలపల్లి మండలం చౌటుగూడెం గ్రామం లో శ్రీశ్రీశ్రీ వీర్ల అంకమ్మతల్లి,నాగులమ్మ తల్లి,రాజు గొడుగులు జాతర మహోత్సవంలో కమిటీ వారి ఆహ్వానం మేరకు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అశ్వారావుపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఈ సందర్భంగా మెచ్చా నాగేశ్వరరావు ను ఆలయ కమిటీ శాలువాతో సత్కరించారు.అనంతరం భగత్ సింగ్ నగర్ లో నల్లబెల్లి వెంకటేశ్వర్లు గారికి ఇటీవలే ప్రమాదం జరిగి చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జడ్పిటిసి సున్నం నాగమణి,మండల పార్టీ అధ్యక్షులు మొరంపూడి అప్పారావు,ఊకె రవి,మాజీ సర్పంచ్ కీసరి శ్రీనివాస్,సత్యనారాయణ,తానం కృష్ణ,మండల యువజన విభాగం అధ్యక్షుడు తాటి ప్రవీణ్,ఏసుపాక వెంకటేశ్వర్లు,గడ్డం బాబు రావు,తమ్మిశెట్టి శ్రీను,మీడియం మహేష్,రవి,వాడే రాములు,శివ కృష్ణ,శివ,తాళ్ళ శ్రీను,కంపాటి సొందు,దేవస్వామి,తదితరులు ఉన్నారు.

# మరుపురాని రోజులు .. చిన్ననాటి జ్ఞాపకాలు

**ఆనాటి మధుర స్మృతులు ఎన్నెన్నో**

**చిన్ననాటి జ్ఞాపకాలను నెమరుసుకున్న పూర్వ విద్యార్థులు**

**37 సంవత్సరాల అపూర్వ కలయిక**




నాగర్ కర్నూల్ మే 25(వుదయం ప్రతినిధి) కుల మతాలకతీతంగా ఒకే ప్రభుత్వ పాఠశాలలో నేను నువ్వు అనే భేదం లేకుండా ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు చదివిన రోజులు ప్రతి ఒక్కరి జీవితంలో తీపి జ్ఞాపకాలుగా నిలిచిపోతాయి. అందులో భాగంగా ఆదివారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని తూడుకుర్తి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన 1987 –1988 పూర్వ విద్యార్థులు 37 సంవత్సరాల తర్వాత చదివిన పాఠశాలలో కలుసుకొని ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకొని తమకు చదువు చెప్పిన గురువులను సన్మానించడం ఒకే ఎత్తు అయితే, ఆ రోజుల్లో చదివిన పాఠశాల గదిలో కూర్చుని ఉపాధ్యాయుల అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పడంతో గత రోజులు గుర్తుకొచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు.ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతోమంది స్నేహితులు వచ్చి పోతూ ఉంటారు కానీ పదవ తరగతి వరకు చదివిన స్నేహితుల వారి స్నేహం స్వచ్ఛమైన స్నేహమని ఆ స్నేహం చిరస్థాయిగా నిలిచిపోతుందని గుర్తు చేసుకున్నారు. అనంతపురం ఈరోజు ఈ స్థాయిలో ఉన్నామంటే ఆ రోజు తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులే కారణమని గుర్తు చేసుకున్నారు. ఈరోజు తోటి విద్యార్థులను కలుసుకోవడం విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి సహపంతి భోజనాలను చేశారు అనంతరం తోటి విద్యార్థులు ప్రభుత్వ ఉపాధ్యాయులైన సందర్భంగా అంబ శంకర్ ,సుధాకర్ కు శాలువాతో తోటి విద్యార్థులు సన్మానం చేశారు,ఈ కార్యక్రమం ఇంత విజయవంతం కావడానికి కారణం కరుణాకర్ రెడ్డి, ఉత్తం రెడ్డి, శైలజ, మల్లెల లత, గోవర్ధన్, చాంద్ పాషా, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బుచ్చారెడ్డి, హనుమంత్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రంగారెడ్డి ,రాములు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 50లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యేనాయిని, కార్పొరేటర్ మామిండ్ల రాజు



హనుమకొండ, మే 25(వుదయం జిల్లా ప్రతినిధి) : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 31 వ డివిజన్, న్యూ శాయంపేట, నంది హిల్స్ సిసి రోడ్లు ,డ్రైనేజీల కొరకు సుమారు 50 లక్షలతో అభివృద్ధి పనులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కార్పొరేటర్ మామిండ్ల రాజు తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి ప్రతి గల్లి గల్లి తిరుగుతూ... కాలనీవాసుల వాసుల సమస్యలను క్షుణ్ణంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కార్పొరేటర్ మామిండ్ల రాజు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని చెప్పిన ప్రతి హామీ అమలు చేసే తీరుతామని పనులను నిర్ణీత సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలనీ గుత్తేదారు ,అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం తో ముందుకెళుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ప్రతి హామీని తీర్చే విధంగా రూపకల్పన చేశారని ఇప్పటికే 90 శాతం హామీలు అమలులోకి వచ్చాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాలనీ ప్రెసిడెంట్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయులు అరెస్ట్.

**20వేల 150 రూపాయలు నగదు 4 సెల్ ఫోన్లు 3 బైకులు స్వాధీనం.**

**ఎస్ఐ రఘుపతి.**

ఖానాపురం మే25వుదయం ప్రతినిధి): మండలంలోని ధర్మరావుపేట గ్రామంలోని క్వారీల వద్ద కొంత మంది పేకాట ఆడుతున్నారని పక్క సమాచారం మేరకు ప్రొబేషనరీ ఎస్ఐ పి పవన్ ఆధ్వర్యంలో పోలిస్ సిబ్బందితో వెళ్లి పేకాట ఆడుతున్న 5 గురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి 20వేల 150 రూపాయల నగదు, 4 సెల్ ఫోన్లు, 3 బైక్ లను స్వాధీనం చేసుకుని కేసుకొని వారిపై నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ సిహెచ్ రఘుపతి తెలిపారు. పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులు బుద్దె తిరుపతి, మేడి సమ్మయ్య, లింగాల రాములు, కాసోజు మల్లయ్య, బానోత్ అనిల్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ మాట్లాడుతూ మండలంలోని 21 గ్రామపంచాయతీ పరిధిలోని పేకాట ఆడిన బెట్టింగ్ లో పాల్గొన్న గంజాయి గుట్కా మారకద్రవ్యాల జోలికి వెళ్ళిన అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్య తీసుకుంటామని మండల ప్రజలను స్థానిక ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్స్ వీరస్వామి, రమేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ములకలపల్లి మండలంలో ఎమ్మెల్యే జారె పర్యటన

**వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం**





ములకలపల్లి, మే25వుదయం ప్రతినిధి): అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ములకలపల్లి మండలం తాళ్లపాయి పంచాయతీ రింగిరెడ్డిపల్లి గ్రామంలో స్థానిక గ్యాంగ్ వార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా టోర్నమెంట్ ప్రారంభోత్సవాన్ని శుభారంభం చేసిన ఆయన మాట్లాడుతూ యువత శారీరకంగ మానసికంగా దృఢంగా తయారవ్వాలంటే క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు క్రీడల ద్వారా స్నేహబంధాలు క్రమశిక్షణ పట్టుదల పెంపొందుతాయని పేర్కొన్నారు ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటోందని గ్రామీణ స్థాయిలో ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి టోర్నమెంట్లు కీలకం అని తెలిపుతూ నిర్వాహకులను అభినందించారు అదేవిధంగా గ్రామీణ యువత చెడు వ్యాసనాల వైపు వెళ్లకుండా ఆటలతో పాటు విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు గ్రామీణ స్థాయి యువతీయువకులకు విద్యా ఉద్యోగ ఉపాధి రంగాలలో ప్రభుత్వం నుంచి ఎల్లపుడు ప్రోత్సాహం అందిస్తామన్నారు గ్యాంగ్ వార్ సభ్యులు సామజిక సేవాకార్యక్రమాలను చేపట్టి మండల ప్రజలను చైతన్యవంతులుగా తయారు చేయాలన్నారు గ్యాంగ్ వార్ యూత్ సభ్యులకు ప్రోత్సాహం అందిస్తానని పేర్కొన్నారు మండల కేంద్రంలో జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ రోడ్ డివైడింగ్ పనులతోపాటు పలు గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు పర్యటనలో భాగంగా చౌటిగూడెం గ్రామంలో వైభవంగా జరుగుతున్న అంకమ్మ అమ్మవారి జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు వీకే రామవరం గ్రామంలో విధ్యుత్ షాక్ తో అకాల మరణం చెందిన కోర్స అరవింద్ గారి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు పార్టీ పరంగా సహాయం అందిస్తానని భరోసా ఇచ్చారు పూసుగూడెం గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన తేజావత్ నంద గారిని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్, మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి , మాజీ సర్పంచులు కారం సుధీర్ కుమార్ , సున్నం సుధాకర్ , నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పాలకుర్తి సుమిత్ , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొడిమే వంశీ , శనగపాటి రవి , కోండ్రు సుందర్ రావు ,

గడ్డం రాములు, కీసరి సమ్మయ్య, మడకం చిరుమప్ప , కుంజా రవి , పత్తిలాల్ , శ్రీను,తదితరులు పాల్గొన్నారు

# కరాటే బెల్టుల ప్రధానోత్సవం

**. మాంక్స్ కరాటే అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు నాగరాజు గౌడ్**



కరాటే మాస్టర్ నీరటి కుమార్వెల్దండ మే 25 (వు దయం0 ప్రతినిధి) పుట్టినగడ్డ రుణం తీర్చుకోవాలనుకోవడం ఉత్తముని లక్షణమని,యుద్ధ విద్య కరాటే ప్రతి ఒక్కరికి ఎంతో అవసరమని మాంక్స్ మార్షల్ ఆర్ట్స్ కరాటే అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు నాగరాజుగౌడ్, కరాటే మాస్టర్ నీరటి కుమార్ లు అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా,వెల్దండ మండలం, కొట్ర గ్రామంలో కరాటే మాస్టర్ నీరటి కుమార్ పర్యవేక్షణలో శిక్షణ పొందిన పవన్, అఖిరా,జత్విన్ ,వసంత్ కుమార్, రిత్విక్ గౌడ్, ఆరాధ్య లకు ఆరంజ్ బెల్టులు అందజేయగా నవ్య,యశశ్విత, ప్రణయ్ ,శశాంక్ ,నితీష్,విద్యాదిత్య , మహతి లకు గ్రీన్ బెల్టులు ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. గౌరవ అధ్యక్షుడు నాగరాజు గౌడ్ తో పాటు సీఆర్పీ ఆంజనేయులు, అశోక్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు బెల్టులు అందజేశారు.మాస్టర్ కుమార్ తన సొంత ఖర్చులతో పురిటి గడ్డ ఋణం తీర్చుకునే దిశగా ఉచితంగా కరాటే నేర్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాగేష్ గౌడ్,విద్యార్థులు ఉన్నారు.

# నేడే సిపిఐ బహిరంగ సభ.!

**అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయండి**

**ఆహ్వాన సంఘం అధ్యక్షులు నేదునూరి రాజమౌళి**



హసన్ పర్తి, మే 25(వుదయం జిల్లా ప్రతినిధి) : సమాజంలో దోపిడీ పీడన వివక్షత లేని నవ్య సమాజం కొరకు భారత కమ్యూనిస్టు పార్టీ వర్గ పోరాటాన్ని కొనసాగిస్తుందని, దున్నేవానికి భూమి దక్కాలని, కూడు,

గూడు, నీడ,ఉపాధి, ప్రతి ఒక్కరికి దక్కాలని 100 సంవత్సరాలుగా నిర్విరామ క్రియాశీల పోరాటాలను కొనసాగిస్తున్న విప్లవ పోరాటాల చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని నేదునూరి రాజమౌళి తెలిపారు. ఆదివారం రోజున నార్లాపురం వెంకన్న అధ్యక్షతన ముచ్చర్ల క్రాస్ రోడ్ వద్ద జరిగిన సమావేశమునకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో గుండ్ల సింగారం రాంపూర్,పెండ్యాల,శాయంపేట,పరకాల, భీమదేవరపల్లి, ఎలకతుర్తి,ప్రాంతాలలో పది సంవత్సరాలుగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వారికి నివాస స్థల పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేసినారు. నేడు హసన్పర్తి లో డాక్టర్ సోమశేఖర్ హాస్పటల్ నుండి ప్రభుత్వ హైస్కూల్ వరకు ప్రదర్శన నిర్వహించి హైస్కూల్లో సాయంత్రం 6 గంటలకు బహిరంగ సభ కర్రే బిక్షపతి హనుమకొండ జిల్లా సిపిఐ కార్యదర్శి అధ్యక్షతన జరుగుతుంది. ముఖ్య అతిథులుగా చాడ వెంకటరెడ్డి మాజీ ఎమ్మెల్యే జాతీయ కార్యవర్గ సభ్యులు,. తక్కల్లపల్లి శ్రీనివాసరావు రాష్ట్ర సిపిఐ సహాయ కార్యదర్శి హాజరగుచున్నారని తెలిపారు. సమావేశమునకు ముందు జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సమావేశంలో మైసయ్య, బుర్క రాజు,నర్లాపూర్ వెంకట్, ఎల్లయ్య, శ్రీనివాస్,పోశయ్య, రహీం పాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గ్రామ పాలన అధికారి పరీక్ష...

**జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**

**149 మంది గాను 142 మంది అభ్యర్థులకు హాజరు...**

జగిత్యాల 25 మే 25 (వుదయం ప్రతినిధి) గ్రామ పాలన అధికారి రాత పరీక్ష 2025 ఆదివారం ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ తెలిపారు జగిత్యాల జిల్లాకు సంబంధించి లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 149 అభ్యర్థులకు గాను 142 మంది అభ్యర్థులు హాజరై పరీక్ష రాశారు 7 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు ఇంతకుముందు రెవెన్యూ శాఖలో పని చేసిన వీఆర్వోలు వీఆర్ఏలు గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్షను రాశారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు సంబంధిత అధికారులు సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు

# బిజినెస్

## ఈ టాటా నుంచి
## మరో ప్రీమియం హ్యాచ్‌బ్యాక్..




కొత్త ఆల్ట్రోజ్ ఫేస్‌లిఫ్ట్ కోసం బుకింగ్‌లు వచ్చే నెల జూన్ 2 నుండి ప్రారంభమవుతాయి. అయితే వాహనం డెలివరీ ఎప్పుడు ప్రారంభమవుతుందనే దానిపై కంపెనీ ఇంకా ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. టాటా మోటార్స్ ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ ఆల్ట్రోజ్ ఫేస్‌లిఫ్ట్ మోడల్ లాంచ్ అయింది. ఈ వాహనం 2020 లో కస్టమర్ల కోసం ప్రారంభించింది. ఇప్పుడు ఈ ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ దాని మొదటి ప్రధాన అప్‌డేట్‌తో వస్తోంది. కొత్త ఆల్ట్రోజ్ కొత్త డిజైన్, కొత్త ఫీచర్లతో ప్రారంభించింది. ఈ కారులో స్మార్ట్, ప్యూర్, క్రియేటివ్, అకంప్లిష్డ్ ఎస్ మరియు అకంప్లిష్డ్ ప్లస్ ఎస్ అనే ఐదు వేరియంట్లు విడుదలయ్యాయి. భద్రత కోసం టాటా మోటార్స్ నుండి వచ్చిన ఈ ప్రీమియం హ్యాచ్‌బ్యాక్‌లో 6 ఎయిర్‌బ్యాగులు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్, సీట్ బెల్ట్ రిమైండర్‌తో కూడిన 3 పాయింట్ల జు= వంటి ప్రత్యేక లక్షణాలు ఉన్నాయి. దీనితో పాటు, ఈ కారులో స్మార్ట్ డిజిటల్ స్టీరింగ్ వీల్, రిమోట్ కీలెస్ ఎంట్రీ, ఆల్ డోర్ పవర్ విండోస్, మల్టీ డ్రైవ్ మోడ్‌లు, ఐడిల్ స్టార్ట్/స్టాప్ వంటి ఫీచర్లను కంపెనీ అందించింది. 12.8 సెకన్లలో 0 నుండి 100 కి వేగవంతం అయ్యే కొత్త టాటా ఆల్ట్రోజ్ ఫేస్‌లిఫ్ట్ మోడల్, 200 చీఎ టార్క్ ఉత్పత్తి చేసే 1.2-లీటర్ రెవోట్రాన్ పెట్రోల్ ఇంజిన్‌తో శక్తిని పొందుతుంది. ఈ కారును 5 స్పీడ్ మాన్యువల్, 5 స్పీడ్ ఆటోమేటిక్ 6 స్పీడ్ డ్యూయల్ క్లచ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఎంపికలతో కొనుగోలు చేయవచ్చు. 5 రంగుల ఎంపికలలో ప్రారంభించిన కొత్త టాటా ఆల్ట్రోజ్ పెట్రోల్, డీజిల్ వేరియంట్లలో 345 లీటర్ల బూట్ స్పేస్ ఉంటుంది. అయితే జచీ+ వేరియంట్ 210 లీటర్ల బూట్ స్పేస్ కలిగి ఉంటుంది. ఇప్పుడు ఆల్ట్రోజ్ కొత్త ఫ్రంట్ గ్రిల్, కొత్త ఫ్రంట్ బంపర్, డ్యూయల్ టోన్ 16 అంగుళాల అల్లాయ్ వీల్స్, ఫ్లష్ డోర్ హ్యాండిల్స్ (సెగ్మెంట్‌లో మొదటిది) తో అందుబాటులో ఉంటుంది. ఈ కారులో జంట 10.25 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, నావిగేషన్ మ్యాప్ వ్యూతో కూడిన డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్ ఉంటాయి.

## ఐటీఆర్ ఫైల్ చేస్తున్నారా?




పరిమితికి మించి ఆదాయం పొందుతున్న వారందరూ ప్రభుత్వానికి ఆదాయపు పన్ను చెల్లించాలి. రాబడి వచ్చే వ్యక్తులు, కంపెనీలు, సంఘాలు.. ఇలా అన్నింటికీ ఈ నిబంధన వర్తిస్తుంది. ఆ ఏడాదిలో సంపాదించిన ఆదాయ వివరాలు తెలియజేస్తూ ఆదాయపు పన్ను శాఖకు ఐటీఆర్ (ఇన్ కంట్యాక్స్ రిటర్న్స్) దాఖలు చేయాలి. ఆ శాఖ అధికారులు దాన్ని పరిశీలించి, మీ కట్టాల్సిన పన్నును నిర్ధారణ చేస్తారు. 2024-25 సంవత్సరానికి సంబంధించిన ఐటీఆర్ ను జూలై 31లోగా సమర్పించాలి. దీని కోసం ఐటీఆర్ 1 నుంచి 7 వరకూ వివిధ రకాల ఫారాలు ఉంటాయి. ఈ నేపథ్యంలో ఎవరు ఏ ఐటీఆర్ ఫారం సమర్పించాలో ఇప్పుడు తెలుసుకుందాం. మన దేశంలో ఆదాయపు పన్ను చెల్లింపుదారు లకు ఏడు రకాల ఐటీఆర్ ఫారాలను ఆదాయపు శాఖ అందుబాటులోకి తీసుకువచ్చింది. వ్యక్తుల నుంచి కంపెనీల వరకూ కేటగిరీల వారీగా వీటిని వినియోగించాలి. ముఖ్యంగా తాము ఏ ఫారం సమర్పించాలో చెల్లింపుదారులకు తెలియాలి. దీని వల్ల సకాలంలో ఐటీఆర్ దాఖాలు చేయడంతో పాటు, తిరస్కరణకు గురయ్యే ప్రమాదం తప్పుతుంది. జీతం పొందే ఉద్యోగులు, ఫీలాన్సర్లు, నిపుణులు తమ ఆదాయానికి అనుగుణంగా పన్ను కట్టాలి. వీరిని జనరల్, సీనియర్ (60-80 ఏళ్లు), సూపర్ సీనియర్ (80 ఏళ్లకు పైగా)గా విభజించారు. వీరిలో రూ.50 లక్షల వరకూ జీతం రూపంలో ఆదాయం పొందే వారు ఐటీఆర్-1 (సహజ్), మూలధన లాభాలు, బహుళ ఆస్తులున్న వారు ఐటీఆర్-2, వ్యాపారం, ప్రొఫెషన్ నుంచి ఆదాయం వచ్చే వారు ఐటీఆర్-3, అలాగే సెక్షన్లు 44ఏడీ, 44ఏడీఏ, 44 ఏఈ కింద ఊహాజనిత ఆదాయం కోసం ఐటీఆర్-4 (సుగమ్)ను దాఖాలు చేయాలి. హెచ్ యూఎఫ్ అంటే అవిభక్త కుటుంబం అని అర్థం. దీన్ని చట్టం ద్వారా ఏర్పాటు చేశారు.

# యూపీఐ లావాదేవీలతో క్రెడిట్ కార్డులకు బైబై

ప్రస్తుత కాలంలో డిజిటల్ చెల్లింపులు విపరీతంగా పెరిగిపోయాయి. రోడ్డు పక్కన ఉండే చిన్న బడ్డీ కొట్టు నుంచి ఫైవ్ స్టార్ హోటళ్ల వరకూ అన్నిచోట్లా ఇవి పనిచేస్తున్నాయి. చిల్లర సమస్య లేకపోవడం, చాలా ఈజీగా చెల్లింపులు జరగడంతో ప్రతి ఒక్కరూ ఈ విధానాన్ని అనుసరిస్తున్నారు. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ ఫేస్ (యూపీఐ) ద్వారా స్మార్ట్ ఫోన్ ఉపయోగించి చాలా సులువుగా వీటిని జరపొచ్చు. ఈ నేపథ్యంలో యూపీఐ ద్వారా చెల్లింపులు జరిపే వారికి ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. క్రెడిట్ కార్డు ద్వారా జరిపే చెల్లింపుల కంటే చౌకగా మార్చాలని ప్రయత్నిస్తోంది. మన దేశంలో క్రెడిట్ కార్డుల వినియోగం బాగా ఎక్కువగా ఉంటుంది. నిర్ణీత ఆదాయం పొందే వారందరికీ వివిధ బ్యాంకులు వీటిని మంజూరు చేస్తున్నాయి. క్రెడిట్ కార్డులపై అనేక రాయితీలు కూడా ఇస్తున్నాయి. ఈ నేపథ్యంలో చాలామంది క్రెడిట్ కార్డుల ద్వారా షాపింగ్ చేస్తున్నారు. అయితే క్రెడిట్ కార్డుల ద్వారా లావాదేవీలు జరిపితే ఆ వ్యాపారుల నుంచి 2 నుంచి 3 శాతం మేర మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్)ను వసూలు చేస్తారు. ఉదాహరణకు మీరు క్రెడిట్ కార్డు ఉపయోగించి వంద రూపాయల వస్తువు కొన్నారు. ఆ మేరకు వ్యాపారస్తుడికి డబ్బులు చెల్లించారు. ఆ లావాదేవీ కారణంగా వ్యాపారులు 2 నుంచి 3 రూపాయాలను ఎండ్షీఆర్ గా చెల్లించాలి. చాలా సందర్భాల్లో వ్యాపారులే ఆ ఖర్చును భరిస్తారు. కొందరైతే కొనుగోలుదారుడి నుంచే వసూలు చేస్తారు. కానీ యూపీఐ చెల్లింపుల ద్వారా అలాంటి చార్జీలు




ఉండవు. యూపీఐ ద్వారా చెల్లింపులు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను నేరుగా కొనుగోలుదారుడికే అందించడానికి వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వశాఖ ఒక యంత్రాగాన్ని అన్వేషిస్తోంది. అది సక్రమంగా అమలైతే యూపీఐ యూజర్లకు మరింత ప్రయోజనం కలుగుతుంది. తద్వారా క్రెడిట్ కార్డుతో వంద రూపాయలతో కొనుగోలు చేసే వస్తువును యూపీఐ ద్వారా రూ.98కే పొందవచ్చు. దీని కారణంగా యూపీఐ లావాదేవీలు మరింత పెరిగే అవకాశం కలుగుతుంది. ఈ-కామర్స్ సంస్థలు, పేమెంట్ సేవా ప్రొవైడర్లు, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ పీసీఐ), ఆర్థిక సేవల విభాగం (డీఎఫ్ఎస్), వినియోగదారుల సంఘాలతో వినియోగదారుల మంత్రిత్వ శాఖ చర్యలు జరపనుంది. జూన్ లో జరిగే స్టేక్ హోల్డర్ల సమావేశం అనంతరం అమలయ్యే అవకాశం ఉంది.

## భారత్‌లో ఐఫోన్‌లు తయారు చేస్తే..

భారత్‌లో ఐఫోన్‌ల తయారీ ప్రయత్నాలపై ట్రంప్ మరో సారి వార్నింగ్ ఇచ్చారు. అమెరికాలో తప్ప ఎక్కడ ఐఫోన్‌లు తయారు చేసినా 25 శాతం సుంకం తప్పక విధిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ట్రూత్ సోషల్‌లో ఓ పోస్టు పెట్టారు."అమెరికన్లు కొనే ఐఫోన్‌లను అమెరికాలోనే తయారు చేయాలి. ఈ విషయాన్ని నేను టిమ్‌కుక్‌తో గతంలోనే చెప్పా. ఇండియానే కాదు.. ప్రపంచంలో ఎక్కడా వీటిని తయారు చేయకూడదు. ఇది కుదరకపోతే యాపిల్ సంస్థ కనీసం 25 సుంకాన్ని అమెరికా ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. ధన్యవాదాలు" అని సూటిగా చెప్పేశారు. ఈ పోస్టు తరువాత యాపిల్ షేర్లు భారీ కుదుపునకు లోనయ్యాయి. ప్రీమార్కెట్ ట్రేడింగ్‌లో షేర్ల ధర 2.5 శాతం మేర తగ్గింది. యూఎస్ స్టాక్ ఫ్యూచర్స్ కూడా నష్టాల బాట పట్టాయి. ప్రత్యేకంగా ఓ కంపెనీని టార్గెట్ చేస్తూ సుంకాలు విధించే అధికారం అమెరికా అధ్యక్షుడికి ఉందా అన్న అంశంలో మాత్రం భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇక ట్రంప్ వ్యాఖ్యలపై యాపిల్ ఇంకా స్పందించాల్సి ఉంటుంది. చైనాపై ట్రంప్ భారీ సుంకాలు విధించాక యాపిల్ తన ఐఫోన్ తయారీ కార్యకలాపాలను భారత్‌లో చేపట్టేందుకు నిర్ణయించిన విషయం తెలిసిందే. జూన్‌లో అమెరికాకు చేరే ఐఫోన్‌లు దాదాపుగా భారత్‌లోనే తయారవుతాయని అంతర్జాతీయ మీడియా చెబుతోంది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. వివిధ రంగాలకు చెందిన తయారీ కార్యకలాపాలను అమెరికాలోనే చేపట్టాలని ట్రంప్ పట్టుబడు తున్నారు. ఈ క్రమంలోనే సుంకాల కొరడా ఝుళిపిస్తున్నారు. ఇదిలా ఉంటే.. అమెరికాలో తయారు చేసే ఐఫోన్‌ల ధరలు భారీగా ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుత ధరకు



మూడు రెట్ల మేర ఐఫోన్ ధర పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో యాపిల్ సంస్థ నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. భారత్‌లో ఇప్పటికే ఫాక్స్‌కాన్ తన తయారీ కార్యకలాపాలను విస్తరించేందుకు ప్రయత్నిస్తోంది. 1.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు సిద్ధమైంది. ప్రస్తుతం ఐఫోన్‌లను తమిళనాడు, కర్ణాటక, తెలంగాణలోని యూనిట్‌లలో అసెంబుల్ చేస్తున్నారు.

# టీమ్‌ఇండియా టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్

ముంబయి: భారత టెస్టు క్రికెట్‌లో కొత్త శకం ప్రారంభమైంది. సుదీర్ఘ ఫార్మాట్‌లో రోహిత్ శర్మ వారసుడిగా యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్‌ను బీసీసీఐ ఎంపిక చేసింది. అందరూ భావించినట్లుగానే టెస్టు జట్టు కెప్టెన్సీ పగ్గాలను గిల్‌కు అప్పగించింది. ఈ మేరకు వచ్చే నెలలో ఇంగ్లాండ్ పర్యటనకు టీమ్‌ఇండియా జట్టును బీసీసీఐ శనివారం ప్రకటించింది. సారథిగా శుభ్‌మన్ గిల్, వైస్ కెప్టెన్‌గా రిషభ్ పంత్‌ను తీసుకుంది. మొత్తం 18 మంది ఆటగాళ్లతో జట్టును ప్రకటించింది. జూన్ 20 నుంచి ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్ జరగనుంది.

**టీమ్ ఇండియా జట్టు ఇదే..**

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్). రిషభ్ పంత్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీశ్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, జస్‌ప్రీత్ బుమ్రా, సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, ఆకాశ్ దీప్, అర్ష్‌దీప్ సింగ్, కుల్‌దీప్ యాదవ్.

**కోహ్లీ స్థానంలో ఆ ఇద్దరిలో ఒకరు..**

సాయి సుదర్శన్, అర్ష్‌దీప్ సింగ్ ఈ సిరీస్‌తోనే టెస్టుల్లో ఎంట్రీ ఇవ్వనున్నారు. ఇక, కరుణ్ నాయర్ 8 ఏళ్ల తర్వాత సుదీర్ఘ ఫార్మాట్‌లో అడుగుపెడుతున్నాడు. చివరిసారిగా అతడు




2017 మార్చిలో టెస్టు మ్యాచ్ ఆడాడు. టెస్టు ఫార్మాట్‌కు కోహ్లీ రిటైర్మెంట్ ఇవ్వడంతో నంబరు 3లో ఎవరు వస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఆ స్థానంలో సాయి సుదర్శన్ లేదా కరుణ్ నాయర్‌ను తీసుకునే అవకాశాలు కన్పిస్తున్నాయి. గాయంతో బాధపడుతున్న షమీతో పాటు శ్రేయస్ అయ్యర్, సర్ఫరాజ్ ఖాన్‌కు జట్టులో చోటు దక్కలేదు.

## కెప్టెన్ అవుతాడన్నారు.. కట్ చేస్తే! ఇప్పుడు టీమ్‌లోనే నో ఛాన్స్

ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌కు 18 సభ్యులతో కూడిన భారత జట్టును బీసీసీఐ శనివారం ప్రకటించింది. కొత్త టెస్టు కెప్టెన్‌గా శుబ్‌మన్ గిల్‌ను ఎంపిక చేసిన బీసీసీఐ సెలక్షన్ కమిటీ.. కరుణ్ నాయర్, కుల్దీప్ యాదవ్, శార్దూల్ ఠాకూర్‌లను తిరిగి పిలుపునిచ్చింది. అయితే ఛీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ అండ్ కో ఎంపిక చేసిన ఈ జట్టుపై భిన్నభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌ను పక్కన పెట్టడాన్ని చాలా మంది తప్పుబడుతున్నారు. ఇటీవల కాలంలో అయ్యర్ దేశవాళీ క్రికెట్‌తో పాటు అంతర్జాతీయ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. భారత్ ఛాంపియన్స్ ట్రోఫీని సొంతం చేసుకోవడంలోనూ శ్రేయస్‌ది కీలక పాత్ర. అదేవిధంగా 2024-25 రంజీ ట్రోఫీ సీజన్‌లో శ్రేయస్ అయ్యర్ కేవలం ఏడు ఇన్నింగ్స్‌లలో 68.57 సగటుతో 480 పరుగులు చేశాడు. అయ్యర్ ఫార్మాట్‌తో సంబంధం లేకుండా దుమ్ము లేపుతున్నాడు. ఐపీఎల్-2025లో కెప్టెన్‌గా, ఆటగాడిగా ఈ ముంబై బ్యాటర్ అదరగొడుతున్నాడు. అయితే గతేడాది మాత్రం అయ్యర్ టెస్టుల్లో చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేకపోయాడు.

శ్రేయస్ గత 12 ఇన్నింగ్స్‌లలో 17 సగటుతో 187 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అందుకే సెలెక్టర్లు అతడిని పక్కన పెట్టి ఫామ్‌లో ఉన్న కరుణ్ నాయర్‌ను తిరిగి జట్టులోకి తీసుకున్నారు. ఏదేమైనా ప్రస్తుత ఫామ్‌ను పరిగణలోకి తీసుకుని అయ్యర్‌ను ఇంగ్లండ్ పర్యటనకు ఎంపిక చేసి ఉంటే బాగుండేంది అని పలువురు మాజీలు



అభిప్రాయపడుతున్నారు. అయ్యర్ జట్టులో ఉంటే మిడిలార్డర్ పటిష్టంగా ఉంటుందని మరి కొందరు సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెడుతున్నారు. శ్రేయస్ అయ్యర్ అభిమానులైతే ఒకడుగు ముందుకు వేసి సెలక్టర్లపై విమర్శల వర్షం కురిపిస్తున్నారు. కెప్టెన్ కావాల్సిన ఆటగాడికి పూర్తిగా జట్టులోనే ఛాన్స్ ఇవ్వరా అంటూ మండిపడుతున్నారు. శ్రేయస్ అయ్యర్ ఇప్పటివరకు 14 టెస్టులు ఆడి 36.86 సగటుతో 811 పరుగులు చేశాడు. అతడి ఇన్నింగ్స్‌లలో 5 హాఫ్ సెంచరీలతో పాటు ఒక సెంచరీ ఉంది.

ఇంగ్లండ్ టూర్‌కు భారత జట్టు: శుబ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్, యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాశ్ దీప్, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్

# స్పోర్ట్స్

పోతూ పోతూ పంజాబ్‌కు షాక్..

## విజయంతో సీజన్‌ను ముగించిన ఢిల్లీ



జైపూర్: ఐపీఎల్ 2025ని ఢిల్లీ క్యాపిటల్స్ విజయంతో ముగించింది. ఇప్పటికే ప్లే ఆఫ్స్‌కు దూరమైన ఢిల్లీ.. అగ్రస్థానంపై కన్నేసిన పంజాబ్ కింగ్స్ కు షాకిచ్చింది. జైపూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో పంజాబ్‌పై ఢిల్లీ ఆరు వికెట్ల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 206 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని ఢిల్లీ 4 వికెట్లు కోల్పోయి 3 బంతులు మిగిలుండగా ఛేదించింది. సమీర్ రిజ్వీ (58లిబీ 25 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్స్‌లు) మెరుపు అర్ధ శతకం బాదాడు. కరుణ్ నాయర్ (44బీ 27 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) దూకుడుగా ఆడాడు. ఓపెనర్లు కేఎల్ రాహుల్ (35బీ 21 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్), ఫాఫ్ డుప్లెసిస్ (23బీ 15 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) శుభారంభం అందించగా.. సెథిఖుల్లా అటల్ (22బీ 16 బంతుల్లో 2 సిక్స్‌లు) ఫర్వాలేదనిపించాడు. పంజాబ్ బౌలర్లలో హర్‌ప్రీత్ బ్రార్ 2, మార్కో యాన్సెన్, ప్రవీణ్ దూబె ఒక్కో వికెట్ తీశారు. తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ భారీ స్కోరు చేసింది. ప్రియాంశ్ ఆర్య (6) నిరాశపర్చినా.. జోష్ ఇంగ్లిస్ (32బీ 12 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), ప్రభ్‌సిమ్రన్ సింగ్ (28బీ 18 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడారు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (53బీ 34 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధ శతకం బాదగా.. చివర్లో స్టొయినిస్ (44లిబీ 16 బంతుల్లో3 ఫోర్లు, 4 సిక్స్‌లు) మెరుపులు మెరిపించాడు. నేహల్ వధేరా (16), శశాంక్ సింగ్ (11) పరుగులు చేశారు. ఢిల్లీ బౌలర్లలో ముస్తాఫిజుర్ 3, కుల్‌దీప్ యాదవ్ 2, విప్రాజ్ నిగమ్ 2, ముకేశ్ కుమార్ ఒక వికెట్ పడగొట్టారు.





# బిజినెస్



# స్మైల్ లైన్స్ ను తగ్గించే 8 హోమ్ రెమెడీస్

హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): స్మైల్ రింకిల్స్ లేదా లాఫ్టర్ రింకిల్స్ అనేవి ఏజింగ్ కి సంబంధించినవి కావు. ఒక వ్యక్తి తరచూ నవ్వడం వలన ఈ లైన్స్ ఏర్పడతాయి. ఆశ్చర్యపోతున్నారా? అవును, మీరు చదివింది నిజమే! కొన్నిసార్లు, నవ్వడం, చిరునవ్వు వాటివలన నోటి చుట్టూ ఫైన్ లైన్స్ ఏర్పడతాయి. ఇవి, మిమ్మల్ని ఓల్డ్ గా కనిపించేలా చేస్తాయి. అయితే, వీటికి రెమెడీస్ ఉన్నాయి.వివిధ కాస్మెటిక్ సర్జరీలు మరియు కెమికల్ ట్రీట్మెంట్స్ వలన ముడతలు వేగవంతంగా తగ్గిపోతాయి. అయితే, వాటితో సైడ్ ఎఫెక్ట్స్ కూడా వస్తాయి. కాబట్టి, బెస్ట్ న్యాచురల్ హోమ్ రెమెడీస్ తో ఇంటివద్దే మీరు సులభంగా ఈ ఫైన్ లైన్స్ ను తగ్గించుకోవచ్చు.న్యాచురల్ ఇంగ్రిడియెంట్స్ తో అలాగే కొన్ని రెమెడీస్ తో స్మైల్ రింకిల్స్ ను తగ్గించుకోవచ్చు. కాబట్టి, ఇక్కడ వివరించబడిన బెస్ట్ న్యాచురల్ రెమెడీస్ ను చూసి రింకిల్స్ ను తగ్గించుకోండి మరి.నీళ్లను త్రాగండి:తగిన మోతాదులో నీటిని తీసుకోవడం చేత చర్మం ఎప్పుడు మాయిశ్చరైజ్డ్ గా అలాగే హైడ్రేటెడ్ గా ఉంటుంది. డ్రై స్కిన్ సమస్య దరిచేరదు. డ్రై స్కిన్ సమస్య అనేది డీ హైడ్రేషన్ వలన ఏర్పడుతుంది. రింకిల్స్ కూడా ఏర్పడతాయి. కాబట్టి, స్మైల్ రింకిల్స్ నుంచి చర్మాన్ని సంరక్షించేందుకు సరైన కేర్ ను మంచినీళ్లను తీసుకోవడం ద్వారా అందించవచ్చు. ప్రతిరోజూ తగినంత నీటిని తీసుకుంటే ముడతల సమస్య దరిచేరదు.నిమ్మరసం:నోటి చుట్టూ ఉన్న చర్మాన్ని టైటన్ చేసే లక్షణం నిమ్మరసంలో కలదు. అలాగే, ఇందులో లభించే విటమిన్ సి ఫ్రీ రాడికల్స్ ని అరికడుతుంది. నోటి చుట్టూ ముడతలపై నిమ్మరసాన్ని అప్లై చేస్తే స్మైల్ రింకిల్స్ మటుమాయమవుతాయి.స్మైల్ రింకిల్స్ ని ట్రీట్ చేసేందుకు ఎగ్ వైట్స్ ఉపయోగకరంగా ఉంటాయి. ఒక టేబుల్ స్పూన్



తేనెను ఇందులో కలిపి ఈ మిశ్రమాన్ని రింకిల్స్ పై అప్లై చేయండి. ఈ మిశ్రమాన్ని నోటి చుట్టూ ఉన్న రింకిల్స్ పై అప్లై చేసి పదిహేను నుంచి ఇరవై నిమిషాల వరకు అలాగే ఉంచండి. ఇరవై నిమిషాల తరువాత గోరువెచ్చటి నీటితో ఈ మిశ్రమాన్ని వాష్ చేయండి. ఈ రెమెడీని వారానికి రెండు సార్లు ప్రయత్నిస్తే మెరుగైన ఫలితాన్ని పొందవచ్చు.అలోవెరా:అలోవెరాలో విటమిన్ సి మరియు ఈ పుష్కలంగా లభిస్తాయి. ఇవి చర్మాన్ని బిగుతుగా ఉంచి చర్మాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుతాయి. చర్మాన్ని నరిష్ చేసి స్కిన్ ను రిపేయిర్ చేస్తుంది. ఆ విధంగా నోటి చుట్టూ ఉన్న ముడతలు తగ్గుముఖం పడతాయి. అలోవెరా లీఫ్ నుంచి జెల్ ను సేకరించి ఈ జెల్ ను ముడతలపై అప్లై చేయండి. అయిదు నిమిషాల తరువాత సాధారణ నీటితో చర్మాన్ని వాష్ చేసుకోండి.పసుపు:పసుపులో యాంటీ ఏజింగ్ ప్రాపర్టీస్ కలవు. ఇవి ముడతలను తగ్గించి అలాగే ఫైన్ లైన్స్ ను తగ్గించేందుకు తోడ్పడతాయి. ఒక టేబుల్ స్పూన్ టర్మరిక్ పౌడర్ ను ఒక బౌల్ లోకి తీసుకోండి. ఇందులో ఒక టేబుల్ స్పూన్ కొబ్బరి నూనెను జోడించి ఈ రెండిటినీ బాగా కలపండి. ఈ మిశ్రమాన్ని నోటిచుట్టూ ఉన్న ముడతలపై అప్లై చేసి పదిహేను నిమిషాల పాటు అలాగే ఉంచండి. ఆ తరువాత నార్మల్ వాటర్ తో చర్మాన్ని శుభ్రపరుచుకోండి.బొప్పాయి:ముడతలని అలాగే నోటి చుట్టూ ఉన్న ఫైన్ లైన్స్ ని తగ్గించే లక్షణం బొప్పాయిలో కలదు. బొప్పాయి రెమెడీ ఫైన్ లైన్స్ ను తగ్గించేందుకు వేగవంతంగా పనిచేస్తుంది. ఒక బొప్పాయిని చిన్న చిన్న ముక్కలుగా తరుగుకుని దానిని మ్యాష్ చేసి బొప్పాయి గుజ్జును తయారుచేసుకోండి. ఈ గుజ్జును ముడతలపై అప్లై చేసి పదిహేను నిమిషాలపాటు వెయిట్ చేయండి. పదిహేను నిమిషాల తరువాత ప్లెయిన్ వాటర్ తో రిన్స్ చేసి తడిని ఆరబెట్టండి.గ్రీన్ టీ:గ్రీన్ టీ లో యాంటీ ఏజింగ్ ప్రాపర్టీలు కలవు. ఇవి చర్మంపై ముడతలను తగ్గిస్తాయి. ఇందులో లభించే యాంటీ ఆక్సిడెంట్స్ నోటి చుట్టూ ఉన్న చర్మాన్ని టైట్ చేసేందుకు తోడ్పడతాయి. కొంత గ్రీన్ టీ ను చేసుకుని రెఫ్రిజిరేట్ చేయండి. ముఖంపైన ముడతలపై అప్లై చేయండి. ఇది లాఫ్ రింకిల్స్ ను తగ్గించేందుకు తోడ్పడుతుంది.

# మృధువైన ఆరోగ్యకర జుట్టుకై సూచించబడిన నూనెలు ఇవే



హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): నిజానికి స్మూత్ మరియు సిల్కీ గా ఉన్న జుట్టుకు ఏ అదనపు హంగులు లేకపోయినా చాలా ఆకర్షణీయంగా కనిపిస్తుంది. నిజానికి ఒక ఆరోగ్యకరమైన జుట్టుకు సంకేతం ఇది. చూపరుల దృష్టిని కూడా మరల్చుకోలేని అందం మీ సొంతమవుతుంది . మరో వైపు అధికంగా చిక్కు పడుతున్న జుట్టు అనారోగ్యకరమైన జుట్టుకు సంకేతంగా ఉంటుంది .కృత్రిమ అలంకరణ పద్ధతులు, పోషకాలు లేని ఆహారం, కాలుష్య కోరల జీవనం ఇలాంటివి అనేకం జుట్టు మీద ప్రభావం చూపిస్తుంది అన్నది కాదనలేని సత్యం. ఇలా చిక్కుకు గురైన జుట్టుతో జీవనం చాలా అసౌకర్యంగా ఉంటుంది . కానీ దీన్ని నివారించడం ఎంత కష్టమైన చర్య అవుతుందో, రాకుండా చూడడం అంత సులభంగా ఉంటుంది.అదృష్టవశాత్తు ఇలాంటి అనారోగ్యకరమైన జుట్టుని ఆరోగ్యంగా చేయడానికి అనేకరకాల సులువైన పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. కొన్ని ప్రత్యేకించబడిన నూనెల ద్వారా ఈ సమస్యలను అధిగమించవచ్చు. ఇవి మాయిశ్చరైజింగ్ లక్షణాలను కలిగి ఉండి చిక్కుతో కూడుకున్న జుట్టును నెమ్మదిగా సిల్కీగా మరియు ఆరోగ్యంగా చేయడంలో భాద్యతను తీసుకుంటాయి.మృధువైన ఆరోగ్యకర జుట్టుకై సూచించబడిన నూనెలు ఇవే ఆర్గాన్ నూనె:ఇది ఒక లీవ్ – ఇన్ కండిషనర్ గా కూడా పని చేస్తుంది. తద్వారా జుట్టును సున్నితంగా ఆరోగ్యకరంగా మార్చగలదు. కొద్దిగా తడిగా ఉన్న జుట్టుపై ఈ నూనెని అప్లై చేసి, ఒకరోజు ఉంచి స్నానం చేయాలి. ఈ పద్ధతి వారంలో రెండు సార్లు చేయడం ద్వారా మంచి ఫలితాలను చూడవచ్చు.కొబ్బరి నూనె:కొబ్బరి నూనెలో అధికమైన కొవ్వు పదార్ధాలు ఉండడం మూలంగా జుట్టుకు మంచి పోషకాలను అందించగలదు. కావున రోజులో 40–50 సెకండ్లు మర్ధనలాగా జుట్టుకు దట్టించి ఒక రాత్రి అలాగే ఉంచి ఉదయం లేచాక స్నానం చేయాలి. ఇలా వారంలో 2–3 సార్లు చేయడం మూలంగా మంచి ఫలితాలను పొందవచ్చు.అవకాడో నూనె:ఇందులో అనేకరకాల అనామ్ల జనకాలు ఉన్న కారణంగా మంచి పోషకాలను జుట్టుకు అందివ్వగలదు. ఒక స్పూన్ ఆలివ్ ఆయిల్ లో, కొన్ని చుక్కల అవకాడో నూనెని కలిపి మర్ధన చేసి రాత్రంతా ఉంచి, ఉదయం లేచి స్నానం చేయాలి. వారంలో 2–3 సార్లు చేయడం మూలంగా మంచి ఫలితాలను పొందవచ్చు. జూజూబా నూనె:చాలమందికి తెలియని నూనె ఇది. కానీ జుట్టును స్మూత్ గా ఉంచుటలో అద్భుత ఫలితాలను ఇస్తుంది. మీ కండిషనర్ తో జూజూబా నూనె కొన్ని చుక్కలను కలపడం ద్వారా మంచి ఫలితాలను పొందవచ్చు. కానీ వారంలో రెండు సార్లు కనీసం చేయడం వలన జుట్టుకి మంచి పోషణను ఇవ్వగలదు.బాదం నూనె:కాస్త ఖరీదు ఎక్కువైనా, జుట్టుకి ఇది చేసే మేలు అంతా ఇంతా కాదు. జుట్టుకు సరైన పోషణ ఇవ్వడంతో పాటు సిల్కీగా ఉండునట్లు చూడడంలో ఎంతో సహాయం చేస్తుంది .ఈ బాదం నూనెతో 2–3 గంటల మర్ధనం చేసి, స్నానంచేయడం ద్వారా మంచి ఫలితాలను పొందవచ్చు. వారంలో కనీసం రెండు సార్లు చేయడం సూచించబడినది. రోస్మెరీ నూనె:మంచి మాయిశ్చరైజింగ్ లక్షణాలు కలిగిన ఈ నూనె, జుట్టును స్మూత్ గా సిల్కీ గా చేసే మరొక ముఖ్యమైన నూనెగా చెప్పబడింది. ఒక స్పూన్ కొబ్బరినూనెలో 4–5 చుక్కల రోస్మెరీ నూనె కలిపి మర్ధన చేసి 40 నిమిషాల తర్వాత స్నానం చేయనీడి. తద్వారా మీ జుట్టు సున్నితంగా మృధువుగా తయారవుతుంది.ఆలివ్ నూనె:ఆలివ్ నూనెలో కూడా అనేక పోషకాలతో కూడిన మాయిశ్చరైజింగ్ లక్షణాలు ఉన్నాయి. కావున ఆలివ్ ఆయిల్ కూడా ప్రయత్నించవచ్చు. ఆలివ్ ఆయిల్ వంటల్లో కూడా వినియోగిస్తారు .2–3 స్పూన్స్ ఆలివ్ నూనె తో జుట్టు అన్నిభాగాలకు విస్తరించునట్లుగా మర్ధన చేయాలి, 3–4 గంటల తర్వాత స్నానం చేయడం ద్వారా మంచి ఫలితాలను పొందవచ్చు. వారంలో రెండు సార్లు చెయ్యడం ద్వారా మీ జుట్టుని ఆరోగ్యకరంగా మలచుకోవచ్చు.విటమిన్ – వ నూనె :జుట్టుకు పోషణనిచ్చే నూనెలలో విటమిన్ – వ నూనె చాలా ముఖ్యమైనది. విటమిన్ – వ జుట్టు ఎదుగుదలకు ఆరోగ్యానికి సూచించబడినది. 2 స్పూన్స్ విటమిన్ – వ తో మసాజ్ చేసి రాత్రంతా ఉంచి ఉదయం లేచి స్నానం చేయడం ద్వారా అధ్భుతమైన ఫలితాలను పొందవచ్చు. వారంలో రెండు మూడు సార్లు చేయడం మంచిది.

# మిల్క్ షేక్‌లతో ‘గుండె జబ్బులు’ వచ్చే అవకాశం.!

హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): మిల్క్ షేక్ తింటున్నారా.. అయితే కాస్త జాగ్రత్త.! మిల్క్ షేక్ తో గుండె జబ్బుల బారిన పడే అవకాశం ఉందని తాజా అధ్యయనం హెచ్చరించింది. వీటితో అధిక రక్తపోటు ముప్పు పెరుగుతున్నట్టు వెల్లడించింది. పాల ఉత్పత్తులతో రూపొందిన ఈ తరహా ఆహారంతో రక్తంలో కొవ్వు, కొలెస్ట్రాల్ స్థాయిలు విపరీతంగా పెరుగుతాయని గుర్తించారు మెడికల్ కాలేజ్ ఆఫ్ జార్జియాకు చెందిన డాక్టర్ నీల్ వీన్‌ట్రాబ్ వివరించారు. ఆహారంలో కొవ్వు శాతం 20 నుంచి 35 శాతం మించకుండా చూసుకోవాలని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ సూచించింది.



# రోజుకు మూడు సార్లు కాఫీ తాగుతున్నారా?

లండన్: మీరు రోజుకు ఎన్నిసార్లు కాఫీ తాగుతున్నారు? రోజుకు మూడు కప్పుల కాఫీ తీసుకుంటే గుండె ఆరోగ్యానికి ఎంతో మంచిదట. కాఫీ తాగడం వల్ల గుండెలోని ధమనులు శుభ్రపడి గుండె జబ్బులు రాకుండా నివారిస్తుందని ఓ కొత్త పరిశోధనలో తేలింది. యూనివర్సిటీ ఆఫ్ సౌపాలో శాస్త్రవేత్తలు చేసిన తాజా పరిశోధనలో వెల్లడైంది. రోజుకు ఎక్కువసార్లు కాఫీ తాగే వారి గుండెలోని ధమనుల్లో కాల్షియం కారక నిల్వలు తక్కువ మోతాదులో పేరుకపోయినట్టు శాస్త్రవేత్తలు గుర్తించారు. మూడు కంటే ఎక్కువ సార్లు కాఫీ తాగిన వారిలో మరింత సమర్ధవంతంగా పనిచేస్తుందని గుర్తించినప్పటికీ, అధిక మోతాదుకు మించి మాత్రం కాఫీని తీసుకోవద్దని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. అతిగా కాఫీని సేవించడం వల్ల లేనిపోని అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని చెబుతున్నారు. అయితే, రోజుకు ఎన్ని కప్పుల కాఫీ తాగాలనే పరిమితిపై తాము పరీక్షించలేదని అధ్యయన రచయిత ఆండ్రియా మిరండా స్పష్టం చేశారు. ఈ పరిశోధనలో 4,400 మందికిపైగా పాల్గొనగా వారిలో ఆహారపు (డైటింగ్) సమాచారం, కొరోనరీ ఆర్టరీ కాల్షియం రీడింగ్స్‌ను తీసుకోని పరిశీలించారు. ఈ అధ్యయనానికి సంబంధించిన ఆర్టికల్.. జనరల్ ఆఫ్ ది అమెరికన్ హార్ట్ అసోసియేషన్‌లో ప్రచురితమైంది. కాగా, ప్రతిరోజు కాఫీ ఎక్కువ సార్లు తాగడం వల్ల కలిగే కచ్చితమైన ప్రయోజనాలు ఏమిటో పరిశోధనలో శాస్త్రవేత్తలు స్పష్టతనివ్వలేదు. గత పరిశోధనలో మాత్రం సమర్ధవంతంగా యాంటిఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటిఫైబ్రోటిక్, కేన్సర్ నిరోధకంగా పనిచేస్తుందని గుర్తించారు. ఇదిలా ఉండగా, కాఫీ తాగేవారిలో కూడా 36 శాతం వరకు నరాల బలహీనత వ్యాధి వృద్ధిచెందడానికి తక్కువ అవకాశం ఉందని, అలాగే 27శాతం వరకు అల్జీమర్స్ ముప్పు తక్కువగా ఉన్నట్టు శాస్త్రవేత్తలు హెచ్చరించారు.



# మీ దైనందిన ఆహారంలో పెరుగును చేర్చడం వలన కలిగే ప్రయోజనాలు

హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): చాలా కాలంగా పెరుగును భారతీయులు తమ ఆహారంలో భాగంగా చేసుకోవడానికి దాని వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలే కారణం. ప్రతిరోజూ లేదా తరచుగా మనం పెరుగును అన్నంతో కలిపి తినడం వలన మీ జీర్ణవ్యవస్థ సజావుగా పనిచేయుటవే కాక మీ సంపూర్ణ ఆరోగ్యం మెరుగుపడుతుంది.పెరుగన్నం దక్షిణ భారతదేశంలో పుట్టినప్పటికి అది కేవలం దక్షిణ భారతదేశానికి మాత్రమే పరిమితమవ్వలేదు. ఉత్తర భారతంలో కూడా ఇది చాలా ప్రఖ్యాతిగాంచింది, ముఖ్యంగా వేసవిలో. కడుపులో గడబిడగా ఉన్నవారు సాధారణంగా పెరుగన్నం తింటారు.ఆరోగ్యాన్ని మెరుగుపరచేందుకు పెరుగన్నం: పెరుగన్నం మన వంటింట్లో సులువుగా తయారు చేయవచ్చు. దీనివలన పలు ప్రయోజనాలు ఉన్నాయి. 1. కడుపుబ్బరంను నివారిస్తుంది కనుక అజీర్తి, కడుపులో మంట మొదలైన సమస్యలు ఉన్నప్పుడు పెరుగన్నం తినడమే ఉత్తమమైన గృహవైద్యం. పెరుగన్నం జీర్ణకారిగా పేరుగాంచింది. 2. పెరుగన్నాన్ని చల్లగానే తినడం ఉత్తమం. ఇది దేహాన్ని చల్లబరచి సరైన శరీర అంతర్గత ఉష్ణోగ్రతను ఉండేటట్లు చేస్తుంది. కనుక జ్వరాలు ఉన్నప్పుడు కూడా దీనిని నిరభ్యంతరంగా తినవచ్చు. వాతావరణం వేడిగా ఉన్నప్పుడు పెరుగన్నం తింటే శరీరాన్ని త్వరగా వేడెక్కనివ్వదు. 3. పెరుగులో యాంటీఆక్సిడెంట్లు, ప్రోబయోటిక్స్ మరియు మంచి కొవ్వులు ఉంటాయి. కనుక పెరుగు తినడం వలన ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుంది. ఇది మెదడుకు బాధలు, నొప్పులను తగ్గించడంలో తోడ్పడుతుంది. 4. బరువు కోల్పోవాలనుకునేవారు కనీసం రోజులో ఒక్కపూటైనా పెరుగన్నం తినాలనుకుంటారు. ఒక గిన్నెడు పెరుగన్నం తింటే కడుపు నిండిన భావన కలిగి అధిక కెలోరీలు ఉండే చిరుతిళ్ళను తినరు. ఫ్రైడ్ రైస్ తో పోలిస్తే పెరుగన్నంలో చాలా తక్కువ కెలోరీలు ఉంటాయి. 5. యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి కనుక అనారోగ్యంతో బాధపడుతున్నపుడు పెరుగన్నం తినడం వలన శరీరంలో రోగ నిరోధక శక్తి పెరిగి ఇన్ఫెక్షన్లతో పోరాడుతుంది. అనారోగ్య సమయంలో శరీరానికి అవసరమైన శక్తిని పంపిణీ చేస్తుంది.ఇవే కాకుండా పెరుగన్నం తినడం మంచిదని చెప్పడానికి అనేక ఇతర కారణాలు ఉన్నాయి. ఇది పసి పిల్లలు కూడా తినవచ్చు. దీనిలో కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్లు అధికంగా ఉండటంతో శరీరానికి అవసరమైన పోషణ లభిస్తుంది.కారంగా ఉండే ఆహార పదార్థాలు తిన్న తరువాత పెరుగన్నం తింటే కడుపు మండటం, చికాకు నుండి ఉపశమనం లభిస్తుంది. కనుక ఏవైనా వేపుళ్ళు లేదా కారంతో కూడిన వంటలు తిన్నాక పెరుగన్నం తినడం మంచిది. పెరుగు చర్మాన్ని కూడా కాంతివంతంగా మారుస్తుందని పేరు పొందింది. కనుక దీన్ని ఫేస్ ప్యాకులలో కూడా ఉపయోగించవచ్చు.పెరుగన్నాన్ని తయారు చేయడం చాలా సులభం. ఒక గిన్నెలో అన్నాన్ని, పెరుగుని కలిపండి. ఒక కళాయిలో కొద్దిగా నూనె వేసి వేడి చేసి అందులో జీలకర్ర, మినపప్పు మరియు కరివేపాకు వేసి చితపటలాడనివ్వండి. దీనిని అన్నం పెరుగుల మిశ్రమంలో బాగా కలపండి. దీనిని వెంటనే తినేయవచ్చు. దీనిని ఎంతో సులువుగా చేసుకోగలిగినందున, మీరు ఒంటరిగా జ్వరంతో బాధపడుతున్నా కూడా దీనిని చేసుకోవచ్చు.దీనిని క్షణాల్లో తయారు చేయవచ్చు కనుక, మీరు అలసిపోతారు. పెరుగన్నంలోపచ్చిమిర్చి, ఆవాలు,



ఎండు ద్రాక్ష మరియు జీడిపప్పు కూడా వేస్తే రుచి ఇంకా రుచి పెరుగుతుంది. దానిమ్మ గింజలు,క్యారెట్, ద్రాక్ష పండ్లు మరియు తురిమిన పచ్చి మామిడి పండ్ల ముక్కలు కూడా పెరుగన్నానికి కలిపితే పోషక విలువలు పెరుగుతాయి.డయేరియాతో బాధపడుతున్న వారు పెరుగన్నం తినడం శ్రేయస్కరం. కొన్ని మెంతులతో కలిపి తింటే కడుపునొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది.మెనోపాస్ సమీపిస్తున్న స్త్రీలను కూడా పెరుగన్నం తినమని వైద్యులు సూచిస్తారు. దీని వలన శరీరానికి కాల్షియం సరఫరా పెరుగుతుంది.పాలతో పోలిస్తే పెరుగు మంచి ఎంపిక. అదికూడా పెరుగన్నం రూపంలో అయితే ఇంకా మంచిది. పాలు తాగితే కడుపు భారంగా అనిపించవచ్చు కానీ పెరుగన్నం తినప్పుడు అలా అనిపించదు. అధ్యయనాల ప్రకారం పెరుగులో ఉండే ప్రోటీన్ పాలలో ఉండే ప్రోటీన్ తో పోలిస్తే త్వరగా అరుగుతుంది. పొటాషియం ఉండటం వల్ల పెరుగు రక్తపోటును నియంత్రిస్తుంది. జాండీస్ నివారణకు పెరుగును తేనెతో కలిపి తీసుకుంటారు.పెరుగు శరీరానికి చల్లదనం చేకూర్చే పోషకాహారం కనుక ప్రతి ఒక్కరు తమ డైట్ ప్లాన్ లో చేర్చుకోవాలి. పెరుగును అన్నంతో పాటుగా తింటే రుచితో పాటు ఆరోగ్యం మీ సొంతమవుతుంది.

# ప్రతి రోజూ ఉదయం మేకప్ లేకుండా సహజ సౌందర్యంతో మెరవడానికి చిట్కాలు

హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): ప్రతి రోజూ ఉదయం మేకప్ లేకుండా సహజ సౌందర్యంతో మెరవడానికి చిట్కాలుకొంతమందికి పగటిపూట మేకప్ ధరించడం ఇష్టం ఉండదు,మరికొందరికి సమయం ఉండదు. మన దైనందిన జీవితంలో చాలా సార్లు మనకు మేకప్ పై దృష్టి సారించడానికి తగిన వీలు చిక్కదు. కానీ మనం గుమ్మం దాటేటప్పుడు ఇతరులకు చూడముచ్చటగా ఉండే వేషధారణ ఎంతైనా ఆవశ్యకం. కాదంటారా?ప్రతి ఒక్కరు వివిధ మేకప్ చిట్కాలతో ప్రయోగాలు చేసి తమ అందాన్ని మెరుగులు దిద్దుకోవడానికి ఇష్టపడతారు. రకరకాల వన్నెలున్న లిప్ స్టిక్లు,మస్కారాలు,ఐ షాడోలు వాడి చూడాలనే కుతూహలం అందరిలో ఉంటుంది.ప్రతి సందర్భంలోను అందంగా కనిపించడానికి మేకప్ ధరించాల్సిన అవసరం లేదు. అవును, మీరు చదివింది నిజమే! ఎటువంటి మేకప్ లేకుండా సహజమైన అందంతోనే ఆకట్టుకోవచ్చు.ఇక్కడ మీరు చూడబోయే చిట్కాలు పొద్దుటి పూట మేకప్ ధరించడానికి తగిన సమయం లేనప్పుడు చాలా ఉపయోగపడతాయి. వీటిని అనుసరిస్తే మేకప్ లేకుండా కూడా మీరు అందాలు విరాజిమ్మవచ్చు. 1. టూత్ బ్రష్ తో మీ పెదవులపై ఉన్న మృత కణాలను తొలగించవచ్చు:పొద్దుట మీరు బ్రష్ చేసుకున్న తరువాత అదే బ్రష్ తో మీ పెదవులపై సున్నితంగా మర్దన చేయండి. ఇలా చేయడం వలన, మీ పెదవులపై పేరుకున్న మృత కణాలు తొలగిపోయి మెరుపు సంతరించుకుంటాయి. మృదువుగా మర్దన చేయాలని మరువకండి. 2. సున్నితమైన స్క్రబ్ ను ఉపయోగించి మీ ముఖంపైఉన్న మృత కణాలను తొలగించవచ్చు:మీ చర్మం సహజంగా, తాజాగా మరియు స్వచ్ఛంగా కనిపించడానికి ఈ పద్ధతి తోడ్పడుతుంది. దీనివలన మీ ముఖచర్మం పై ఉన్న మృత కణాలు తొలగిపోతాయి. మృదువైన స్క్రబ్ తో మీ ముఖాన్ని సున్నితంగా మర్దన చేయండి. మర్దన చేయడానికి మసాజర్ లేదా బ్రష్ ను వాడవచ్చు. 3. మీ చర్మం కాంతివంతంగా కనపడేటట్టు చేయండి:ఇది చాలా ముఖ్యమైన విషయం. చర్మాన్ని మృదువుగా తడుతూ ముఖంపై రాసుకోవాలి. చెక్కిళ్ళను లాగుతూ రాసుకోండి. ఇలా చేస్తే మీ చర్మాన్ని రక్త ప్రసరణ మెరుగై తాజాగా మరియు కాంతివంతంగా కనిపిస్తుంది.

4. మాయిశ్చరైజర్ రాసుకోండి:మేకప్ వేసుకున్నా, వేసుకోకున్నా మాయిశ్చరైజ్ చేసుకోవడం తప్పనిసరి! సాధారణమైన మాయిశ్చరైజర్ రాసుకుని, అది చర్మంలోకి పూర్తిగా ఇంకేటట్టు మృదువుగా ఒత్తాలి. మీ పెదవుల మాయిశ్చరైజింగ్ కై లిప్ బామ్ వాడండి. 5. మీ కనుబొమ్మలను పాలిష్ చేసుకోండి:మీరు మేకప్ ధరించనట్లైతే, ఇలా తప్పక చేయాలి. బయట అడుగు పెట్టేముందు మీ కనుబొమ్మలను తీర్చిదిద్దడం మరువకండి. తయారు అయిన తరువాత మీ కనుబొమ్మలను పైపైపుగా బ్రష్ చేసుకుంటే పాలిష్ చేసినట్లుగా కనిపిస్తాయి.

# లోక విద్యా అవసరమే.

హైదరాబాద్, (ఎ.ఎం.ఎస్): పాండిత్యం, ప్రజ్ఞ, ప్రతిభ ఆచరణలో ఉపయోగపడకపోతే చెల్లని కాసుల వలె, కాలం చెల్లిన వస్తువుల వలె ఉండిపోతాయ్. అందుకే చదువులన్నీ బతుకు బండిని నడిపించేవిగా ఉండాలి. శ్లోక విద్యతో బాటు లోక విద్యను అభ్యసించమంటున్నది. సూక్ష్మంగా ఆలోచించమంటున్నది.అడుగు వేద్దామంటే, అడవి చిక్కదనం భయం కలిగిస్తున్నది. పైగా ముని మాపు వేళ. అంతకు ముందే సూర్యుడు అస్తమించినందున పక్షుల కలకలారావం చెవిన పడటం లేదు. కాలిదారీ కానరావటం లేదు. అడవిలోకి వెళ్లే దారి ఆనవాలు కంటికి ఆనటం లేదు. ఎంత పండితుడైనా ఏమి చెయ్యగలడు! ఆలోచనలో పడ్డాడు. ఎట్లాగైనా తెల్లవారే సరికి అడవి దాటి గ్రామం చేరుకోవాలి. కానీ ఎట్లా? దారీ తెన్నూ తెలియటం లేదు. చీకటి మరింత చిక్కనౌతున్నది. ఆలోచనలు తెగటం లేదు. పండితుడు తన అసహాయతను నిందించుకుంటూ నిలబడిపోయాడు. ఇంతలో దూరంగా సన్నని వెలుగు, ఆశా రేఖ వలె కనబడుతున్నది. అడవి పురుగేమోనన్న అనుమానం, కాకూడ దనే కోరిక బలపడుతున్నయ్. నెమ్మదిగా వెలుగు తన వైపే తరలివస్తున్నది. చీకటి భయం! చీకటి పలచనౌతూ వెలుగు. పండితుడి దాకా చేరింది. అడవిలో పగలంతా కట్టెలు కొట్టుకుని ఇంటికి తిరిగివస్తున్న బక్కపల్చటి మనిషి పండితుణ్ని సమీపించాడు. కట్టెల మోపు కిందకు దింపి, 'అయ్యా! ఒక్కరే నుంచుని ఉన్నారు! నేనేం సాయం చెయ్యగలను?' అన్నాడు. 'నాయనా! అవతలి ఊరు ఎంత దూరంలో ఉంది? రేపు వేకువకల్లా అక్కడికి చేరుకోవాలి. అడవిదారి కంటికి ఆనటం లేదు. పైగా చిమ్మ చీకటి. జంతువులు, పసరాలు వెళ్లనిస్తాయా? నువ్వేమైనా సాయం చేస్తావా? అడిగాడు పండితుడు. 'దీనికంత ఆలోచన ఎందుకు స్వామీ! ఇదుగో నా చేతిలో లాంతరు తీసుకోండి. ఎవరి సాయమూ అక్కరలేదు. అడుగు ముందుకు వేస్తే, చీకటి అడుగు వెనక్కు వెళుతుంది. వెడుతూ ఉండండి. చీకటి వెనుకబడిపోతుంది. అనుకున్నంతలో ఊరొస్తుంది. ఆలోచిస్తూ ఉంటే అడుగు ముందుకు సాగేనా?' అంటూ లాంతరు పండితుని చేతికందించాడు. పండితుడు లాంతరు అందుకుని ప్రయాణం ప్రారంభించాడు.అవును! ఆలోచన దగ్గరే మనిషి ఆగిపోతే ఆచరించేదెపుడు? చదివిన చదువులన్నీ మనిషికి అవసరమైన వేళ అక్కరకు రాకపోతే, స్ఫురణ, స్ఫృహ కలిగించకపోతే వృధా కదా! భయం మనిషిని ఆలోచించనివ్వదు. సర్వ శక్తులన్నీ నిరుపయోగం చేస్తుంది. నిర్వీర్యం చేస్తుంది. స్పష్టతను దూరం చేస్తుంది. ఇంకొకరి కోసం చేసే ప్రబోధం ఆచరణకు నోచుకోకపోతే, శుష్కవాదంగా మిగిలిపోతుంది.పాండిత్యం, ప్రజ్ఞ, ప్రతిభ ఆచరణలో ఉపయోగపడకపోతే చెల్లని కాసుల వలె, కాలం చెల్లిన వస్తువుల వలె ఉండిపోతాయ్. అందుకే చదువులన్నీ బతుకు బండిని నడిపించేవిగా ఉండాలి.కట్టెలు కొట్టుకుని జీవించే వ్యక్తి పండితునికి దారి చూపటం ఏమని చెబుతున్నది? శ్లోక విద్యతో బాటు లోక విద్యను అభ్యసించమంటున్నది.. సూక్ష్మంగా ఆలోచించమంటున్నది.ఇట్లాగే మరో సందర్భం. ఇది బహుళ ప్రచారంలో ఉన్నదే. ఇందులోనూ చదువుకున్న పండితుడున్నాడు. అతను పడవ ఎక్కాడు. అప్పుడే సన్మాన సత్కారాలందుకుని వస్తున్న వైనం అతని ప్రతి కదలికలోనూ కనిపిస్తున్నది. రెండు చేతులా కంకణాలు, భుజంపై శాలువా, మెడనిండా రుద్రాక్షలు, కాళ్లకు కడియాలు. ఆకాశం నిర్మలంగా ఉంది. పడవవాడితో మాట కలిపాడు పండితుడు. 'ఏరా అబ్బీ ఏమన్నా చదువుకున్నావా? ఎన్నాళ్లుగా పడవ నడుపుతున్నావు? పిల్లలెంతమంది? వారినీ ఈ పనిలోనే పెట్టావా?' అడిగాడు. 'బాబయ్యా ఏమీ చదువుకోలేదు. మా తాతల నాటి నుంచి ఇదే పని. దేవుడి దయ వల్ల అంతా బాగానే ఉంది' అన్నాడు. 'చదువుకోకపోతే ఎలా? నన్ను చూడు తర్కం, వ్యాకరణం వంటివన్నీ చదువుకున్నాను కనుక ఈ గౌరవం, డబ్బు, మర్యాద, సుఖం లభిస్తున్నాయ్. చదువుకోకపోతే జన్మ వృథా' అంటూ పండితుడు తాంబూల సేవనం మొదలుపెట్టాడు. ఈలోగా వాతావరణం ప్రతికూలంగా మారటం, పడవ అటూ ఇటూ ఊగటం మొదలైంది.దానితో పడవ



సరంగు 'అయ్యా! ఎన్నో చదువుకున్నారు. ఎంతో నేర్చుకున్నారు. వాటితో పాటు ఈత కూడా నేర్చుకున్నారా?' అని ప్రశ్నించాడు. 'లేదురా ఆ ఒక్కటీ నేర్చుకోలేదు ఏం' అన్నాడు పండితుడు. 'అయ్యా ఇప్పుడక్కరకు వచ్చేది అదే. పడవ మునగటం ఖాయం. ఈదటం తప్ప మరో మార్గం లేదు. మీకా ఈత రాదు ఏం చేద్దాం? అన్నాడు సరంగు. ఆ పైన జరిగినదంతా కథ.జీవితం బహుముఖీనం. అది అందమైన శతపత్రంఏ విద్యా మరొకదాని కంటె ఎక్కువా కాదు. తక్కువా కాదు. దేనికదే ప్రత్యేకంపామరత్వం మనసుదే!కావలసినదల్లా అందరినీ అంతటినీ గౌరవించటంపాండిత్యం అహాన్ని తుంచాలేగాని పెంచకూడదులోక విద్యలు జీవితాన్ని భద్రంగా నడిపిస్తాయ్ఆత్మ విద్య మనిషి జీవితాన్ని సంపూర్ణంగా ఆవిష్కరిస్తుంది.

# మారేడు చెట్టును పూజిస్తే.. మారేడు దళాన్ని బీరువాలో వుంచుకుంటే?



హైదరాబాద్, (ఎ.ఎం.ఎస్): శివ పూజలో పువ్వులతో పాటు కొన్ని ఆకులను ఉపయోగిస్తారు. వాటిలో బిల్వపత్రం (మారేడాకు) ప్రధానమైంది. బిల్వ ఆకులతో పూజ శ్రేష్టమైనది. బిల్వపత్రాలు గాలిని, నీటిని శుభ్రపరుస్తాయి. ఈ చెట్టు నుంచి వచ్చే గాలి శరీరానికి సోకడం ద్వారా ఆరోగ్యానికి మేలే జరుగుతుంది. జబ్బులు అంటవు.అంతర కణాలకు మంచిది. దేహాన్ని శ్రేష్ఠంగా వుంచుతుంది. బిల్వ పత్రాలను నూరి రసం తీసి.. శరీరానికి పూసుకుంటే చెమట వాసన రాదు. మారేడు వేరు రసం తీసి, తేనెతో రంగరించి తాగితే వాంతులు వెంటనే తగ్గుతాయి. ఈ రసాన్ని రోజూ సేవిస్తే అనారోగ్యాలు దరిచేరవు. బిల్వపత్రాలను దంచి కళ్లపై లేపనంగా వేసుకుంటే కంటి దోషాలు ఏమైనా వుంటే నశిస్తాయి. బిల్వ చూర్ణం అతిసారాన్ని తగ్గిస్తుంది.ఇక పవిత్ర వృక్షాల్లో ఒకటి, శివునికి ప్రీతికరమైన ఈ మారేడు ఆకులతో శివపూజ చేస్తే అనుకున్న కోరికలు నెరవేరుతాయి. మారేడు దళం మూడు భాగాల్లో త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, శివుడు కొలువుంటారు. మారేడు దళం ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తికి సంకేతం. ఇవి మూడు శివ స్వరూపం. శివ సహోదరి అయిన మహాలక్ష్మీదేవి హృదయం నుంచి మారేడు దళం ఆవిర్భవించడంతోనే శివునికి ఆ దళం శివునికి ప్రీతికరమైనదని పురాణాలు చెప్తున్నాయి. మారేడు దళం చుట్టూ భక్తితో ప్రదక్షణలు చేసి భక్తితో తాకినట్లైతే శివుడిని స్పర్శించినట్లేనని ఆధ్యాత్మిక నిపుణులు అంటున్నారు.అంతేగాకుండా రోహిణి నక్షత్రం రోజున మారేడు చెట్టు కింద పూజ చేస్తే దారిద్ర్య బాధలు తొలగిపోతాయి. సూర్యోదయం నుంచి వచ్చే రోహిణి నక్షత్రం రోజు మారేడు చెట్టుకు పూజ చేస్తే సిరిసంపదలు వెల్లివిరుస్తాయి. రోహిణి నక్షత్రం చంద్రునికి చెందింది. ఇక చంద్రుడిని ఆధిపత్యం వహించే దైవం శ్రీమహాలక్ష్మి. అందుకే రోహిణి నక్షత్రం రోజున మారేడు చెట్టు వద్ద పూజ చేస్తే ఐశ్వర్యం స్థిరంగా నిలబడుతుంది.మారేడు చెట్టు ఎక్కడున్నా.. లేకుంటే దేవాలయాల్లో వుండే మారేడు చెట్టు వద్దకు వెళ్లి.. హుండీలో 11 రూపాయలు వేసి ఈ పూజ చేయాలి. మారేడు చెట్టు మొదట్లో నీరు పోసి, ఆవు నేతితో దీపారాధన చేసి, గంధపు సువాసన వచ్చే అగరవత్తులను వెలిగించి.. చెట్టు కింద కూర్చుని లక్ష్మీదేవికి సంబంధించి అష్టోత్తరాన్ని పారాయణం చేయాలి. తమలపాకు, పండు, తాంబూలం పెట్టాలి. తమలపాకులు మూడు, రెండు తెలుపు పచ్చిపోకల వక్కలు, రెండు అరటిపండ్లు వుంచి, దక్షిణగా ఐదు రూపాయలు వుంచి..

మారేడు చెట్టు వద్ద పెట్టాలి.ఆపై తమ దారిద్ర బాధలు తొలగిపోవాలని ఇష్టదైవాన్ని నమస్కరించుకోవాలి. లక్ష్మీదేవికి సంబంధించిన ఏదైనా స్తోత్రాన్ని పారాయణ చేసుకోవాలి. తర్వాత చినుగులు లేని మారేడు దళాలను రెండు లేదా మూడు ఇంటికి తెచ్చుకుని.. ఒక దళాన్ని బీరువాలో ఉంచుకోవాలి. రెండోది కవర్లో వుంచి.. ప్యాకెట్లో వుంచుకుంటే డబ్బు స్థిరంగా నిలుస్తుంది.రోహిణి నక్షత్రం నాడు ఇంటికి తీసుకొచ్చే మారేడు దళాన్ని క్యాష్‌బాక్స్‌లో వుంచుకుంటే అష్టైశ్వర్యాలు చేకూరుతాయి. ఇంకా మారేడు చెట్టు పూజతో సకల పాపాలు తొలగిపోతాయి. వేదాల ప్రకారం శివుడే ఐశ్వర్య ప్రదాత.. అందుకే మారేడు ఆకులతో ఆయన్ని పూజించి సకల సంపదలను పొందవచ్చునని ఆధ్యాత్మిక పండితులు సూచిస్తున్నారు.

# గోసేవతో సకలపాప హరణం

హైదరాబాద్, (ఎ.ఎం.ఎస్): గత జన్మలో మనం చేసిన దుష్కర్మలు వ్యాధి రూపంలో బాధిస్తాయి. అలాంటి దుష్కర్మల వల్ల సంక్రమించే వ్యాధులకు గోమాతను పూజించడం ద్వారా పరిష్కారం దొరకుతుందని ధర్మశాస్త్రాలు సూచించాయి. శాతాతప స్మృతి ప్రకారం కొంగను హింసిస్తే ఆ పాపం వల్ల మరుజన్మలో ముక్కుకి సంబంధించిన సమస్యలతో బాధపడతారు. వీరు తెల్ల గోవును సేవిస్తే ఫలితం ఉంటుంది. గత జన్మలో కాకిని హింసిస్తే ప్రస్తుత జన్మలో చెవి సంబంధిత రోగాలతో బాధపడతారు, వీరు నల్లని ఆవుకి సేవ చేస్తే పరిహారం లభిస్తుంది. గత జన్మలో ఎవరినైనా వంచిస్తే అలాంటి వారు మూర్ఛరోగంతో బాధపడతారు. దానిని పోగొట్టుకోవాలంటే కపిల గోవుకు సేవ చేయాలని శాతాతపుడు తెలిపాడు.పూర్వజన్మలో పరనిందలకు పాల్పడిన వారికి ఈ జన్మలో బట్టతల వస్తుంది. గోవులకు సేవ చేయడం లేదా వాటిని సక్రమంగా చూసుకునే వారికి దానమిస్తే ఈ పాపం పరిహారం అవుతుంది. పరులను ఎగతాళి చేసిన వారికి ఈ జన్మలో ఒక కన్ను కనబడదు. ఇలాంటి వారు గోవును సంరక్షించి దాని సంతతిని వృద్ధి చేయాలి. అంతేకాదు దాని పాలను సేవించడం, పేద పిల్లలకు దానం చేస్తే పాపం పరిష్కారమవుతుంది.ధర్మ శాస్త్రాలు గోవును అనేక విధాలుగా ప్రశంసించాయి.

వేద ధ్వని వినబడని గృహం, అలంకృతమైన ఆదరింపబడుతున్న గో సంపద లేని ఇల్లు ఇల్లే కాదని కూడా చెప్పింది.పంచగవ్యాలైన గోమూత్రం, గోమయం, గోక్షీరం, పెరుగు, నెయ్యిలను ఆహారంగా స్వీకరించి, ఐదు రాత్రులు ఉపవాసం చేస్తే వారి సమస్త మహాపాతకాలూ తొలగిపోతాయి.

# వాస్తు దోషాలు తొలగిపోవాలంటే.. నెమలి ఫించం.. తులసీ ఆకులు, గరికను?



నెమలి ఫించంతో వాస్తు దోషాలు తొలగిపోతాయని ఆధ్యాత్మిక పండితులు చెప్తున్నారు. నెమలి కుమారస్వామి వాహనం. వర్షంలో నెమలి నృత్యం చేస్తుంది. ఆ సమయంలో నెమలి శరీరం నుంచి నేలరాలే వాటి ఫించాలను తీసుకొచ్చి... ఇంట్లోని పూజగదిలో వుంచినట్లైతే వాస్తుదోషాలు తొలగిపోతాయి.ఇంకా ఇంటి ప్రధాన ద్వారం వద్ద నెమలి ఫింఛాన్ని వుంచితే ప్రతికూల ప్రభావం చాలామటుకు తగ్గిపోతుంది. నెమలిఫింఛంతో పాటు ఇంటి పూజగదిలో వినాయకుడికి ప్రీతికరమైన గరిక, విష్ణుమూర్తికి ఇష్టమైన తులసీ దళాలను వుంచడం ద్వారా వాస్తు దోషాలను తొలగించుకోవచ్చునని జ్యోతిష్య నిపుణులు సూచిస్తున్నారు.అలాగే మనం ఇంటి నుంచి ఎక్కడికైనా బయల్దేరినప్పుడు ఆవు ఎదురుపడితే శుభశకునంగా భావించాలి. అలా ఎదురుపడిన ఆవును నమస్కరించి ముందుకెళ్లడం ద్వారా అనుకున్న కార్యాలు దిగ్విజయంగా పూర్తవుతాయి. అలాగే గుర్రాలు ఎదురుపడితే శుభం.ఇక శునకాలు ఎదురుపడితే భైరవుని అనుగ్రహం లభిస్తుందని, కానీ పిల్లులు మాత్రం ఎదురుపడటం మంచిది కాదని జ్యోతిష్య నిపుణులు సూచిస్తున్నారు. ఇక ఎలుకలు ఎదురుపడితే.. వినాయకుని ఆశీర్వాదం లభిస్తుందని.. విఘ్నాలు తొలగిపోతాయని వారు చెప్తున్నారు.ఇక అరటి చెట్టును ఇంట పెంచడం ద్వారా సంతాన ప్రాప్తి లభిస్తుంది. అరటి చెట్టును ఇంటికి నేరుగా కాకుండా పెరట్లో నాటడం ద్వారా వంశాభివృద్ధి చేకూరుతుంది. సంతానం లేనివారికి పుత్రప్రాప్తి చేకూరుతుంది.

# భక్తుల ఆంతర్యం తెలిసిన మహాత్ములు..

హైదరాబాద్, (ఎ.ఎం.ఎస్): మహానుభావులకు త్రికాల వేదిత్వం అంటే భూతభవిష్యత్ వర్త మానాల్లో జరిగినవి, జరుగుతున్నవి జరగబోయేవి తెలుస్తాయి. అలాగే తమ గురించి ఎవరు ఏమాలోచి స్తున్నారో కూడా వారికి తెలుస్తుంది. ఎంతో మంది మహా త్ములు అటువంటి శక్తులు ప్రదర్శించారు. అటువంటి మహాత్ములే శివనేశన్ స్వామీజీ. ఆయన తన జీవిత కాలాన్ని షిరిడిలో సాయి సేవలోనే గడిపి 'సాయి సేవక్'గా పేరు పొందారు. షిరిడీ సాయి సంస్థానం వారు స్వామీజీకి గురుస్థాన్‌కు ఎదురుగా ఉన్న భవనపు మెట్ల కింద బస ఏర్పాటు చేశారు. ఇది సహించలేని కల్లూరు వెంకట సాయి సమాజం వారు స్వామీజీని కల్లూరు తీసుకు పోయి, అన్ని వసతులతో కూడిన ఒక ఆశ్రమాన్ని నిర్మించదలిచారు. దానికి స్వామి 'నాకు షిరిడీయే సర్వస్వము, షిరిడీని వీడేది లేదు' అని చెప్పారు. దానితో వారు బలవంతంగానైనా స్వామీజీని కల్లూరు తీసుకుపోదలిచారు. స్వామీజీ రాత్రి సమయంలో లెండీ బాగ్‌లో ప్రదక్షిణలు చేస్తారని వారికి తెలుసు. అందువల్ల ఒక రాత్రి సమయంలో



లెండీ బాగ్ సమీపంలో కారు పార్కు చేసి స్వామీజీ కోసం ఎదురు చూడసాగారు. భక్తుల మనసులను బాగా అవగతం చేసుకునే శక్తిగల స్వామీజీ ఆ రాత్రి ప్రదక్షిణలకు వెళ్లకపోగా, పది గంటలకే గది తలుపులు వేసుకుని తెల్లవారు జాము వరకు బయటకు రాలేదు. తెల్లవార్లు స్వామి రాకకై ఎదురు చూసిన భక్తులు తె ల్లవారగానే స్వామీజీని కలవగా, ఆయన 'రాత్రల్లా నిద్రపోకుండా బాగానే కాపలా కాసారు, ఇక రూముకు పోయి నిద్రపొండి' అన్నారు. స్వామీజీ సర్వజ్ఞతను తెలునుకున్న ఆ భక్తులు ఆశ్చర్యచకితులయ్యారు. మహాత్ములకు ఆపత్సమయాలలో దైవం తోడుగా ఉంటాడు. తద్వారా వారు వాటి నుంచి బయటపడతారు. మహా ప్రవక్త మహ్మద్‌ను హత్య చేయాలని ఒక సారి మక్కాలో కొందరు కుట్ర పన్నారు. ఇది ఆయనకు తెలిసింది. అక్కడి నుంచి వలసపోవాలని ఆయనకు ఆద?టటశం లభించింది. ఆ ఆదేశం ప్రకారం ఆయన మదీనాకు పోదలచుకున్నారు. కుట్రదారుల మధ్య నుంచే ఆయన దైవ ప్రార్థన చేస్తూ అబూబక్ర ఇంటికి వెళ్లి అక్కడ నుంచి మక్కా వెలుపల ఉన్న సౌర్ గుహలోనికి వెళ్లి అక్కడ తలదాచుకున్నారు. విచిత్రం ఏమిటంటే ఆయన కుట్రదారుల మధ్య నుంచే వెళ్లినా వారు ఆయనను చూడలేకపోవడం

. తెల్లవారింది. మహ్మద్ మక్కా నుంచి వెళ్లిపోయాడని కుట్రదారులకు తెలిసింది. వారు గాలింపు మొదలు పెట్టారు. వారు మహ్మద్ ప్రవక్త, అబూ బక్రలు ఉంటున్న గుహ వద్దకే వచ్చారు. అబూ బక్ర తల్లడిల్లిపోయాడు. తన ప్రాణాలు పోతాయని భీతితో కాదు, ప్రవక్తకు ఏదైనా హాని జరుగుతుందేమోనని. మహ్మద్ అతనితో 'భయపడకు అల్లా మనకు తోడుగా ఉన్నాడు' అన్నారు.

కుట్రదారులు మహ్మద్, అబూ బక్రలు ఉన్న గుహ వద్దకు వచ్చేశారు. అక్కడ ఎంతో కాలంగా గుహ ద్వారానికి అడ్డుగా అల్లుకుపోయి ఉన్న సాలెగూడు, పావురం గూడు కనబడ్డాయి. దానితో ఎవరూ గుహలోనికి ప్రవేశించలేదని భావించి వారు గుహ లోనికి పోకుండానే మిగతా చోట్ల వెతికి తిరిగి వెళ్ళిపోయారు.

# అహల్య పెట్టిన శాపం వల్ల హనుమంతుడికి వానర రూపం...

హైదరాబాద్, (ఎ.ఎం.ఎస్): గౌతమ మహర్షి, అహల్య దంపతులకు కలిగిన పుత్రులు వాలి, సుగ్రీవులు మర్కట రూపులుగా ఎందుకు ఉన్నారు? వీరి పుత్రిక అంజనా దేవి కుమారుడు ఆంజనేయ స్వామి మర్కట రూపుడు అవడానికి కారణమేమిటి? తెలుసుకుందాం. గౌతమ మహర్షి తపస్సుకు మెచ్చి శివుడు సాక్షాత్కరించిన తరువాత తను బ్రహ్మచర్యము వీడి తను ఇచ్చటనే ఉండి ఇంకనూ సంతానం పొందగోరి సంసార జీవితం గడిపారు. అహల్య గౌతమ మహర్షి దంపతులకు ఒక కుమార్తె ఇద్దరు కుమారులు కలిగారు. వీరి కుమారులు వాలీ, సుగ్రీవులు.

వీరి కుమార్తెయే ఆంజనేయస్వామి వారి కన్నతల్లి అంజనాదేవి.ఇంద్రుడు అహల్యను చూసిన తరువాత ఆమె అందచందాలకు ఆమెపై మోజుపడతాడు. అహల్య, ఇంద్రునికి దక్కకపోవడం చేత ఒకనాడు మహర్షి లేని సమయాన గౌతమ మహర్షి రూపములో వచ్చి అహల్యతో సంభోగించి ఇంద్రుడు తన కోరికను తీర్చుకున్నాడు. ఈ విషయము అంజనాదేవి కనిపెట్టినా మౌనముగా ఉండిపోయింది.ఒకనాడు గౌతమ మహర్షి తన ఇరువురు కుమారులను రెండు భుజములపై ఎక్కించుకుని కుమార్తెను చేత పట్టుకుని సరస్సు గట్టుపై నడుస్తున్న సమయాన చిరంజీవి అంజనా తన తండ్రి తనకు పుట్టిన నన్ను నడిపిస్తూ, పరులకు పుట్టిన వారిని భుజములపై మోయుచున్నాడని బాధపడుతుంది. ఇది మనోనేత్రమున గమనించిన మహర్షి అంజనా దేవి ద్వారా అసలు విషయం తెలుసుకుని తన కూతురు చెప్పిన విషయంలో నిజమెంతో పరీక్షించదలచి ఈ సరస్సులోని నీటిలో వీరిద్దరిని పడవేస్తాను.పరులకు పుట్టినవారైతే మర్కట రూపులుగా, తనకు పుట్టినవారైతే తమ స్వరూపులుగా ఈ నీటి నుండి తిరిగి వస్తారని చెప్పి పిల్లలిద్దరిని నీటిలో పడవేస్తాడు. పిల్లలిద్దరూ మర్కట రూపులై తిరిగి రావడం చూసి గౌతమ మహర్షి మిక్కిలి కోపిష్టులవుతారు. ఈ విషయం తెలిసిన అహల్య అచ్చటకు వచ్చినది. కోపిష్టుడైన మహర్షి పరపురుషుని స్పర్శ తెలియనంతగా బండరాతివై ఉన్నావా?


నీవు రాతి బండవు కమ్మని అహల్యను శపించి పిల్లలను వదిలేసి మహర్షి కోపముతో అక్కడ నుండి వెళ్లిపోయాడు.అప్పుడు అహల్యాదేవి తన కుమార్తె అంజనాతో పరపురుషులు తన తండ్రి రూపముతో వచ్చినారని తెలిసి కూడా తనతో ఇంతకాలం చెప్పక తను శాపగ్రస్తురాలగుటకు, తన కుమారులు మర్కట రూపులు అగుటకు కారణమైతివి.

కాబట్టి నీవు అంధురాలివికమ్ము. నీకు పుట్టబోయే కుమారుడు కూడా మర్కట రూపుడై పుట్టుగాక అని తన కుమార్తె అంజనాదేవిని శపించినది.

తల్లి శాపముతో అంధురాలిగా మారిన అంజనాదేవి ఆ ప్రాంతం వదిలి కిష్కింద చేరి అచ్చట కేసరి అనునతడిని వివాహమాడినది. వారికి కలిగిన సంతానమే ఆంజనేయస్వామి. ఆనాడు అహల్య పెట్టిన శాపం వల్ల అంజనాదేవి కుమారుడైన ఆంజనేయస్వామికి మర్కట రూపం వచ్చింది.

# చక్కని ఆరోగ్యం

## రెటినోపతి వస్తే మనిషికి ప్రమాదమేనా..?



కంటికి సోకే అనేక రకాలయిన వ్యాధులలో రెటినోపతి కూడా ఒకటి.. సరళంగా చెప్పాలంటే ఇదొక వ్యాధి.. ఇది రావడం వల్ల కంటిలోని రెటీనా దెబ్బతినడం జరుగుతుంది.దీంతో మన కన్నులు కాంతిని గ్రహించలేవట. ఇది కంటి లో కీలక పాత్ర పోషిస్తుంది. రెటీనాలో అనేక రక్త కణాలు ఉంటాయట.. ఈ కణాలు దెబ్బతినడంవల్ల రెటినోపతి కి ప్రధాన కారణమని వైద్యులు తెలియజేస్తున్నారు. ఈ సమస్య ఉన్నవారు పాక్షికంగా లేదా పూర్తిగా దృష్టిని కోల్పోయే అవకాశం ఉంటుందట. ఈ వ్యాధి అనేది నెమ్మదిగా లేదా అకస్మాత్తుగా అయినా అభివృద్ధి చెందుతుందట. డయాబెటిక్ రెటినోపతి అనే సమస్య డయాబెటిస్ సమస్య.. ఇది కూడా కళ్లను ప్రభావితం చేస్తుంది. ఈ వ్యాధి ప్రారంభంలో ఉన్నప్పుడు ఎటువంటి లక్షణాలు గుర్తించలేము.. కేవలం తేలికపాటి దృష్టిని మాత్రమే చూడగలం. ఇక ఇందులో రెండు రకాలుగా డయాబెటిస్ ఉన్న వారిలో ఈ రెటినోపతి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందట. ముఖ్యంగా నెలలు నిండకుండా, అతి తక్కువ బరువుతో జన్మించిన పిల్లల్లో మాత్రమే ఇలాంటివి ఎక్కువగా సంభవిస్తుందని వైద్యులు ఒక పరిశోధనల ద్వారా తెలియజేశారు. ఒక బిడ్డ త్వరగా జన్మించినప్పుడు ఆ బిడ్డకు రక్త నాళాలు సరిగ్గా పెరగడానికి సమయం ఉండదు కాబట్టి వెంటనే అలాంటి వారిపై ప్రభావం చూపుతుందట. ఇక దీర్ఘకాలికంగా అధిక రక్తపోటు కలిగిన వారిపై కూడా ఈ రెటినోపతికి గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉన్నది.. అందుచేతనే మీరు ఎప్పుడైనా రక్తపోటు సమస్య వచ్చినప్పుడు ఈ రెటీనా సమస్యతో ఉండేవారు రక్తనాళాలు చాలా చిక్కగా మారి రక్తనాళాలు కుచించుకుపోవడం కి ముఖ్య కారణం అవుతాయి. దీనివల్ల రక్తాన్ని రెటీనాకు చేరకుండా ఆపి వేస్తాయి. అందుచేతనే అధిక రక్తపోటు ఉన్నవారు ఎక్కువగా ఆవేశ పడకూడదు. అయితే ఈ రెటీనా సమస్య అనేది చాలా ప్రమాదం కావున వైద్యులను సంప్రదించడం మంచిది.

## ఈ వైన్ తాగితే టైప్ 2 డయాబెటిస్.. అడ్డుకోవచ్చు..!



మీరు మక్కువతో మద్యపానం చేసే వారైతే, అదే సమయంలో మీ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలనుకుంటే, మీరు మీ భోజనంతో పాటు వైన్ తీసుకోవచ్చు. తులనే విశ్వవిద్యాలయం నుండి జరిపిన ఒక అధ్యయనం ప్రకారం భోజనంతో పాటు మితమైన పరిమాణంలో (మహిళలకు రోజుకు 14 గ్రాముల కంటే తక్కువ మరియు పురుషులకు రోజుకు 28 గ్రాముల కంటే తక్కువ) వైన్‌ను తినడం టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

ఈ పరిశోధనలో 3,12,400 సబ్జెక్టులు ఉన్నాయి. 11 సంవత్సరాల అధ్యయనంలో పాల్గొన్న వారందరిలో మితమైన మద్యపానం కొత్త-ప్రారంభ రకం 2 మధుమేహాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో నివేదించింది. పరిశోధన తర్వాత, అమెరికన్ హార్ట్ అసోసియేషన్ యొక్క ఎపిడెమియాలజీ, ప్రివెన్షన్, లైఫ్‌స్టైల్,కార్డియోమెటబోలిక్ హెల్త్ కాన్ఫరెన్స్ 2022లో ఫలితాలు అందించబడ్డాయి. ఆహారం తినకుండా ఆల్కహాల్ తీసుకోవడంతో పోలిస్తే భోజనంతో పాటు ఆల్కహాల్ తీసుకోవడం వల్ల టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం 14 శాతం తక్కువగా ఉందని అధ్యయనం కనుగొంది. తులేన్ విశ్వవిద్యాలయానికి చెందిన హావో మా అనే అధ్యయన రచయిత ఇలా ఉటంకించారు, "ఆరోగ్యంపై ఆల్కహాల్ వినియోగం యొక్క ప్రభావాలు రెండు వైపులా పదునుగల కత్తిగా వర్ణించబడ్డాయి. ఎందుకంటే దాని యొక్క స్పష్టమైన సామర్థ్యాలు ఏ దిశలోనైనా లోతుగా కత్తిరించగలవు. హానికరమైనవి లేదా సహాయపడతాయి. అది ఎలా వినియోగించబడుతుంది. చాలా ఆల్కహాలిక్ డ్రింక్స్‌లో పోషక విలువలు లేని కేలరీలు ఎక్కువగా ఉంటాయి. మీరు అధిక మొత్తంలో ఆల్కహాలిక్ డ్రింక్స్ తీసుకోవడం అలవాటు చేసుకుంటే అది మీ శరీరంలో బ్లడ్ షుగర్ స్థాయిని పెంచుతుంది. వైన్ తక్కువ చక్కెర పానీయం, ఎరుపు మరియు తెలుపు వైన్ రెండూ ప్రామాణిక 5-ఔన్స్ సర్వింగ్‌కు 1.5 గ్రాముల (గ్రా) కంటే తక్కువ చక్కెరను కలిగి ఉంటాయి. అయితే నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆన్ ఆల్కహాల్ అబ్యూజ్ అండ్ ఆల్కహాలిజం పరిశోధన ప్రకారం, అప్పుడప్పుడు కొద్ది మొత్తంలో ఆల్కహాల్ తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి పెరగదు. కాబట్టి మీకు మధుమేహం ఉండి, ఆల్కహాల్ తీసుకోవాలనుకున్నా, వైన్ మీకు మంచి ఎంపికగా ఉంటుంది కానీ అప్పుడప్పుడు మరియు అది కూడా మితమైన మోతాదులో ఉంటుంది.

## డయాబెటిస్ ఉన్నవారు శనగలు తింటే ఏమి అవుతుందో తెలుసా?

ఈ రోజుల్లో వయసుతో సంబంధం లేకుండా ఆడ, మగ అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ డయాబెటిస్ తో బాధ పడుతున్నారు. డయాబెటిస్ ఒకసారి వచ్చింది అంటే జీవితకాలం మందులు వాడాల్సిందే. మారిన జీవన శైలి,ఎక్కువగా కూర్చోడం,వ్యాయామం లేకపోవడం,సరైన ఆహారపు అలవాట్లు లేకపోవడం వంటి కారణాలతో 30 ఏళ్ళ లోపు డయబెటిస్ వచ్చేస్తుంది. డయాబెటిస్ వచ్చినప్పుడు మందులు వాడుతూ వాటితో పాటు కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి. డయాబెటిస్ ని కంట్రోల్ చేసే కొన్ని ఆహారాలను మీ డైట్ లో చేర్చుకోవాలి. వాటిల్లో శనగలకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. శనగల్లో కొవ్వు తక్కువగానూ విటమిన్స్ మినరల్స్ ఫైబర్ ప్రోటీన్ యాంటీ ఆక్సిడెంట్ సమృద్ధిగా ఉంటాయి.శనగల్లో ఉండే ఫైబర్ రక్తంలో చక్కర స్థాయిని నియంత్రించి ఇన్సులిన్ ప్రక్రియను మెరుగుపరుస్తుంది. డయాబెటిస్ ఉన్నవారు నానబెట్టిన శనగలు తీసుకుంటే ఇంకా ఎక్కువ ప్రయోజనం కలుగుతుంది. వారంలో రెండు లేదా మూడు సార్లు శనగలు తీసుకుంటే మంచిది. శనగల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉండుట వలన రక్తంలో చక్కెర స్థాయిలు తొందరగా పెరగవు.అలాగే ఫైబర్ సమృద్ధిగా ఉండుట వలన నెమ్మదిగా జీర్ణం అయ్యి రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా డయాబెటిస్ నియంత్రణలో ఉండేలా చేస్తుంది.

## వైవిధ్య పాలనలో భాగం పంచుకోవాలని

ఇరవై తొమ్మిదేండ్ల ఆర్. ప్రియా రాజన్ చెన్నై మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన తొలి దళిత మహిళ. తమిళనాడులో ఇటీవల ముగిసిన పట్టణ సంస్థల ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల మహిళకు పదవిని రిజర్వ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తారా చెరియన్, కామాక్షి జయరామన్ తర్వాత ప్రియా చెన్నైకి మూడవ మహిళా మేయర్. చెన్నై కార్పొరేషన్‌లో కార్పొరేటర్ పదవిని గెలుచుకున్న అనేక మంది యువ అభ్యర్థులలో ఆమె కూడా ఒకరు. అక్కడి ప్రభుత్వం అందిస్తున్న వైవిధ్య పాలనలో తానూ భాగం పంచుకోవాలనే ఆలోచనతో రాజకీయాల్లోకి వచ్చానంటున్నారు. తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై నగరానికి ప్రియ పార్టీ మేయర్ అభ్యర్థి అని మార్చి 3, గురువారం డిఎంకె ప్రకటించింది. చెన్నై కార్పొరేషన్‌లో డీఎంకెకు మెజారిటీ ఉన్నందున ప్రియ త్వరలో అధికారికంగా మేయర్‌గా ఎన్నికవుతారు.

ప్రియా 74వ వార్డు, మంగళపురం కార్పొరేటర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఉత్తర చెన్నై నుండి ఆమెను మొదటి మేయర్‌గా కూడా ఎంపిక కానున్నారు. ఈ ప్రాంతం ఎన్నో ఏండ్లుగా వివిధ ప్రభుత్వాలచే నిర్లక్ష్యం చేయబడుతుంది. రౌడీయిజం, హింస ఎక్కువగా ఉన్న ప్రదేశంగా తమిళ సినిమాల్లో చాలా తప్పుగా ఈ ప్రాంతం గురించి తరచుగా చిత్రీకరించబడింది. వాస్తవానికి ఉత్తర చెన్నై పరిధిలోకి వచ్చే అనేక పొరుగు ప్రాంతాలకు ఇప్పటికీ ప్రాథమిక మౌలిక సదుపాయాల అవసరం ఉంది. తాగునీరు నుండి విద్యుత్, పారిశుధ్యం వరకు కనెక్టివిటీ వరకు, ఇక్కడ ఎన్నో సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆ ప్రాంతం నుండి మేయర్ ఎన్నిక కావడం, అందునా ఓ యువతికి అధికారం అప్పగించడంతో తమ సమస్యలు పరిష్కారమవుతాయని ప్రజలు కోరుకుంటున్నారు. ఉత్తర చెన్నైకి రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వడం పట్ల ఇప్పటికే చాలా ఆలస్యం అయిపోయిందని అందరూ భావిస్తున్నారు.

కార్పొరేటర్‌గా ప్రియకు ఇది మొదటి అధికారిక పదవి. అయితే ఆమె 18 సంవత్సరాల వయసు నుండే పార్టీ కార్యకర్తగా పని చేస్తున్నారు. ఎన్నికల్లో గెలుపొందిన తర్వాత ఆమె కూర్చున్న కార్యాలయం గులాబి రంగులో ఉండి అన్నాదురై, కరుణానిధి, ముఖ్యమంత్రి స్టాలిన్‌తో సహా ద్రావిడ నాయకుల ఫొటోలు ఎరుపు, నలుపు రంగులలో ఉన్న దండలతో పాటు గోడలు, అల్మారాలపై అమర్చబడి ఉంటాయి. శ్రేయోభిలాషులు వచ్చి అభినందనలు తెలియజేసేందుకు వచ్చి వెళుతున్నారు. అయితే ఆ కార్యాలయంలోనే ఆమె నాలుగేండ్ల చిన్నారి ఒక మూలన కలరింగ్ బుక్‌తో కూర్చుంది. కొత్తగా మేయర్ బాధ్యతలు తీసుకోబోతున్న ఆమెను విలేకర్లు అడిగిన పలు ప్రశ్నలకు ఎంతో నమ్రతతో సమాధానం చెప్పారు.గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో డీఎంకే మళ్లీ అధికారంలోకి రావడంతో రాజకీయాలపై ఆమెకున్న ఆసక్తి, తన పొరుగువారికి సహాయం చేయాలనే అభిరుచిని మరింత పెంచిందని ప్రియా చెప్పారు. "సీఎం పరిపాలనలో వైవిధ్యం కోసం ప్రయత్నించడాన్ని నేను చూశాను. నేను దానిలో భాగం కావాలని కోరుకున్నాను. మా పరిసరాలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు ఉన్నాయి. ప్రత్యామ్నాయ రోజులలో మాత్రమే నీరు ఎక్కువగా వస్తుంది. రోడ్లను మెరుగుపరచాలి. విద్యుత్ సమస్యలు ఉన్నాయి" అని ఆమె చెప్పారు.ఆమె తండ్రి ఆర్. రాజన్ డీఎంకెకు ఏరియా కో-సెక్రటరీ. జార్జ్ టౌన్‌లోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆర్ట్స్ కాలేజ్ ఫర్ ఉమెన్‌లో ఎం.కామ్ చేశారు ప్రియ. కాలేజీ రోజుల్లో విద్యార్థి రాజకీయాల్లో భాగం కావడానికి తన కుటుంబ నేపథ్యం ఆమెను ప్రేరేపించిందా అని అడిగితే ప్రియ నవ్వుతూ "లేదు.. నా రాజకీయ జీవితం ఇటీవలె మొదలైంది. ఈ ప్రాంతంలో సహాయం చేయడానికి ఇది అనువైన సమయంగా కనిపిస్తోంది. కాబట్టి నేను ఈ కార్యక్రమంలో మునిగిపోయాను" అంటూ సమాధానం చెప్పారు.యువత రాజకీయాల్లోకి రావడం చాలా ముఖ్యం అని కూడా ఆమె అంటున్నారు. "యువతకు కొత్త ఆలోచనలు, కొత్త శక్తి ఉంటుంది. సమస్యల పరిష్కారానికి తాజా మార్గాలను అన్వేషించగలరు. ఇది ప్రస్తుత రాజకీయాల్లో చాలా అవసరం" కొత్తగా ఎన్నికైన కార్పొరేట్లు కూడా తమ ప్రాధాన్యతలు ఎల్లప్పుడూ సేవ, ప్రజలతో ఉండడమే అనే వాస్తవాన్ని మార్చిపోవద్దని యువ రాజకీయ ఆకాంక్షలకు గుర్తు చేయాలనుకుంటున్నారు.ఆమె గెలుపొందిన వార్డులో మార్పు వస్తుందని ప్రజలు ఆశిస్తున్నారు. ''ఇక్కడ చాలా సమస్యలు తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం ఉంది" అని 36 ఏండ్ల అము చెప్పారు. ఆమె ప్రియ నివసించే వీధికి కొద్ది దూరంలో ఒక చిన్న దుకాణాన్ని పెట్టుకొని జీవిస్తుంది. "ఇటీవల నీటి సరఫరా పరిస్థితి కొంత మెరుగుపడింది. కానీ వేసవికాలం చాలా కష్టం. మాలో కొంతమంది మహిళలు గతంలో ఇక్కడికి వాటర్ లారీలు రావాలంటే డాక్టర్ అంబేద్కర్ కాలేజీకి (సుమారు 4 కి.మీ దూరంలో ఉన్న) ఆటోలో వెళ్లాల్సి వచ్చేది. అక్కడికి వెళ్లేందుకు రూ.100 ఖర్చు అవుతుంది. డ్రైనేజీ, దోమల సమస్యలు కూడా విపరీతంగా ఉన్నాయి. ప్రియ స్థానిక నివాసి, ఆమె ఇక్కడే పెరిగింది. ఆమె ఈ సమస్యలను స్వయంగా అనుభవించింది. కాబట్టి ఆమె మా జీవితాలను, మా ప్రాంతాన్ని మెరుగుపరుస్తుందని నేను నిజంగా నమ్ముతున్నాను. నేను సాధారణంగా వేరే పార్టీకి ఓటు వేస్తాను. కానీ ఈసారి నా ఓటు ప్రియకు పడింది. ఎన్నికలకు ముందు ఆమె మనందరికీ ఉన్న వివిధ సమస్యలను విన్నారు. వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు" అంటుంది అమ్ము.అక్కడ పరిష్కారం కావాలని కోరుకునే మరో సమస్య ఏమిటంటే దానిని శుభ్రం చేస్తే ఆ ప్రాంత పిల్లలకు ఆట స్థలంగా ఉపయోగించుకునే ఓపెన్ కార్పొరేషన్ మైదానం అని అము చెప్పారు. ఇ-సేవాయి కేంద్రం, ప్రకాశవంతంగా పెయింట్ చేయబడిన రాష్ట్ర ప్రభుత్వ రన్ క్రెచ్‌తో సరిహద్దులో ఉన్న మైదానం ప్రస్తుతం నిరపయోగం పడివుంది. ఆ మైదానమంతా చెత్తాచెదారం, పగిలిన బాటిళ్లతో నిండిపోయింది. "మగవాళ్లు రాత్రిపూట తాగడానికి ఇక్కడికి వస్తారు, మద్యం బాటిళ్లను ఇక్కడ వదిలివేస్తారు" అని ఒక అబ్బాయి చెప్పాడు. "ఈ స్థలాన్ని శుభ్రం చేసి, కంచె వేస్తే అది మాకు చాలా పెద్ద మార్పును కలిగిస్తుంది. మనం ఆడుకోవడానికి వేరే చోటు లేదు" అన్నాడు ఆ యువకుడు. ఇ-సేవాయి సెంటర్‌లోని వర్కర్, క్రెచ్ హెల్పర్ ఇద్దరూ కూడా ఆ అబ్బాయిలతో ఏకీభవించారు. "చిన్న పిల్లలు కూడా (3 - 6 సంవత్సరాల మధ్య) నిజంగా బయట ఆడుకోలేని పరిస్థితి ఉంది. వీరిలో దాదాపు 30 మంది ఉన్నారు. వీరిలో ఎక్కువ మంది అల్పాదాయ కుటుంబాలకు చెందిన వారు. మేము వారికి ఇక్కడ వంట చేస్తాము. కాని చెత్త ఎలుకలను తెస్తుంది. ఈ పరిస్థితుల్లో ఆ స్థలాన్ని శానిటరీగా ఉంచడం చాలా కష్టం" అని క్రెచ్ హెల్పర్ చెప్పారు. ఈ ఎన్నికల్లో ప్రియ విజయంతో మంగళాపురం పరిసర ప్రాంతాలు మారుతాయని భావిస్తున్న కొన్ని అంశాలు ఇవి.

## ఈ ముఖ్యమైన నూనెలు గురక నుండి ఉపశమనాన్ని అందిస్తాయి



ముఖ్యమైన నూనెలు మొక్క యొక్క వివిధ భాగాల నుండి సేకరించిన సువాసన, జిడ్డుగల ద్రవాలు. మొక్క యొక్క వివిధ భాగాలను స్వేదనం చేయడం లేదా చూర్ణం చేయడం ద్వారా ముఖ్యమైన నూనెలు తీయబడతాయి.ముఖ్యమైన నూనెలు ఒత్తిడిని తగ్గించడానికి, శక్తిని పెంచడానికి, తలనొప్పిని తగ్గించడానికి, మానసిక స్థితిని మెరుగుపరచడానికి, ఆందోళనను తగ్గించడానికి మరియు తామర వంటి చర్మ వ్యాధులకు చికిత్స చేయడానికి ఉపయోగిస్తారు. ముఖ్యమైన నూనెలు స్కర్వీ చికిత్సకు కూడా సహాయపడతాయని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి, ఇది 30 శాతం పెద్దలను మరియు 60 ఏళ్లు పైబడిన వారిలో 50 శాతం మందిని ప్రభావితం చేసే సాధారణ సమస్య. గురక నిద్రలేమి మరియు స్లీప్ అప్నియాకు దారితీస్తుంది. చాలా మంది వ్యక్తులు గురకకు చికిత్స చేయడానికి మరియు నిద్రను మెరుగుపరచడానికి ముఖ్యమైన నూనెలను ఉపయోగిస్తారు. ఫైటోథెరపీ రీసెర్చ్‌లో ప్రచురించబడిన ప్రాథమిక క్లినికల్ ట్రయల్ ప్రకారం, ముఖ్యమైన నూనెల కలయిక కొంతమందిలో గురకను సమర్థవంతంగా తగ్గించగలదని తేలింది. గురకను తగ్గించడంలో మరియు నిద్రను మెరుగుపరచడంలో సహాయపడే కొన్ని ముఖ్యమైన నూనెల గురించి మీరు ఇక్కడ చూద్దాం.. అనేక జన్యు మరియు పర్యావరణ కారకాలు నిద్రలో మన శ్వాసను ప్రభావితం చేస్తాయి. నిద్రలో, శరీరంలోని అన్ని కండరాల మాదిరిగానే, మన శ్వాసనాళాల్లోని కండరాలు విశ్రాంతి తీసుకోవడం ప్రారంభిస్తాయి. మనం ఊపిరి పీల్చుకున్నప్పుడు, శ్వాసనాళాల్లోని ఒత్తిడి కారణంగా వదులుగా ఉండే కండరాలు లోపలికి లాగుతాయి. గురక చేసేవారిలో, ముక్కు యొక్క కండరాలు మరియు నాలుక వెనుక భాగం చాలా రిలాక్స్‌గా మారతాయి, దీని వలన వదులుగా ఉన్న కండరాలు ఊపిరి పీల్చినప్పుడు కంపించి గురక పెడతాయి. అధిక బరువు ఉన్నవారిలో ఇది సర్వసాధారణం కావచ్చు. కొందరు వ్యక్తులు దీర్ఘకాలిక గురకను అనుభవిస్తారు, ఆ తర్వాత శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా శ్వాస ఆగిపోతుంది. దీన్నే అబ్స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా అంటారు.

## మహిళలు గుండెను రక్షించుకోవడానికి...!



ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి ప్రజలు చేయవలసిన ముఖ్యమైన విషయాలలో గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఒకటి. అధిక రక్తపోటు, అధిక (తక్కువ సాంద్రత కలిగిన లిపోప్రొటీన్) కొలెస్ట్రాల్ మరియు ధూమపానం వంటివి గుండె జబ్బులకు దారితీసే కొన్ని ముఖ్య ప్రమాద కారకాలు. ఇతర వైద్య పరిస్థితులు, జీవనశైలి ఎంపికలు కూడా వ్యాధికి బాధ్యత వహిస్తాయి. ఈ జాబితాలో మధుమేహం, ఊబకాయం, అనారోగ్యకరమైన ఆహారం, శారీరక నిష్క్రియాత్మకత మరియు అతిగా మద్యం సేవించడం వంటివి ఉన్నాయి. కార్డియోవాస్కులర్ వ్యాధులు మహిళల్లో మరణానికి ప్రధాన కారణాలలో ఒకటిగా ఉన్నాయి, ప్రతి 5 మంది స్త్రీ మరణాలలో 1 మరణాలు సంభవిస్తాయి. గుండె జబ్బులను నివారించడానికి మహిళలు ఏమి చేయాలో చర్చిద్దాం. ఊబకాయం ఉన్న స్త్రీలు హృదయ సంబంధ వ్యాధులను ఎదుర్కొనే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. 25 కంటే ఎక్కువ బాడీ మాస్ ఇండెక్స్ లేదా 35 అంగుళాల కంటే ఎక్కువ నడుము చుట్టుకొలత ఉన్న ఏ స్త్రీకైనా గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.శారీరక శ్రమ: మీరు ఊబకాయం లేకపోయినా, మీ శారీరక శ్రమను అదుపులో ఉంచుకోవడానికి ప్రతి వారం 150 నిమిషాల మితమైన ఏరోబిక్ వ్యాయామం లేదా 75 నిమిషాల తీవ్రమైన ఏరోబిక్ వ్యాయామం చేయాలని సిఫార్సు చేయబడింది. శారీరక శ్రమ అంటే నడక, పరుగు, జాగింగ్, స్విమ్మింగ్, డ్యాన్స్ లేదా శరీరంలో కదలికలను కలిగి ఉండే ఏదైనా ఇతర కార్యకలాపాలు. గుండె-ఆరోగ్యకరమైన ఆహారం తక్కువ కొవ్వు, తక్కువ ఉప్పు ఆహారం, చాలా ఫైబర్, కూరగాయలు, పండ్లు గుండె-ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఏర్పరుస్తాయి. అయినప్పటికీ, సంతృప్త కొవ్వులు, చక్కెర పదార్థాలు, ప్రాసెస్ చేసిన ఆహారం మరియు రెడ్ మీట్‌కు దూరంగా ఉండాలి.ధూమపానం మానుకోండి: మహిళలు చాలా ధూమపానం చేయడం ప్రారంభించారు. ఇది పురుషుల కంటే చాలా తక్కువగా ఉన్నప్పటికీ, ధూమపానం పురుషుల కంటే మహిళల్లో మరింత హానికరం కావచ్చు. స్త్రీ ధూమపానం చేయని స్త్రీల కంటే 14.5 సంవత్సరాల ముందు మరణిస్తారు. ముఖ్యంగా, ఇ-సిగరెట్లు లేదా వ్యాపింగ్ కూడా సమానంగా చెడ్డవి.మద్యం వినియోగం పరిమితం చేయండి: వారు ఎంత ఆల్కహాల్ తాగుతారో పరిమితం చేయాలి. ప్రాధాన్యంగా ఇది రోజుకు ఒక పానీయం మించకూడదు. మీ సిర్కాడియన్ రిథమ్‌తో సమకాలీకరించండి తగినంత నిద్ర మరియు విశ్రాంతి మంచి హృదయనాళ వ్యవస్థలో ముఖ్యమైన భాగం, క్రమరహిత నిద్ర గంటలు మరియు సరిపోని నిద్ర రక్తపోటు పెరుగుదలకు దారితీయవచ్చు మరియు హృదయనాళ ఆరోగ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. స్క్రీన్ సమయాన్ని తగ్గించడం వల్ల మంచి నిద్రను పొందవచ్చు.నోటి గర్భనిరోధక మాత్రలు: ఈస్ట్రోజెన్‌ను సహజంగా ఉత్పత్తి చేయడం కార్డియో-ప్రొటెక్టివ్ అయినప్పటికీ, రుతువిరతి అనంతర ఈస్ట్రోజెన్‌ను బాహ్యంగా ఇచ్చినట్లయితే హృదయ సంబంధ వ్యాధుల సంభావ్యతను తగ్గిస్తుంది. గర్భనిరోధక మాత్రలు గుండె జబ్బులు మరియు రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని మాత్రమే పెంచుతాయి. అందువల్ల, దానిని జాగ్రత్తగా వైద్య పర్యవేక్షణలో తీసుకోవాలని సూచించబడింది.

## లిక్విడ్ డైట్ సురక్షితమేనా..!



ఆస్ట్రేలియన్ మాజీ క్రికెటర్ షేన్ వార్న్ అనుమానాస్పద గుండెపోటుతో మరణించడం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అయితే వార్న్ చనిపోవడానికి ముందు 14 రోజులపాటు ఎక్స్ ట్రీమ్ లిక్విడ్ డైట్ పాటించినట్లు నివేదికలు సూచిస్తుండగా దీని వల్ల కలిగే ఆరోగ్య నష్టాలపై నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో లిక్విడ్ డైట్ లో తీసుకొనే ఆహారాలు ఎంతవరకు సురక్షితం. శరీరంపై ఏ మేరకు ప్రభావం చూపిస్తాయి..? ఆపరేషన్ ష్రేడ్ ప్రారంభమైంది. జూలై నాటికి కొన్నేళ్ల కిందటి పూర్వ ఆకృతికి తిరిగి రావడమే లక్ష్యం. లెట్స్ గో అనే క్యాప్షన్ తో తన మునుపటి ఫిట్నెస్ బాడీ పోస్ట్ చేశాడు వార్న్..దీన్నిబట్టి క్రికెటర్ షేన్ వార్న్ తన బరువు తగ్గేందుకు ప్రయత్నిస్తున్నట్లు స్పష్టం కాగా..14 రోజుల పాటు కేవలం లిక్విడ్స్ మాత్రమే స్వీకరించిన విషయాన్ని అతని మేనేజర్ జేమ్స్ కూడా ధ్రువీకరించారు. ఇక వారి కుమారుడు సైతం తన తండ్రి 30 రోజుల ఫాస్టింగ్ టీ డైట్ లో ఉండే వారని పేర్కొన్నారు. గతంలో అనేకసార్లు ఇలాంటి డైట్స్ పాటించినట్లు అతని స్నేహితులు వెల్లడించారు. అయితే వార్న్ అకాలమరణానికి లిక్విడ్ డైట్ కారణమనేందుకు ఎటువంటి ఆధారాలు లేనప్పటికీ.. ఎక్స్ట్రీమ్ డైట్ కు దూరంగా ఉండటమే ఉత్తమమని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇక తక్కువ కేలరీలతో కూడిన ఆహారం తీసుకోవడం ద్వారా బరువు తగ్గడమే ఈ లిక్విడ్ డైట్ లక్ష్యం కాగా..సూప్స్, షేక్స్, ఫ్రూట్స్, వెజిటేబుల్ డ్రింక్స్ వంటివి ఈ జాబితాలో ఉన్నాయి. శరీరంలోని ఐరన్ నిల్వలు వినియోగించడంతో మహిళల్లో రక్తహీనత తలెత్తి, కండర ద్రవ్యరాశి క్షీణిస్తుంది. శరీరం సాధారణ పనితీరును కనబరిచిన ఎందుకు గట్, ఊపిరితిత్తులు, కాలేయం తీవ్రంగా శ్రమించాల్సి ఉంటుంది. తలనొప్పి, మైకం, విపరీతమైన అలసట, అతిసారం లేదా మలబద్ధకం. కండరాల్లో పుష్కలంగా ఉండే సహజ ఆమ్లాలు దంతాల మీది ఎనామిల్ ని దెబ్బతీస్తాయి. కేలరీలు లభించక శ్వాస వాసన భిన్నంగా ఉంటుంది. బరువు కోల్పోవడం కొన్ని రోజుల తర్వాత తిరిగి పొందడం వల్ల ప్రతికూల ఆరోగ్య ప్రభావాలు ఎదురవుతాయి.

## చెడు కొలెస్ట్రాల్ తగ్గించే యాలుకలు

బరువు తగ్గాలనుకునేవారు ప్రతిరోజు రాత్రి ఒక యాలుకను తిని ఒక గ్లాసు వేడినీరు తాగడం వల్ల శరీరంలో ఉష్ణోగ్రతను పెంచుతుంది.ఫలితంగా అధిక బరువు, చెడు కొలస్ట్రాల్‌ని తగ్గిస్తుంది. ఇలా చేయడం వల్ల బరువు తగ్గడమే కాకుండా శరీరంలోని హానికరమైన మలినాలు, వ్యర్థాలు తొలగిపోతాయి. అంతేకాకుండా రక్తప్రసరణ బాగా మెరుగుపడుతుంది.

గ్యాస్ సమస్యను నివారిస్తుంది. మలబద్దక సమస్య నుండి విముక్తి పొందుతారు. నిద్రలేమి సమస్య తగ్గుతుంది. నిద్రలో వచ్చే గురకను తగ్గిస్తుంది.యాలుకలు శృంగార జీవితంలో ఏర్పడే అపశృతులను తొలగిస్తాయి. అంతేకాకుండా వీర్యంలో శుక్రకణాల వృద్ధికి తోడ్పడుతాయి. శృంగార జీవితానికి యాలుకలు ఒక శక్తివంతమైన టానిక్ అని చెప్పవచ్చు. చర్మసౌందర్యానికి కూడా యాలుకలు ఉపయోగపడతాయి. చర్మంపై ఏర్పడ్డ నల్లమచ్చలను తగ్గించి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. జుట్టు చిట్లడం, ఊడిపోవడం వంటి సమస్యలను తగ్గించి వెంట్రుకలను కుదుళ్ల నుండి బలోపేతం చేసి ఆరోగ్యవంతమైన జుట్టు పెరిగేలా దోహదపడుతుంది. ఇలా అనేక



ప్రయోజనాలను కలిగిన యాలుకలను ఆహారంలో తీసుకుంటే మేలు కలుగుతుంది.

# సినిమా



## విశాల్ ప్రియురాలి కొత్త సినిమా.. ట్రైలర్‌లో దుమ్మురేపిందిగా

సాయి ధన్సిక పేరు ఇప్పుడు సౌత్ ఇండియా చిత్రపరిశ్రమలో బాగా వైరల్ అవుతుంది. నటుడు విశాల్‌తో ఆమె ప్రేమలో ఉండటమే ఇందుకు కారణం. తాజాగా వారిద్దరూ అధికారికంగా తమ ప్రేమ విషయాన్ని ప్రకటించారు. అయితే, తాజాగా సాయి ధన్సిక నటించిన కొత్త సినిమా 'యోగి డా' నుంచి ట్రైలర్ విడుదలైంది. గౌతమ్ కృష్ణ దర్శకత్వం వహించిన యాక్షన్ తమిళ చిత్రంలో సాయాజీ షిండే, కబీర్ దుహాన్ సింగ్ నటించారు. శ్రీ మోనికా సినీ ఫిల్మ్స్ బ్యానర్‌పై వి సెంథిల్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మించారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను విశాల్ ఫిలిం ఫ్యాక్టరీ షేర్ చేసింది. భారీ యాక్షన్ సిన్స్‌లో పోలీస్ ఆఫీసర్‌గా సాయి ధన్సిక దుమ్మురేపింది. ఈ సినిమా కోసం డూప్ లేకుండానే రియల్‌గా ఆమె స్టంట్స్ చేశారట. రజనీకాంత్ హీరోగా తెరకెక్కిన కబాలి మూవీతో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైంది ధన్సిక.. అందులో ఆయన కూతురు (యోగి) పాత్రలో మెప్పించింది. ఇప్పుడు 'యోగి డా' టైటిల్‌తో తనే ప్రధాన పాత్రలో నటించింది. త్వరలో ఈ మూవీ విడుదల కానుంది.



సందీప్ స్కెచ్ మాములుగా లేదు..

## స్పిరిట్ కోసం యానిమల్ హీరోయిన్‌ని పట్టుకొచ్చాడుగా..!




డార్లింగ్ ప్రభాస్ ప్రస్తుతం పలు సినిమాలతో బిజీగా ఉన్నాడు. దాదాపు అరడజను సినిమాలు ఆయన ఖాతాలో ఉన్నాయి. అయితే వీటన్నింటిలో కూడా అందరిలో ఆసక్తి పెంచుతున్న చిత్రం స్పిరిట్. ఇంకా షూటింగ్ కూడా స్టార్ట్ కాలేదు కానీ.. స్పిరిట్ గురించి ఓ రేంజ్‌లో చర్చలు జరుగుతున్నాయి. గతేడాది రిలీజైన కల్కి అరివీర భయంకర హిట్టు కొట్టడంతో.. ప్రభాస్ తర్వాత సినిమాలపై ఓ రేంజ్‌లో చర్చ నడుస్తుంది. ప్రస్తుతం ప్రభాస్ మారుతితో రాజా సాబ్.. హను రాఘవపూడి దర్శకత్వంలో ఫౌజీ అనే సినిమా చేస్తున్నారు. ఈ సినిమాలు ఫినిష్ అయ్యాక సందీప్ రెడ్డితో 'స్పిరిట్' చిత్రం చేయనున్నారు. ఈ మూవీ పూర్తి అయ్యాక నాగ్ అశ్విన్ తో కల్కి %-% 2 , ప్రశాంత్ నీల్‌తో సలార్ 2.. అలానే యంగ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మతో ఒక సినిమా చేయనున్నట్టు సమాచారం స్పిరిట్ చిత్రాన్ని సందీప్ ఏ జానర్‌లో తెరకెక్కిస్తాడా అని అందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక ఇందులో హీరోయిన్‌గా దీపిక పదుకొణేని ఎంపిక చేసినట్టు ఇటీవల వార్తలు వచ్చాయి. అయితే దీపికా కండీషన్స్ తట్టుకోలేక ఆమె స్థానంలో యానిమల్ హీరోయిన్‌ని ఎంపిక చేశాడు సందీప్. భారీ యాక్షన్ ఎంటర్టైనర్?లో బాలీవుడ్ బ్యూటీ త్రిప్తి డిమ్రీ హీరోయిన్?గా నటించనున్నట్లు సందీప్ శనివారం సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. దీంతో డార్లింగ్ ఫ్యాన్స్?కు హీరోయిన్ విషయంలో క్లారిటీ వచ్చేసింది. అయితే స్పిరిట్ సినిమాకు సంబంధించి అఫీషియల్?గా ఒక అనౌన్స్మెంట్ రావడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుష్‌లో ఉన్నారు. స్పిరిట్ అనేది ఇప్పుడు మనకు సింపుల్ వర్డ్‌లా అనిపిస్తుంది కానీ.. ఒక్క సారి సినిమా స్టార్ట్ అయ్యాక టైటిల్‌కు జస్టిఫికేషన్ అనిపిస్తుందని సందీప్ రెడ్డి వంగా ఓ ఇంటర్వ్యూలో చెప్పాడం చూశాం. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ వర్క్ కూడా సందీప్ స్టార్ట్ చేసినట్లు తెలుస్తుంది. ఈ సినిమాని దాదాపు 9 భాషల్లో తీర్చిదిద్దనున్నట్లు తెలుస్తుంది. తాజాగా చిత్రంలో కథానాయిక త్రిప్తి డిమ్రీ అని అనౌన్స్ చేస్తూ ఆమె పేరును తెలుగుతో పాటు, ఇంగ్లీష్, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ, చైనీస్, జపనీస్, కొరియన్ రాశారు. అంటే ఈ సినిమాని ఆ భాషలన్నింటిలో విడుదల చేయనున్నారు. ఈ సినిమాతో ప్రభాస్ రేంజ్ ఎక్కడికో వెళ్లడం ఖాయం.




## వరుణ్ తేజ్ - మేర్లపాక గాంధీ ప్రాజెక్ట్ తొలి షెడ్యూల్ పూర్తి!

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, దర్శకుడు మేర్లపాక గాంధీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న హారర్-కామెడీ సినిమా నుంచి తాజా అప్‌డేట్ వచ్చింది. 'కొరియన్ కనకరాజు' అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి తొలి షెడ్యూల్ అనంతపురంలో విజయవంతంగా పూర్తయినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. అనంతపురంలో జరిగిన ఈ షెడ్యూల్‌లో చిత్రబృందం ఒక అద్భుతమైన పాటను చిత్రీకరించింది. అంతేకాకుండా, ప్రధాన తారాగణంపై కొన్ని కీలకమైన, ఆసక్తికరమైన సన్నివేశాలను షూట్ చేసినట్లు తెలుస్తోంది. ఈ షెడ్యూల్ పూర్తైనట్లు ప్రకటించడానికి మేకర్స్ వరుణ్ తేజ్ ఉన్న ఒక ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సినిమా తదుపరి షెడ్యూల్ ఈ జూన్‌లో కొరియాలో ప్రారంభం కానుందని సమాచారం. ఇది ఒక ఇండో-కొరియన్ ప్రాజెక్ట్ కావడంతో, కొరియాలో చిత్రీకరణ కీలకమైన భాగంగా ఉంది. ఈ చిత్రంలో రితిక నాయక్ కథానాయికగా నటిస్తుండగా, సత్య కీలక పాత్రలో కనిపించనున్నారు. యూవీ క్రియేషన్స్ నిర్మాణ భాగస్వామ్యంతో, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సహకారంతో ఈ సినిమా నిర్మితమవుతోంది. అధిక బడ్జెట్‌తో, భారీ స్థాయిలో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తున్నారు. వరుణ్ తేజ్ అభిమానులతో పాటు, హారర్-కామెడీ జానర్ ఇష్టపడే ప్రేక్షకుల్లో ఈ సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి.

## 'షష్టి పూర్తి' ట్రైలర్.. మంచి ప్రయత్నం

'షష్టి పూర్తి' సినిమా ట్రైలర్ తాజాగా వచ్చేసింది. మంచి కంటెంట్‌తోనే ఈ సినిమాను ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. 'లేడీస్ టైలర్' సినిమాతో మెప్పించిన రాజేంద్రప్రసాద్, అర్చన సుమారు 38 ఏళ్ల తర్వాత మరోసారి వారిద్దరూ కలిసి 'షష్టి పూర్తి' మూవీలో నటించారు. తాజాగా ఈ మూవీ నుంచి విడుదలైన ట్రైలర్‌కు మంచి రెస్పాన్స్ వస్తుంది. ఈ మూవీని పవన్ ప్రభ దర్శకత్వంలో రూపేష్ చౌదరి నిర్మించారు. ఈ చిత్రానికి ఇళయరాజా సంగీతం అందించారు. మంచి లవ్ ట్రాక్‌తో పాటు కుటుంబ విలువలకు పెద్ద పీఠ వేసినట్లు ట్రైలర్‌లో చూస్తే అర్థం అవుతుంది. రాజేంద్ర ప్రసాద్, అర్చన జంటతో పాటు రూపేష్, ఆకాంక్షా సింగ్ యంగ్ జంటగా మెప్పించనున్నారు. మే 30న ఈ చిత్రం విడుదల కానుంది.




# 200 మంది ఉగ్రవాదుల్ని లేపేశారు..

# మహిళా పైలట్లకు బిగ్ సెల్యూట్!

పహల్గాం దాడితో అమాయక పర్యాటకులను పొట్టన పెట్టుకున్న పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులకు ఆపరేషన్ సిందూర్‌తో గట్టిగా బుద్ధి చెప్పింది భారత్. 9 ఉగ్రస్థావరాలపై అటాక్ చేసి 100 మందికి పైగా టెర్రరిస్టులను మట్టుబెట్టింది. ఆ తర్వాత ఎదురుదాడికి దిగిన పాకిస్థాన్‌కు మూడు చెరువుల నీళ్లు తాగించారు మన సైనికులు. డ్రోన్లు, క్షిపణులతో పాక్ ఆర్మీ పోస్టులు, ఎయిర్‌బేస్‌లను ధ్వంసం చేశారు. దీంతో భయపడ్డ పాక్.. కాల్పులు ఆపండి మహాప్రభో అంటూ కాళ్ల బేరానికి వచ్చింది. ఇప్పుడు ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు తగ్గుముఖం పట్టాయి. దీంతో ఆపరేషన్ సిందూర్ ముగిసిందని చాలా మంది అనుకుంటున్నారు. అయితే మన సైనికుల వీరగాథలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. మే 7వ తేదీన జరిపిన దాడిలో భారత మహిళా పైలట్లు ఏకంగా 200 మందికి పైగా టెర్రరిస్టులను లేపేశారని రక్షణ శాఖ వర్గాలు వెల్లడించాయి. వీరిలో 170 మంది టెర్రరిస్టులు, 42 మంది శత్రుదేశ సైనికులు ఉన్నట్లు స్పష్టం చేశాయి.

**వారిదే ప్రధాన పాత్ర!**



పాకిస్థాన్‌లోని కీలక ఉగ్రస్థావరాలు ముఖ్యంగా బహవల్‌పూర్‌లోని జైషే మహ్మద్ టెర్రర్ క్యాంప్ పూర్తిగా ధ్వంసమైందని రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి. ఉగ్రవాది మౌలానా మసూద్ అజహర్ కుటుంబంలోని చాలా మంది హతమయ్యారని పేర్కొంది. ఈ వైమానిక దాడుల్లో భారత మహిళా పైలట్లు కీలక పాత్ర పోషించారని వివరించింది. బ్రహ్మోస్ క్షిపణులు అద్భుతంగా పని చేశాయని స్పష్టం చేసింది. మే 7న జరిపిన దాడులతో పాటు మే 9, 10 తేదీల్లో పాకిస్థాన్‌లోని సర్గోదా, రహీం యార్ ఖాన్, నూర్ ఖాన్ ఎయిర్ బేస్‌లపై జరిపిన దాడుల్లోనూ భారత మహిళా పైలట్ల పాత్ర ఎంతో కీలకమని రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి. దీంతో మహిళా పైలట్ల మీద ప్రశంసల జల్లులు కురుస్తున్నాయి. వారికి బిగ్ సెల్యూట్ అని సోషల్ మీడియాలో నెటిజన్స్ అంటున్నారు. ఇదీ ఇండియా పవర్ అని కామెంట్స్ చేస్తున్నారు. కాగా, ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని అధికారిక వర్గాలు చెప్పాయి. భద్రతా బలగాలు ఇంకా హైఅలర్ట్‌లో ఉన్నాయని వెల్లడించాయి.

# ట్రంప్.. మరో షాక్...

## 788 మంది భారతీయ విద్యార్థుల పరిస్థితేలంటి?

**న్యూఢిల్లీ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్–హార్వర్డ్ యూనివర్సిటీ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తత ఆగే సంకేతాలు కనిపించడం లేదు. ఇంతలో, ట్రంప్ ప్రభుత్వం ఒక షాకింగ్ నిర్ణయం తీసుకుంది. విదేశీ విద్యార్థులు ప్రస్తుతానికి హార్వర్డ్‌లో ప్రవేశం పొందలేరు. విశ్వవిద్యాలయంలో విదేశీ విద్యార్థుల ప్రవేశాన్ని నిలిపివేసిస్తూ ట్రంప్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. దీంతో భారతదేశం తోపాటు ప్రపంచంలోని ఇతర దేశాల విద్యార్థులను ఆందోళనకు గురి చేస్తోంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ కార్యదర్శి క్రిస్టి నోయెమ్, ఈ మేరకు హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి లేఖను పంపారని న్యూయార్క్ టైమ్స్ ఈ వార్తను అందించింది. “హార్వర్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థి, విద్యా మార్పిడి ప్రవేశ కార్యక్రమం గుర్తింపు రద్దు చేస్తున్నట్లు తెలియజేయడానికి లేఖ వ్రాస్తున్నాను, ఇది వెంటనే అమలులోకి వస్తుంది” అని నోయెమ్ లేఖలో రాశారు. హార్వర్డ్ అధికారిక రికార్డుల ప్రకారం, ప్రతి సంవత్సరం 500 నుండి 800 మంది భారతీయ విద్యార్థులు ఇక్కడ ప్రవేశం పొందుతున్నారు. ప్రతి సంవత్సరం ప్రపంచం నలు మూలల నుండి దాదాపు 6,800 మంది విద్యార్థులు ఇక్కడికి వస్తారు. ఈ సంవత్సరం 788 మంది భారతీయ విద్యార్థులు ప్రవేశం పొందారు. ఇప్పుడు అలాంటి పరిస్థితిలో, ఈ విద్యార్థుల సమస్యలు పెరగబోతున్నాయి. విదేశీ విద్యార్థులు వేరే సంస్థలో అడ్మిషన్ తీసుకోవాలని లేదా అమెరికాలో వారి చట్టపరమైన హోదాను కోల్పోవాలని కోరారు. అందువల్ల, భారతీయ విద్యార్థులు మరొక సంస్థలో ప్రవేశం పొందే అవకాశం ఉంటుంది. వారు అలా చేయకపోతే, వారు అమెరికా వదిలి వెళ్ళవలసి రావచ్చు. హార్వర్డ్‌లో ప్రస్తుత సెమిస్టర్ పూర్తి చేసిన విద్యార్థులకు మాత్రం ఒక ఉపశమన



వార్త. వారు తమ గ్రాడ్యుయేషన్ పూర్తి చేయగలుగుతారు. హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం కార్యదర్శి క్రిస్టి నోయెమ్ తన లేఖలో ఈ విషయాన్ని ప్రస్తావించారు. ట్రంప్ ప్రభుత్వం చేసిన మార్పు 2025–26 విద్యా సంవత్సరం నుండి అమలు చేయడం జరుగుతుందని ఆయన రాశారు. డొనాల్డ్ ట్రంప్–హార్వర్డ్ మధ్య వివాదం నెలకొంది. ట్రంప్ పరిపాలన తన సొంత కోరికల ప్రకారం విశ్వవిద్యాలయాన్ని నడపాలని కోరుకుం టుంది. కానీ హార్వర్డ్ దీనికి పూర్తిగా సిద్ధంగా లేదు. యూదు లపై ద్వేషాన్ని ఆపడంలో హార్వర్డ్ విఫలమైందని ట్రంప్ ఆరో పించారు. యూదు విద్యార్థులు, ప్రొఫెసర్లపై వివక్ష ఉందని ట్రంప్ సర్కార్ ఆరోపించింది. ఇప్పుడు విదేశీ విద్యార్థుల విషయంలో ట్రంప్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని విశ్వవి ద్యాలయంపై పెరుగుతున్న ఒత్తిడి ఇదే అనిపిస్తుందంటున్నారు నిపుణులు.

## అయోధ్యలో వేగంగా రామమందిర పనులు

# సప్త మందిర విభాగం నిర్మాణం పూర్తి

**లక్నో :** అయోధ్యలోని రామ జన్మభూమి ఆలయ నిర్మాణ పనులు ఇప్పుడు చివరి దశకు చేరుకున్నాయి. ఈ ఆలయ నిర్మాణం పనులకు సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా ఈరోజు పంచుకున్నారు. రామ దర్బారలో ప్రతిష్టించాల్సిన దైవిక విగ్రహాలు ఈ రోజు ఎప్పుడైనా ఆలయ ప్రాంగణానికి చేరుకోవచ్చని చెప్పారు. ఈ విగ్రహాలను మొదటి అంతస్తులో ప్రతిష్టిస్తారు. రామ దర్బార్ లో శ్రీరాముడు, సీత దేవి, లక్ష్మణుడు, హనుమంతుడి విగ్రహాలు కొలువు దీరనున్నారు. ప్రాణ ప్రతిష్ఠకి సంబంధించిన మతపరమైన ఆచారాలు జూన్ 3 నుంచి ప్రా రంభమై జూన్ 5న ముగుస్తాయి. ఈ ప్రత్యేక సందర్భానికి ముందు.. ప్రధాన ఆలయ నిర్మాణ పనులన్నీ పూర్తవుతాయి. ప్రాకారము, శేషావతార ఆలయం వంటి మిగిలిన నిర్మాణం పనులు సెప్టెంబర్ , అక్టోబర్ మధ్య పూర్తయ్యే అవకాశం ఉందని చెప్పారు. సప్త మందిర విభాగం నిర్మాణం ఇప్పటికే పూర్తయింది. అక్కడ ఋషులు, సాధువుల విగ్రహాలను ప్రతిష్టించారు. అంతేకాదు ఈ ఆలయం మధ్యలో ఉన్న పుష్కరణి నిర్మాణం కూడా పూర్తయింది. నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా ప్రకారం.. 2020 లో నిర్ణయించిన నిర్మాణ ప్రణాళికలోని అన్ని పనులు 2025 ఏడాది చిరకి పూర్తవుతా యి. ఆలయానికి సంబంధించిన గేట్ల గురించి మాట్లాడు కుంటే.. నాలుగు ప్రధాన గేట్లు నిర్మిస్తున్నారు. వీటిలో ఉత్తర ద్వారం మే నాటికి సిద్ధంగా ఉండాల్సి ఉంది.. అయితే నిర్మాణంలో తలెత్తిన కొన్ని సాంకేతిక అడ్డంకుల కారణంగా.. ఈగేటు ఇప్పుడు జూన్ 30 నాటికి పూర్తవుతుంది. దీని తరు వాత గేట్ నంబర్



11 నిర్మాణం ఆగస్టు చివరి నాటికి పూర్తవు తుంది. గేట్ నంబర్ 3 నిర్మాణం పని ప్రారంభమవు తుంది. దీనితో పాటు ఆడిటోరియం, అతిథి గృహం, ఇతర సౌకర్యాల నిర్మాణ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. రామమందిర నిర్మాణం షెడ్యూల్ ప్రకారం జరుగుతోంది, త్వరలో ఈ దివ్య నివాసం పూర్తవుతుందని చెప్పారు నృపేంద్ర మిశ్రా.

## శరవేగంగా కోవిడ్ వ్యాప్తి..

## ఆసుపత్రుల్లో హైఅలర్ట్

**న్యూఢిల్లీ:** దేశంలో కరోనావైరస్ మరోసారి విజృంభిస్తోంది. ఈసారి కొత్త ఉపరకాల రూపంలో కలకలం సృష్టిస్తోంది. దాదాపు.. ఏడాదిన్నర తర్వాత పలు రాష్ట్రాల్లో కోవిడ్–19 కేసులు నమోదు అవుతున్నాయి. మరీ ముఖ్యంగా గ్రామీణేతర ప్రాంతాల్లోనే వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉంటోంది. జేఎన్.1 వేరియంట్ నుంచి



పుట్టుకొచ్చిన మరో కొత్త వేరియెంట్లు ఎల్ఎఫ్.7, ఎన్బీ.1.8.1 భారత్‌లో వేగంగా వ్యాప్తి చెందుతున్నాయి. ఇండియన్ సార్స్–కోవ్–2 జీనోమిక్స్ కన్సార్టియం శనివారం ఈ విషయాన్ని వెల్లడించింది. ఢిల్లీ, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, కొత్త కేసులు వెలుగు చూశాయి. ఏడాదిన్నర తర్వాత ఒడిషాలో కొత్త కేసు నమోదుకాగా, రాజధాని రీజియన్‌లో మూడేళ్ల తర్వాత కోవిడ్ కేసులు అత్యధికంగా నమోదు అయ్యాయి. కేరళలో గరిష్టంగా 273 కోవిడ్ కేసులు, కర్ణాటకలో 35, మహారాష్ట్ర ముంబైలో 95.. థానేలో 10, ఢిల్లీలో 23 కేసులు రికార్డయ్యాయి.

తెలుగు రాష్ట్రాలు సహా పలు రాష్ట్రాల్లో వైరస్ లక్షణాలతో ఆస్పత్రుల్లో బాధితులు చేరుతున్నప్పటికీ.. అధికారికంగా మాత్రం ప్రకటించడం లేదు. అదే సమయంలో కేంద్ర ఆరోగ్య శాఖ కూడా రాష్ట్రాల కోసం ఎలాంటి మార్గదర్శకాలు జారీ చేయలేదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) జేఎన్.1 వేరియంట్‌ను దాని వేగవంతమైన వ్యాప్తి కారణంగా ‘వేరియంట్ ఆఫ్ ఇంటరెస్ట్‘గా వర్గీకరించింది. కానీ, ప్రస్తుతానికి ‘వేరియంట్ ఆఫ్ కన్సర్న్‘గా ప్రకటించలేదు. మరోవైపు.. శరవేగంగా కొత్త వేరియెంట్లు వ్యాప్తిస్తున్నప్పటికీ.. లక్షణాలు మాత్రం స్వలంగానే ఉంటున్నాయని వైద్యులు చెబుతున్నారు. ఈ కొత్త ఉపరకాల లక్షణాలు సాధారణంగా గతంలోని ఒమిక్రాన్ వేరియంట్ల మాదిరిగానే ఉంటున్నాయి. గొంతు నొప్పి, తేలికపాటి దగ్గు, అలసట, జ్వరం వంటివి ప్రధాన లక్షణాలుగా కన్పిస్తున్నాయి. అయితే, డెల్టా వంటి పాత వేరియంట్లలో కనిపించిన రుచి, వాసన కోల్పోవడం వంటి లక్షణాలు ఈ కొత్త వేరియంట్ల బారిన పడినవారిలో అంతగా కనిపించడం లేదని వైద్యులు చెబుతున్నారు.

**భారీగా పెరుగుతున్న కరోనా, దేశంలో పెహైఅలర్ట్..**

**ఆస్పత్రుల్లో హైఅలర్ట్**

కోవిడ్ బారినవారు నాలుగు రోజుల్లోనే కోలుకుంటున్నారని ఇండియా కరోనా ట్రాకర్ ఆధారంగా.. ఇండియా టుడే తన కథనంలో పేర్కొంది. హైదరాబాద్(తెలంగాణ)లో పేషెంట్ల కోసం ముందస్తుగా పరీక్ష చేసుకున్న ఓ వైద్యుడికి కోవిడ్ నిర్ధారణ అయ్యింది. అయితే ఆయన స్వల్ప జ్వరంతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత వైరస్ వ్యాప్తితో లక్షణాలు స్వలంగా ఉన్నాయని వైద్య నిపుణులు చెబుతున్నప్పటికీ.. ముందస్తు జాగ్రత్తగా పలు రాష్ట్రాలు కోవిడ్–19 మార్గదర్శకాలను జారీ చేశాయి. మాస్క్ తప్పనిసరిగా ధరించాలని, శుభ్రత.. వ్యక్తిగత శుభ్రత పాటించాలని కోరుతున్నాయి. ఆసుపత్రులలో పడకలు, ఆక్సిజన్, మందులతో ప్రత్యేక వార్డులను సిద్ధం చేస్తున్నాయి. అయితే అధిక ప్రమాదం ఉన్నవారు (వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు) బూస్టర్ డోస్ వ్యాక్సిన్ తీసుకోవడం మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

## చల్లని కబురు..




తిరువనంతపురం: దేశంలో రైతులకు శుభవార్త. నైరుతి రుతుపవనాలు కేరళను తాకాయి. సాధారణం కన్నా 8 రోజులు ముందుగానే ఈ రుతుపవనాలు కేరళలో ప్రవేశించాయి. ఈ మేరకు వాతావరణ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. రుతు పవనాల ఎఫెక్ట్‌తో కేరళలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇక, నైరుతి రుతుపవనాలు రాకతో ఇప్పటికే కేరళలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. కేరళ రాజధాని తిరువనంతపురంలో గాలి వాన బీభత్సం సృష్టించింది. ఈదురు గాలుల కారణంగా భారీ వృక్షాలు విరిగిపడ్డాయి. దీంతో, మున్సిపల్ శాఖ సిబ్బంది రోడ్లపై విరిగిపడిన చెట్లను తొలగిస్తున్నారు.

## పాక్ సరిహద్దుల్లో విండోషేడ్స్ మూసి ఉంచాలి..

## కీలక ఆదేశాలు

**న్యూఢిల్లీ:** రక్షణ శాఖ వైమానిక స్థావరాల్లో, మరీ ముఖ్యంగా పాక్‌తో సరిహద్దు ఉన్న పశ్చిమ భారత సరిహద్దుల వద్ద విమానాల టేకాఫ్, ల్యాండింగ్ సమయంలో విండో షేడ్స్‌ను మూసివేయాలని వాణిజ్య విమానాలకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ శనివారంనాడు



కీలక ఆదేశాలు జారీ చేసింది. కిటికీలను వస్త్రంతో మూసి ఉంచటాన్ని విండో షేడ్స్ మూసి వేయడంగా వ్యవహరిస్తారు. విమానాలు 10 వేల అడుగుల పైకి వెళ్లేంత వరకూ, ల్యాండింగ్ సమయంలో అంతే ఎత్తుకు దిగిన తర్వాత ఈ నిబంధన వర్తిస్తుందని, ఎమర్జెన్సీ ఎగ్జిట్ కిటికీలకు మాత్రం ఈ నిబంధన వర్తించదని డీజీసీఏ ఆ ఆదేశాల్లో పేర్కొంది. విమానాల్లో రాకపోకలు సాగించే సమయంలో సైనిక స్థావరాల వద్ద ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీపై ఉన్న నిషేధం గురించి ప్రయాణికులను అప్రమత్తం చేయాలని కూడా డీజీసీఏ కోరింది. సెక్యూరిటీ ప్రోటోకాల్ దృష్ట్యా ఈ చర్యలు అనివార్యమని, వీటిని ఉల్లంఘిస్తే ఎదుర్కోవాల్సిన లీగల్ చర్యల గురించి కూడా ప్రయాణికులకు వివరాలించాలని విమానయాన సంస్థల నిర్వాహకులకు స్పష్టం చేసింది. డిఫెన్స్ ఎయిర్‌పోర్ట్‌ల నుంచి ఆపరేట్ చేస్తున్నప్పుడు సిబ్బంది భద్రత, సెక్యూరిటీ రిస్క్‌పై స్టాంటర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్‌ను అమలు చేయాలని ఆపరేటర్లకు డీజీసీఏ సూచించింది. ఆపరేషన్ సేఫ్టీతో పాటు ప్రయాణికులు తమకు తెలియకుండానే రక్షణ పరమైన సమాచారాన్ని షేర్ చేయకుండా నిరోధించేందుకు తాజా చర్యలు ఉపకరిస్తాయని పేర్కొంది. ముఖ్యంగా లెహ్, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, ఆదంపూర్, చండీగఢ్, బఠిండా, జైసల్మేర్, నల్, జోథ్‌పూర్, హిండన్, ఆగ్రా, కాన్పూర్, బరేలి, మహరాజ్‌పూర్, గోరఖ్‌పూర్, భుజ్, లొహెగావ్, గోవా (డాబోలిమ్), వైజాగ్‌లోని విమానాశ్రయాలు కచ్చితంగా ఈ ఆదేశాలను పాటించాల్సి ఉంటుందని తెలిపింది. ఇండియా, పాక్ ఉద్రిక్తతల నడుమ పలు సెన్సిటివ్ ఎయిర్ బేస్‌లతో సహా నార్త్, సెంట్రల్, వెస్ట్రన్ ఇండియాలోని 32 విమానాశ్రయాలను ఇటీవల కొద్దికాలం మూసి ఉంచారు. అయితే ఇప్పుడు ఫ్లయిట్ ఆపరేషన్లు పునరుద్ధరించినప్పటికీ భద్రతా ఆందోళనలు కొనసాగుతున్నాయి.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.